సంపుటము-I
నెం. 3

13 ఫిబ్రవరి, 1997,
గురువారము,
(శక సం. 1918
మాఘం - 24)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | |
|---|---|---|
| | | పేజి నెం. |
| 1. | సభా కార్యక్రమం :<br>దళితయువకులను హింసించి గుండు గీయించుట ఒ.ఎన్.జి.సి. రీజినల్ ఆఫీసు రాజమండ్రిలో ఏర్పాటు చేయాలనే విషయాలపై వాయిదా తీర్మానములు ఏర్పాటు చేయాలనే విషయాలపై వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 173 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 181 |
| 3. | జీరో అవర్ | 206 |
| 4. | సభా కార్యక్రమం :<br>1996లో తుఫాను మరియు వరద బాధితులకు బియ్యం పంపిణీలో జరిగిన అధికార దుర్వినియోగంపై క్రితంరోజు సమాధానం ఇచ్చిన 304 గురించి. | 216 |
| 5. | రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము :<br>"రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసేవకులు తమ జీతాలకై చేస్తున్న సమ్మెను గూర్చి." | 243 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రాలు | 265 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ
ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1997

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పల సూర్యనారాయణ |
| | | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | | శ్రీ సి. వెంకటేశన్ |
| సంయుక్త కార్యదర్శులు | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| ఉప కార్యదర్శులు | | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎమ్.ఎచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | | శ్రీ అహమద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనిబాయి |
| సహాయ కార్యదర్శులు | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | | శ్రీ ఆర్. అంజయ్య |
| | | శ్రీ సయ్యద్ అహమద్ |
| | | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి. కాశిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ వి. లక్ష్మీనారాయణ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## (పదవ సమావేశము : మూడవరోజు)

గురువారము, 13 ఫిబ్రవరి, 1997

*(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)*

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

### దళితయువకులను హింసించి గుండు గీయించుట, ఓ.ఎన్.జి.సి. రీజినల్ ఆఫీసు రాజమండ్రిలో ఏర్పాటు చేయాలనే విషయాలపై

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- దళితులపై అత్యాచారాలు విపరీతంగా జరుగుతున్నాయి అధ్యక్షా...

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) :- దళితులకు అన్యాయం జరుగుతోంది...

**Mr. Speaker:-** I have received your notice. Let me read out please.

శ్రీ పి. రామయ్య:- మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చించవలసిన అవసరం ఉంది, ప్రజల్లో చాలా అసంతృప్తి వుంది....

**Mr. Speaker:-** I have received your Adjournment Motion. Please let me read out. It is the procedure.

శ్రీ వంగా సత్యనారాయణ (పెనుగొండ):- రాజమండ్రిలో ఓ.ఎన్.జి.సి. విషయమై..

**Mr. Speaker:-** It is an agreed procedure. That also I will read out.

Adjournment Motion given notice by Sarvasri P. Janardhan Reddy, Gade Venkata reddy, M. Kodanda Reddy, D.L. Ravindra Reddy, N. Varadarajulu Reddy, D. Nagender, M. Sikhamani, R. Venkata Reddy Y.S. Vivekananda Reddy, M. Narayana Reddy K.R. Suresh Reddy, E. Pratapa Reddy, S. Sambaiah, Ch. Vittal Reddy, P. Nageswara Rao, P. Ramaiah-with regard to beating and tonsuring of four dalith youths

in Venkatayapalem village in Ramachandrapuram constituency in East Godavary District. It has been disallowed and has been admitted under 304.

(interruptions)

Please take your seats. Let me read out the second one also.

Adjournment Motion given notice by Sarvasri Ch. Vittal Reddy, Vanka Satyanarayana, Puvvada Nageswara Rao, G. Demudu, M. Anjaneyulu - with regard to the agitation for the establishment of O.N.G.C. regional office at Rajahmundry – Has been also disallowed.

(Interruptions)

Both have been disallowed but the first one will be taken as 304 tomorrow please.

(Some Opposition Members were still on their legs - demanding the Chair to allow the adjournment motions - Shouts)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ఎం.ఎల్.ఏ.ల డిస్ క్వాలిఫికేషన్ గురించి మీరు నిర్ణయం తీసుకోవాలి...

**Mr. Speaker:-** You can raise it tomorrow please.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఎం.ఎల్.ఏ.ను రాజమండ్రి జైలులోంచి బయటకు ఎట్లా రానిచ్చారు..

**Mr. Speaker:-** That is why, it is posted for tomorrow please. Let us not waste the time please.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఇది చాలా ఇంపార్టెంట్ కాబట్టి మిగతా బిజినెస్‌ను ప్రక్కకు పెట్టి ఈ ఇష్యూన్ను తీసుకోండి.

**Mr. Speaker:-** Tomorrow, as the first 304 I will take it up. Now, let us take question No. 3128 please.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- రాష్ట్రమంతా ఆందోళనగా చెందుతోంది... This is also important issue Sir.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఈ రోజే తీసుకోండి. ఎందుకంటే ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ....

**Mr. Speaker:-** Yes - I agree with you - it is important - and that is why it is posted for tomorrow please.

శ్రీ డి. నాగేందర్:- హరిజనులకు రక్షణలేదు, రాష్ట్రమంతా ఆందోళన చెందుతున్నారు...

**Mr. Speaker:-** I will take it up tomorrow. Please co-operate with the Chair. Not now. Please take your seat

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం)*:- హరిజనులకు శిరోముండనం చేశారు, అయితే ప్రభుత్వం ఇప్పటివరకూ ఎందుకు చర్య తీసుకోలేదు.

*శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్)*:- 304 అంగీకరించాక ఇదేమిటి మళ్ళీ....

(ఈ సందర్భంలో శ్రీ డి. నాగేందర్ పోడియంలోకివచ్చి గౌరవ స్పీకర్‌బల్ల ప్రక్కన గల మెట్లపై కూర్చున్నారు)

*శ్రీ డి. నాగేందర్*:- శాసనసభ్యులే ఈ రకంగా హరిజనులకు అన్యాయం చేస్తున్నారని జనం అనుకొంటున్నారు, అందువల్ల ఈరోజే తీసుకోండి....

*శ్రీ పి. జనార్ధన్ రెడ్డి*:- స్టేట్‌మెంట్ ఇప్పించండి ఈ రోజు... Both motions are important Sir.

**Mr. Speaker**:- Tomorrow I will take it up.

(శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి తదితర కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి వచ్చారు.)

*శ్రీ డి. నాగేందర్*:- ఏం జవాబు చెపుతారో చెప్పమనండి, స్టేట్‌మెంట్ ఇవ్వమనండి...

**Mr. Speaker**:- Daily, doing like this, is not the way. Already five minutes are over. Please co-operate with the Chair.

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి*:- జుట్టు తీయడం ఏమిటి? శాసనసభ్యుడు ఇట్లా చేయడం న్యాయమేనా?

**Mr. Speaker**:- You see, please hear me. Once I have taken a decision, I do not go back. Tomorrow I will take it up. Please co-operate with the Chair.

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి*:- దళితుల జుట్టు గొరిగితే ఎందుకు చర్య తీసుకోలేదు?

**Mr. Speaker**:- Mr. Janardhan Reddy, you call your Member back.

శ్రీ డి. నాగేందర్:- ఎలక్షన్ మానిఫెస్టోలో హరిజనులగురించి మాట్లాడారు, ఇప్పుడు ఈ విధంగా చేస్తున్నారు, వాటీజ్ దిస్?.... Sir, - sorry Sir.

**Mr. Speaker:-** Please take your seats, at any cost, I will not take it now. Tomorrow I will take it up as 304 which is allowed. You will get a chance in the beginning itself.

శ్రీ పి జనార్ధన్ రెడ్డి:- దీనిమీద స్టేట్ మెంట్ ఇవ్వమనండి, ఖండించమనండి ప్రభుత్వానికి చెప్పండి...

శ్రీ యం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అటువైపునుంచి అసలు స్పందన లేదు, మంత్రులు సమాధానం చెప్పాలి. కాని మీరు (మంత్రులు) ఏం చెప్పకుండా స్పీకర్ గారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? దళితులకు అన్యాయం జరుగుతోంటే మీరు అసలు చప్పుడుచేయడంలేదు. .. ఏం చర్య తీసుకొన్నారో చెప్పాలి...

**Mr. Speaker:-** Yes - that might be right - because we have got to run the business now. Tomorrow I will take it up under 304. Please, I am asking the Leader of CLP. Ask your members back to their seats.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- దళితులకు అన్యాయం జరుగుతోంది....

శ్రీ యం. కోదండరెడ్డి:- ఒక నెల రోజులనుంచి రాష్ట్రమంతా అట్టుడికి పోతోంది, దళితులంతా ఇబ్బందిపడుతున్నారు, రోడ్డుమీద పడ్డారు, ప్రభుత్వానికి నిష్ణపం చేసుకొన్నారు, అయినా మంత్రులు స్పందించడంలేదు...

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అసలు ప్రభుత్వం ఉందో లేదో కూడా తెలియడం లేదు...

(Some Members were standing at the podium)

**Mr. Speaker:-** Please go back. Please - please, I request you to go back.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- దళితులకు అన్యాయం జరుగుతోంది, వాళ్ళు ఆందోళన చేస్తున్నారు అధ్యక్షా....

**Mr. Speaker:-** Tomorrow you can raise so many issues. Please don't waste the time of the House. Already ten minutes are over. Tomorrow that will be taken as 304 please.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అసలు ప్రభుత్వం ఉందో లేదో తెలియడంలేదు, ఇది అన్నింటికంటే ఇంపార్టెంట్ ఇష్యూ.....

**Mr. Speaker:-** You cannot compare like that. Yesterday you said about gramasevakula issue, as important and today we have posted it and you can discuss. Again tomorrow it will be discussed. I request you

to please take your seat. I am appealing you to please take your seats. It is not necessary now. Mr. Kodanda Reddy garu, I am appealing you to take your seat please. Tomorrow it is coming and you can discuss in detail. I cannot do more than this now.

శ్రీ డి. నాగేందర్:- దీనిగురించి ఇప్పుడు చెప్పమనండి....

**Mr. Speaker:-** I assure you on my part.—

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, it is a serious incidence and there are not two things about it. Law is taking its own course. Having an adjournment motion, you have rightly disallowed it and admitted it as 304 and posted it for tomorrow in a definite ruling. Sir, one thing that does not escape the notice is that all the signatories of the adjournment motion are also not here. That is the level of seriousness, they themselves are giving to the situation Sir.

(ఈ సందర్భంలో వెల్ మరియు పోడియంలో గుమిగూడిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు తమతమ స్థానాలకు తిరిగివెళ్ళారు)

9.10 ఉ. **Mr. Speaker:-** Kodanda Reddy garu, you have given notice i.e., adjournment motion and we have disallowed. It will be coming tomorrow as 304 and you can discuss in detail. All the things you cannot go on discussing on the floor of the House. Whatever you want you cannot discuss on the floor of the House.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వారి బాధ్యత వారు నిర్వహించాలి. అశోకగజపతి రాజుగారు ఎప్పుడూకూడా ఇటువంటి విషయాలే మాట్లాడతారు. చర్య తీసుకోవాల్సిన బాధ్యత వారిపైన వున్నది. మీరు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది వినండి?....

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- వినేది లేదు....

**Mr. Speaker:-** Tomorrow you can take it.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- ఉదయం లేవగానే నీతి, నిజాయితీ గురించి మాట్లాడతారు. పరిపాలన గురించి మాట్లాడతారు. కాని....

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలి.

మిస్టర్ స్పీకర్:- డిస్‌ఎలౌ చేశాను. రేపు వస్తుంది. చర్చించండి?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- 304 ఇచ్చారు. రేపు అనుమతించారు. దానిమీద చర్చ జరగవచ్చు. ఇప్పుడు కావాలని పట్టుపట్టడం మంచిదికాదు. క్వశ్చన్ అవర్ కావాలి. మీరు నడిపించండి?

(ఈ సందర్భంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సభ్యులమధ్య వాగ్వివాదం జరిగింది.)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఆ విధంగా మౌనం వహించడం మంచిది కాదు. ప్రభుత్వం స్పందించాలి?

శ్రీ పి. రామయ్య:- తలగొరిగించి అవమానపరిచారు - చర్చించవలసింది వాస్తవమే. తమరు రేపు చర్చకు అంగీకరించారు. అన్ని విషయాలు రేపు చర్చిద్దాం. సభా కార్యక్రమాలు జరపాలని కోరుచున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- 304 క్రింద యీ అంశాన్ని మీరు తీసు కుంటామన్నారు. దాన్ని వివరంగా చర్చించవచ్చు. దానికి అభ్యంతరంలేదు. ఒకటే; మీరు అనుమతి ఇస్తే, చర్చించవచ్చు. మీకు కూడా వారు, దళిత ఆర్గనైజేషన్స్ రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. వాటిపై నిర్ణయం తీసుకోవచ్చు. శాసనసభ్యుడు మళ్ళీ శాసనసభలో అడుగుపెట్టడానికి వీలు లేదనే విషయం.

**Mr. Speaker:-** Mr. D. Nagender, Please go to your seat.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- 304 మీద చర్చ చేసుకోవచ్చు. మీరు డిస్క్వాలిఫై చేయవచ్చు. ఇట్ యీజ్ యువర్ కన్సరన్.......

**Mr. Speaker:-** That is a different issue. You can suggest so many things. Whatever has come to me, I will answer tomorrow.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వం స్పందించడంలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు):- సిగ్గుచేటు సార్....

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- సబ్జెక్టు మాటర్ అందరికి సమానం. మీరు కన్సరన్డు రేపు వేస్తామన్నారు. దీనికి పరిష్కారంమార్గం వుంది. తరువాత కూడా మీరు రిక్వెస్టు చేశారు. దె హేవ్ గాన్ బాక్... దీనికి సంబంధించి ఇంపాసిబిలిటిని తొలగించడానికి నిన్నటిలాగా స్టేటుమెంటు ఇప్పిం చడానికి పరిశీలన చేయాలని కోరుచున్నాను. లేకపోతే, 304 రేపు కొనసాగాలి. I request my friends to co-operate with the business of the House.

**Mr. Speaker:-** First 304 I will take it up tomorrow. I assure you. Mr. Janardhana Reddy garu, I will allow you but not on this subject.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, గత డిసెంబరు నెలలో త్రిమూర్తులు, ఎం.ఎల్.ఏ.గారు వారి ఇంట్లో.....,

మిస్టర్ స్పీకర్:- నాట్ ది సబ్జెక్టు - సలహా యివ్వండి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- దేనికొరకు మాట్లాడుతున్నామో అది చెప్పకుండా ఎట్లా? ఇద్దరు హరిజన యువకులకు శిరోముండనం చేయడం జరిగింది..

(ఇంటరప్షన్స్)

చట్టాలు చేసే సభలో అతను సభ్యుడు. అతను ఇలా చేసినట్లయితే ఎలా వుంటుంది?

మిస్టర్ స్పీకర్:- రేపు డిస్కషన్ చేయండి?.... 304 ఉన్నది. సబ్జెక్టులోకి వెళ్ళకండి? హౌసు ఎలా రన్ చేయాలో సజేషన్ ఇవ్వండి? ఆంపిల్ టైమ్ ఇచ్చాము.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మీరు దయచేసి యీరోజే తీసుకోండి? మీతో మనవి చేస్తున్నాను.

**Mr.** Speaker:- I have given you ample time. I am sorry. I will take it up tomorrow. I canot take it now.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- 304 అంగీకరించారు. రేపు చర్చకు తీసుకోవడంలో ఏమీ ఇబ్బందిరాదు కదా. సమయం ఎందుకు వృధా చేసుకోవడం అనేది....

**Mr.** Speaker:- That is what I am requesting the Members.

శ్రీ వంకా సత్యనారాయణ:- అయ్యా, నేను డెప్యూటీ లీడరును. నాకు అవకాశం ఇవ్వండి? ఎం.ఎల్.ఏ.స్కు కోడ్ ఆఫ్ కండక్టు రూల్సు ఉన్నాయి. జెంటిల్ మెన్ ఎగ్రిమెంటు వున్నది. ఏదైనా సబ్జెక్టు వుంటే, డిస్ఎలా చేసినప్పుడు చదివి వినిపిస్తున్నారు. 304కు స్పీకరుగారు ఒప్పుకున్నారు. మా టైమ్ అంతా వృధా చేస్తున్నారు. ఇప్పటికే 15 నిముషాలు అయింది....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మేము కాదు సార్ బాధ్యులం. జవాబు చెప్పవలసింది వారు.

శ్రీ వంకా సత్యనారాయణ:- ఎం.ఎల్.ఏ.లు అందరూ జెంటిల్ మెన్ ఎగ్రిమెంటు చేసుకున్నాము. ఎందుకు వయలేట్ చేయాలి?

**Sri P. Ashok Gajapathi Raju:- Mr.** Speaker Sir, this is no doubt a serious mater and you have rightly posted it for tomorrow and we should all co-operate with the Chair. We have to abide with the decisions of the Chair. There is nothing to hide and it is unfortunate that these things have happened in our country.

**Mr. Speaker:- Yes - let us take up** the questions please.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సార్... సార్....

**Mr. Speaker:-** Yes - what is your suggestion? Let us take up the business of the House. It is already twenty minutes are wasted.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- చిన్నసజెషన్.... ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ. దీని విషయంలో మేము ఎడ్జరన్ మెంటు మోషన్ ఇచ్చాము. ప్రభుత్వం తరపున మంత్రులుగాని, ఇతరులుగాని, దీనిని నప్పుకొంటున్నారు గాని, వేరేపార్టీ సభ్యులుకూడా ఇంత సీరియస్‌గా చెప్పినా వారు ఎందుకు వద్దు అంటున్నారు? ఈ రోజు మాకు అర్థం కావడంలేదు. సార్, మా పార్టీ తరపున కోరుతున్నాను. మీరు కూడా ఆ జిల్లాకు సంబంధించినవారు - ఎం.ఎల్.ఏ.గావున్నారు. కావున మాకన్నా మీకు ఎక్కువ ఆవేదన వుండాలి. ఆ ఆవేదన మరి మంత్రులు గ్రహించడంలేదు. మా మనవి ఏమిటంటె,....

శ్రీ పి. రామయ్య:- మాకు కూడా అవేదనవున్నది. అందరికీ ఆందోళన వున్నది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ప్రజల సమస్యలు తీసుకుంటే, మా గొంతులు నొక్కాలని కొన్నిపార్టీలు ప్రయత్నం చేస్తున్నాయి. అది మంచిదికాదు. మేము చెపుతున్నాము. దళితులమీద అన్యాయం జరిగింది. బోడిగుండ్లు చేయడం జరిగింది. కొట్టడం జరిగింది. దౌర్జన్యం చేయడం జరిగింది. ఇంత చేసినా యీ గవర్నమెంటుకు స్పందన లేదు. ఈ ప్రభుత్వం హరిజనులపై దౌర్జన్యం చేస్తున్నది.

(ఇంటరప్షన్స్)

మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే, సార్, మీరు ఆ జిల్లానుండి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు - స్పీకరుగా వున్నారు. మేము ఇచ్చిన ఎడ్జర్నమెంటు మోషన్ డిస్‌ఎలౌ చేశారు. మీరు జిల్లాలో ప్రాక్టికల్‌గా చూశారు. మీరు కాదు అంటు న్నారు. మీమీద వదిలేశాము. అంతా అన్యాయం చేస్తున్నారు. మంత్రులు, గవర్నమెంటు పట్టించుకోవడంలేదు. గవర్నమెంటు తరపున స్పందనలేదు. దళితులపైన అన్యాయం చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- కంక్లూడ్ చేస్తాను సార్ - మైకు ఇవ్వండి?

మిస్టర్ స్పీకర్:- ఏమి చెప్పారు? Please take your seat. It is the discretionary powers of the Speaker. Please take your seat.

9.20 ఉ. శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, తమరు చెప్పినట్లే వింటాము. మాకు ఒక్క నిమిషం సమయం ఇవ్వండి. మా ఆడ్జర్న్‌మెంటు మోషన్‌ను ఎలౌవ్ చేయనందుకు మా ప్రొటెస్ట్ తెలియజేస్తున్నాము.

# ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

## ద్రావిడ విశ్వవిద్యాలయం స్థాపన

**11—**

***3128-** *సర్వశ్రీ కె. రాంభూపాల్ రెడ్డి (పాణ్యం), బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్ (ఆచంట), ఎస్. రామమోహనరావు (మంగళగిరి), ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ), ఎం.ఎ. గఫూర్ (కర్నూల్), గాదె వెంకటరెడ్డి (పర్చూరు)*:- ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లాలోని కుప్పంవద్ద 20 కోట్ల రూపాయల వ్యయంతో ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఇందుకు సంబంధించి ఇతర దక్షిణాది రాష్ట్రాలనుండి ఏదైనా ఆర్థిక సహాయం అందినదా;

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

*ఉన్నత విద్యాశాఖమంత్రి (శ్రీ జి.ఎం.సి. బాలయోగి)*:- (అ) చిత్తూరు జిల్లాలోని కుప్పంలో రూ. 12 కోట్ల వ్యయంతో ద్రవిడియన్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముసాయిదా బిల్లును శాసనసభకు ఇదివరకే సమర్పించడం జరిగింది.

(ఆ) ఇంతవరకు రెండు దక్షిణాది రాష్ట్రాలు అంటే, తమిళనాడు, కేరళ తమ విరాళాన్ని పంపాయి.

(ఇ) తమిళనాడు ప్రభుత్వం తమ విరాళంగా రూ. 50 లక్షలను పంపింది. కేరళ ప్రభుత్వం రూ. 25 లక్షలను మంజూరుచేసింది. కర్నాటక, పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వాలనుండి, కేంద్రప్రభుత్వంనుండి కూడ విరాళాలను ఆశించడమయింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 1.75 కోట్లను మంజూరుచేసింది. ఇప్పటివరకు రూ. 11.25 లక్షలను విడుదల చేయడమయింది.

*శ్రీ కె. రాంభూపాల్ రెడ్డి*:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీకి రూ. 12 కోట్లు కేటాయించింది. ఆ యూనివర్శిటీని ఎప్పుడు మొదలు పెడుతున్నారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ యూనివర్శిటీని ఏ మార్గదర్శక సూత్రాలను అనుసరించి చేపట్టడం జరిగింది? ఈ యూనివర్శిటీలో ఏ కోర్సులు ప్రవేశపెడుతున్నారు? ఇందులో ఆంధ్రరాష్ట్రం యొక్క వాటా ఎంత? విద్యార్థుల విషయంలో మనకోటా ఎంత? ఇతర రాష్ట్రాలకు ఎంత కోటా కేటాయిస్తున్నారు?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- అధ్యక్షా, టోటల్ ప్రాజెక్ట్ కాస్ట్ రూ. 12 కోట్లు అని అంచనా వేయడం జరిగింది. ఇప్పటికే రూ. 16 కోట్లకు రావడం జరిగింది. దీనిలో ఆంధ్రప్రదేశ్ వాటా రూ.. 4 కోట్లు. తమిళనాడు వాటా రూ. 2 కోట్లు, కేరళ, కర్నాటక, పాండిచ్చేరి రెండు స్టేట్‌లు కలిపి రూ. 2 కోట్లు. మొత్తం రూ. 8 కోట్లు. కేంద్రప్రభుత్వం వాటా రూ. 8 కోట్లు. మొత్తం రూ. 16 కోట్లు. ప్రస్తుతానికి నాలుగు రాష్ట్రాలకు, అదే విధంగా కేంద్రపాలిత రాష్ట్రాలకు కూడా పార్టిసిపేటింగ్ స్టేట్స్ క్రింద వున్నాయి. కర్నాటక, కేరళ, అదేవిధంగా పాండిచ్చేరి, తమిళనాడు, అదే విధంగా ఆంధ్రప్రదేశ్. దీనికి ప్రాజెక్టు ఆఫీసు కుప్పంలో పెట్టడం జరిగింది. ఈ ద్రావిడ యూనివర్శిటీ ముఖ్య ఉద్దేశ్యం అందరికి తెలుసు. ద్రావిడ కల్చర్, భాషా అన్నీ కూడా ద్రావిడ సంస్కృతి, భారతీయ సంస్కృతిలో చాలా ముఖ్యమైనవి. దీనిని ఆధారంగా చేసుకొని చాలా రకాలైన సిలబస్ తయారు చేయడం జరిగింది. ఆ జీవన పరిస్థితులకు సంబంధించి సిలబస్ తయారు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇప్పుడు యూనివర్సిటీని ఏర్పరుస్తారు. అసలు లిపి ఏమిటి? ప్రాకృత లిపిని ఏర్పాటు చేస్తున్నారా? ఏ, ఏ బోధనాంశాలు వున్నాయి?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- ప్రత్యేకించి ద్రావిడ కల్చర్ ల్యాంగ్వేజ్ లిపిమీద ఇంపార్టెన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డ్రాఫ్ట్ బిల్లు అసెంబ్లీలో పాస్ చేయడంకోసం సబ్‌మిట్ చేయడం జరిగింది. బిల్లులో అన్ని విషయాలు పొందుపరచడం జరిగింది. దీని మీద చర్చలో పాల్గొని ఫైనలైజ్ చేసిన తరువాత సిలబస్ ఏమిటి అనేది ప్రత్యేకంగా ఫైనలైజ్ చేద్దాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నాలుగు భాషలు ద్రావిడ దానికి ఆరిజన్ అయి నప్పుడు దాని ప్రాకృతం అని పూర్వం వున్నది. మరి ఇప్పుడు ఏ లిపి పెట్టబోతున్నారు? ఏ, ఏ బోధనాంశాలు అక్కడ వున్నాయి?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- ద్రావిడియన్ కల్చర్, సంస్కృతి, అదేవిధంగా దక్షిణాది రాష్ట్రాలయొక్క భాషా, సంస్కృతి విషయంలో అన్నీ కూడా అధ్యయనం చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- బిల్లులో వుంటుంది గదా.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ యూనివర్శిటీలో తెలుగు లిపి, కర్నాటక లిపి కలిసే వుంటాయా? అలా ఏమయినా మనకు లిపి తయారు చేసే దానికి ప్రయత్నం చేస్తారా? కోర్సులు అనేది ఏమిటి? సబ్జక్ట్సు ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎంత డబ్బు యాక్చువల్‌గా యివ్వడం జరిగింది? ఇంకా పేపర్ మీదనే వున్నదా? లేక రిలీజ్ చేయడం జరిగిందా? ఏ, ఏ స్టేట్ గవర్నమెంటు ఎంతెంత డబ్బును బ్యాంకులో జమ చేసింది?

9.30 ఉ. శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- డబ్బు విషయంలో ఆల్‌రెడీ చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 4 కోట్లు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టింది. రూ. 1 కోటి 75 లక్షలు కూడా రిలీజ్ చెయ్యడం జరిగింది. పనులు జరుగుతున్నాయి. పనులు జరిగే దాని ప్రకారం డబ్బు రిలీజ్ చేస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- లిపి గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారూ లిపి గురించి చెప్పండి.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:-కామన్‌గా లిపి అంటూ లేదు, సౌత్ ఇండియాకి సంబంధించిన అధ్యయనంలో అన్ని భాషలకు సంబంధించి ప్రసేని పెట్టడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- ఏ భాషకు ఆ భాష ఇండివిడ్యువల్‌గా.

శ్రీ వంకా సత్యనారాయణ:- తెలుగుకి, కన్నడకి సామ్యం ఉంది. కానీ మలయాళానికి, తమిళానికిలేదు. ఏ లాంగ్వేజి లిపి ప్రపోజల్ ఉంది? కల్చర్ అంటున్నారు. కల్చర్ అంటే ప్రధానంగా ద్రవిడ కల్చర్‌కి ప్రత్యేకంగా వ్యాఖ్యానం ఉందా? కట్టుబాట్లు మాత్రమేనా? యూనివర్సిటీ యొక్క యాస్పెక్ట్ ఏమిటి? చెప్పే విషయంలో అంటే బోధనా విషయం ఏమిటి? ఈ ఐడియా లేకుండా యూనివర్సిటీని ఎట్లా ఎస్టాబ్లిష్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- సంస్కృతి వేరు, సాంప్రదాయం వేరు. సాంప్రదాయం అంటే కట్టూబొట్టూ. సంస్కృతికీ, సాంప్రదాయానికి తేడా ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ విశ్వవిద్యాలయంలో వ్రాయడం, చదవడం అనేది ఉంటుందా? ఉంటే, నాలుగు భాషలలో వ్రాయడం, నాలుగు భాషలలో చదవడం అనేది ఉండదు. దీనికి ఒక లిపిని, ఒక పద్ధతిని అవలంభించబోతున్నారా?

మిస్టర్ స్పీకర్:- ఏ రాష్ట్రం స్టూడెంట్స్ ఆ భాషలో మాట్లాడుకుంటారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- టీచర్స్ కూడా ఏ భాష మాట్లాడితే ఆ భాష చెబుతారా? నన్ను చెప్పనివ్వండి. ఎమౌంట్‌ను ఆల్‌రెడీ రిలీజ్ చేశారు. లిపి గురించి తెలుసుకోకుండానే, గవర్నమెంట్ యొక్క మైండ్‌లో ఎటువంటి పిక్చర్ లేకుండానే డబ్బు రిలీజ్ చెయ్యడం జరిగింది. భారతదేశంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ వివిధ భాషలు ఉన్నా, సంస్కృతి మాత్రం ఒకటే. భిన్నత్వంలో ఏకత్వం మన సాంప్రదాయం. దానికి భిన్నంగా ఈ యూనివర్సిటీలో పాఠాలు చెప్పబడతాయా? బిల్లు ఇదివరకే ఇంట్రడ్యూస్ చేశారు. రాష్ట్రంలో

మారిన పరిస్థితులలో 'సమ్యెల్ ఉడాంగ్' మాదిరి కొరియా భాషను కూడా ప్రవేశపెట్టే ఆలోచన ఉందా?

మిస్టర్ స్పీకర్:- కొరియా ద్రవిడ రాష్ట్రాలలో లేదు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- దీనికి సంబంధించిన బిల్లు కూడా తొందరగా పాస్ చెయ్యాలని కోరుతున్నాను. బిల్లులో అన్ని విషయాలను వివరించాము. దయచేసి ఈ సెషన్‌లో బిల్లు పాస్ చేస్తే, సభ్యులకు ఇందులో ఉన్న విషయాలపై అవగాహన కలుగుతుంది. ముఖ్యంగా ద్రవిడ సంస్కృతి భారతదేశ సంస్కృతిలో, చాలా ముఖ్యమైనది. దానిని ఆధారంగా చేసుకుని సాహిత్యం, విజ్ఞాన శాస్త్రం, సంస్కృతి వైద్యం, ఇంజనీరింగ్, సాంకేతిక శాస్త్రాలను అవగాహన చేసుకుని విస్తృతమైన పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి, తద్వారా జాతీయ సమగ్రతను పటిష్టం చేసుకోవడం అంతిమ ధ్యేయం.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ద్రవిడ యూనివర్సిటీ పెట్టాలనుకున్నందుకు చాలా సంతోషం.

మిస్టర్ స్పీకర్:- లిపి గురించి మీరు క్రొత్త లిపి తయారుచేస్తే దానిని అప్లయ్ చేస్తారు.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ద్రవిడ యూనివర్సిటీలో కల్చర్, లాంగ్వేజి డెవలప్ చెయ్యాలనే ప్రభుత్వ ఆలోచన మంచిదే. అయితే దీని అవగాహనలో సరైన స్పష్టత కనిపించడంలేదు. భిన్న భాషలు ఒక యూనివర్సిటీలో పెట్టాలనుకున్నప్పుడు దానికి కామన్ సిలబస్ తయారుచేసుకున్నారా? టీచింగ్ ఎట్లా ఉంటుంది? పాఠ్యాంశాలు ఏమిటి? కల్చర్, లాంగ్వేజ్‌ల మీద ఆధారపడితే వాడబోయే కామన్ లాంగ్వేజ్ ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- బిల్లు వస్తుంది. దానిమీద మీరంతా సలహాలు ఇస్తే వాటిని పరిశీలించవచ్చు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- చాలా ముఖ్యమైన యూనివర్సిటీ రాబోతోంది. 1987-88లో మొదటిసారిగా తెలుగుదేశం ప్రభుత్వం దీనిని ముందుకు తీసుకునివచ్చింది. దీని మీద కేంద్ర ప్రభుత్వం అదే విధంగా పార్టిసిపేటింగ్ స్టేట్స్ చాలావరకూ చక్కని ఆలోచనతో ముందుకు వచ్చాయి. బిల్లులో అన్ని విషయాలను పొందుపరిచాము. ఏమయినా అమెండ్‌మెంట్స్ ఉంటే ఏ రకంగా చెయ్యాలనేది సభలో క్షుణ్ణంగా చర్చించే అవకాశం ఉంటుంది. బిల్లు వచ్చినప్పుడు పరిశీలనగా తీసుకుంటాము.

శ్రీ ఆర్. గాంధీ (వేపంజెరి):- చిత్తూరు జిల్లా తమిళనాడు బార్డర్‌లో ఉంది. కుప్పంకూడా తమిళనాడు బొర్డర్‌లో ఉంది. చిత్తూరు జిల్లాలో ఎలిమెంటరీ స్కూల్స్, హైస్కూల్స్, జూనియర్, డిగ్రీ కాలేజీలలో తమిళ్ మీడియం ఉంది.

కనుక ఈ యూనివర్సిటీలో కూడా తమిళ్ డిపార్ట్‌మెంట్ తప్పకుండా పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ యూనివర్సిటీ పెట్టాలనే ఆలోచన చాలా సంవత్సరాల నుంచి ఉంది. అది వేరే విషయం. ద్రవిడ కల్చర్‌లో ఫైన్ ఆర్ట్స్ కూడా ఇంక్లూడ్ అయి ఉంటాయి. సంగీతం, సాహిత్యం, నృత్యం వంటివి ఉంటాయి. ఈ కల్చర్‌ని డెవలప్ చెయ్యడానికి అటువంటి సబ్జెక్ట్స్ పెడతారా అనేది ప్రధానమైన ప్రశ్న. ఆ రకంగా పెట్టి మంచి యూనివర్సిటీగా డెవలప్ చేస్తారా? ద్రవిడ యూనివర్సిటీ పేరుతో మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇతర కాలేజీలను కూడా ఎస్టాబ్లిష్ చేసే ఆలోచన ఉందంటున్నారు. ఒరిజినల్‌గా అటువంటివి పెట్టాలనేది లేదు. ఎందుకు ఈ ఆలోచన వచ్చింది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ఒరిజినల్‌గా ఈ యూనివర్సిటీలో లాంగ్వేజెస్ క్రింద అన్నీ పెట్టాలని డెసిషన్ తీసుకోవడం జరిగింది. కొందరు ఎన్.ఆర్.ఐ.లు, నేను అక్కడకు వెళ్ళినప్పుడు మెడికల్ అండ్ ఇంజనీరింగ్ కాలేజీలలో ఎక్కువ ఖర్చు అవుతోంది, ఆ విధంగా పెడితే బాగుంటుందని రిక్వెస్ట్ చేశారు. దానిమీద వీలయితే ద్రవిడ యూనివర్సిటీ క్రింద ఒక మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు పెడితే నాలుగు స్టేట్స్‌కి సంబంధించిన ఎన్.ఆర్.ఐ.లకు అవకాశం ఇవ్వవచ్చుననే ప్రతిపాదనే తప్ప ఇంతవరకు ఫైనలైజ్ చెయ్యలేదని తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు:- భాష ఏమిటో చెప్పలేదు.

(ఇంటరప్షన్స్)

## ప్రయివేటు సంస్థలలో ప్రత్యేకింపు నియమం

12—

*1001- శ్రీ ఆర్. గాంధీ:- ఉన్నత విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులకు సీట్లను కేటాయించడంలో గుర్తింపుపొందిన అనేక ప్రయివేటు సంస్థలు ప్రత్యేకింపు నియమాన్ని పాటించుటలేదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రత్యేకింపు నియమాన్ని పాటించనందుకు ఆ సంస్థలపై తీసుకున్న చర్యఏమి?

శ్రీ జి.ఎమ్.సి. బాలయోగి:- (అ) లేదు.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ ఆర్. గాంధీ:- అధ్యక్షా, ప్రభుత్వ అంగీకారం పొందిన జూనియర్, డిగ్రీ

కాలేజీలలో ఎస్. సి., ఎస్.టి., బి.సి., విద్యార్థులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ విధానం పాటించడంలేదు. అదే విధంగా ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో డొనేషన్స్ వసూలు చెయ్యడంవల్ల చాలా మంది ఎస్.సి., ఎస్.టి.ల వారు అభివృద్ధి చెందడంలేదు. ఈ కాలేజీలలో ఎటాచ్డ్ హాస్టల్స్‌లో కూడా ఎస్.సి., ఎస్.టి.లకు సీట్స్ ప్రొవైడ్ చెయ్యాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు రికగ్నిషన్ పొందినవి ఎన్ని ఉన్నాయి? డొనేషన్స్ వసూలు చేసే దానిలో కూడా ఎస్.సి., ఎస్.టి.లకు ఎగ్జెంప్షన్ ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలో వయొలేట్ చేస్తున్నట్లు సమాచారంలేదు. ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో ఫర్మ్‌గా ఉంది. రిజర్వేషన్ పాటించకపోతే ఏ విధంగానూ క్షమించేదిలేదని మనవి చేస్తున్నాను. డొనేషన్స్‌కి సంబంధించి ఏదయినా ఉంటే మా దృష్టికి తెస్తే యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):- గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎకౌంటబిలిటీ ఉంటుంది. ప్రయివేటు వాటిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారా లేదా అనేది చూడడానికి మనవద్దగల మెకానిజం ఏమిటి? ప్రయివేటు వాటిలో గవర్నమెంట్ దృష్టికి ఇప్పటి వరకూ పాటించడంలేదనే దానిపై ఎన్ని కంప్లయింట్స్ వచ్చాయి అంటే లేదన్నారు. ప్రయివేటు వారు బయటకు చెప్పేదొకటి, ఇంటర్నల్‌గా జరిపేది ఒకటి. రిజర్వేషన్ విధానం పాటించడం లేదు. పత్రికలలో వార్తలు వస్తున్నాయి. ఎకౌంటబిలిటీపైన ఏదయినా సిస్టమ్ ఉందా? ఎవరి ద్వారా చేయిస్తున్నారు?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- ప్రభుత్వపరంగా రూల్స్ స్ట్రిక్ట్‌గా ఉన్నాయి. వాటిని వయోలేట్ చేస్తే, సివియర్ యాక్షన్ తీసుకోవడం, రికగ్నిషన్ క్యాన్సిల్ చెయ్యడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామయ్య:- అందరూ వయొలేట్ చేస్తున్నారు.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు (అల్లవరం):- ప్రయివేటు యాజమాన్యంలో ఉండే కాలేజీలు, విద్యాసంస్థలు ఎస్.సి., ఎస్.టి., బి.సి. రిజర్వేషన్ విధానం సక్రమంగా పాటించని మాట వాస్తవమే. మంత్రిగారు లేదన్నారు.

మిస్టర్ స్పీకర్:- కేసు స్పెసిఫిక్‌గా ఉంటే ఇవ్వండి.

శ్రీ ఎ.జె.బి. మహేశ్వరరావు:- అటువంటి కేసులు ఎన్ని వచ్చాయి?

మిస్టర్ స్పీకర్:- లేవన్నారు.

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు:- వారి దయాదాక్షిణ్యాలమీద కాకుండా ప్రయివేటు యాజమాన్యాలు ఎన్ని సీట్లు రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలి?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్స్ ప్రతి రీజియన్‌కి ఉంటారు, ఉన్నారు. వారి నుంచి రిపోర్ట్స్ వస్తాయి. ఆ రకంగా వస్తే వెంటనే, తప్పకుండా చర్య తీసుకునే అవకాశం ఉంటుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్ (తెనాలి):- స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెప్పుచున్నారు. తెనాలిలో వి.ఎస్.ఆర్., ఎం.జి.ఆర్ కాలేజీలున్నాయి. ఎక్కడా కూడా అడ్మిషన్స్‌లో రిజర్వేషన్ పాటించకపోవడమే కాకుండా ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులనే విచక్షణ లేకుండా అడ్మిషన్స్‌లో డొనేషన్స్ కలెక్ట్ చేస్తున్నారు. వి.ఎస్.ఆర్. కాలేజీలో ఆల్‌రెడీ ఎంక్వయిరీ పెండింగ్‌లో ఉంది. మిస్‌అప్రాప్రియేషన్ ఆఫ్ ది మేనేజిమెంట్‌మీద ఉంది. ప్రెజెంట్ కరస్పాండెంట్ యాంటిసిపేటరీ బెయిల్‌మీద ఉన్నారు. అతని బ్రదర్ కరస్పాండెంట్‌గా ఇప్పుడు వర్క్ చేస్తున్నారు.

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- స్పెసిఫిక్‌గా చెప్పారు కనుక సమాచారం తెప్పించి చర్య తీసుకుంటాను.

శ్రీ డి. నాగేందర్:- ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తుంది. అయినప్పటికీ వారు పెద్ద మొత్తం అధికంగా డొనేషన్స్ కలెక్ట్ చేస్తున్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంలేదు. ఈ ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని కంట్రోల్ చెయ్యడానికి డిపార్ట్‌మెంట్ పరంగా కమిటీ ఫార్మ్ చేసి మానిటర్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు చెందిన స్టూడెంట్స్ లభ్యంకాక ఖాళీగా ఉన్నవి ఉన్నాయా?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్స్ ఆల్‌రెడీ ప్రతి రీజియన్‌లోను ఉన్నారు. అడ్మిషన్స్‌లో అవకతవకలు జరిగితే వారు రిపోర్టు పంపాలి. స్పెసిఫిక్‌గా ఏదయినా ఉంటే చర్య తీసుకోడానికి అభ్యంతరంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బి.సి. కమిటీ ఆధ్వర్యంలో చూస్తున్నాము. గ్రాంట్-ఇన్-ఎయిడ్ వచ్చే వారు పాటిస్తున్నారు. మిగతా వారు పాటించడంలేదనేది మా దృష్టికి వచ్చింది. వారిమీద చర్యకు చట్టంలేదు, యంత్రాంగంలేదు. ఉద్యోగాలలో పాటించకపోతే చర్య తీసుకోవాలనే కోర్టులను ఆశ్రయించే పరిస్థితి ఉంది. అసలు గుర్తింపు ఇచ్చేటప్పుడే రిజర్వేషన్ పాటించాలనే నిబంధన పెట్టాలి. ఆ రకమైన చర్య ఎట్లా తీసుకుంటారు?

9.40 ఉ. | శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- స్పీకర్ సర్, రూల్స్‌లో కూడా ఉంది. The correspondent, while making admission, has to follow the rule of reservation. అది కనుక పాటించకపోతే డిఫాల్ట్‌గా యాక్షన్ తీసుకునే ప్రొవిజన్ ప్రభుత్వంవద్ద ఉంది.

శ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాఠశాలల్లో అదే విధంగా కాలేజెస్‌లో, ఉద్యోగాలలో రూలాఫ్ రిజర్వేషన్‌కు సంబంధించి ఒక నిర్దుష్టమైన ఇది లేదు. స్పెసిఫిక్ ఎగ్జాంపుల్స్ ఉన్నాయా అని మీరు అడిగారు. రాష్ట్ర శాసనసభ ముందే ఎస్.సి., ఎస్.టి. కి సంబంధించిన కమిటీలు విచారణ సందర్భంగా వెలిబుచ్చిన అంశాలను స్పష్టంగా ఉంచారు. ఇందులో రూలాఫ్ రిజర్వేషన్ ఫ్లౌట్ అవుతోందని చాలా స్పష్టంగా ఎన్నో సంవత్సరాలనుంచీ ఎన్నో కమిటీలు చెప్పాయి. అయినా కూడా ప్రభుత్వం ఇంతవరకూ చర్యలు తీసుకోలేదు. తీసుకునేది ఎవరూ అన్నది నిర్ధారణ కావడానికి ఇంతకు ముందు వివ్ చంద్రశేఖర్‌గారు పాపం ప్రభుత్వంలో ఉండి కూడా వారు ఒక కన్‌ఫ్యూజన్‌లో ఉండి మన ప్రభుత్వ పాలసీ ఏమిటి మహాశయా అని అడగడం మనం చూశాము. ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాలలో చెప్పారు. డాక్టర్ అంబేద్కర్, జగజీవన్‌రామ్ జయంతి సందర్భాలలో చాలా చెప్పారు. రూలాఫ్ రిజర్వేషన్ పకడబందీగా అమలు కావడానికి స్పష్టంగా చట్టాన్ని తెస్తామన్నారు. చట్టం తెస్తే స్కూల్ ఎడ్యుకేషన్‌లో, ఉద్యోగాలలో రూలాఫ్ రిజర్వేషన్ పకడ్‌బందీగా అమలు అయ్యే అవకాశం ఉంటుంది. రూలాఫ్ రిజర్వేషన్ పాటించకపోతే చట్టపరంగా చేతులకు సంకెళ్ళు వేస్తామని, జైలులో పెడతామనే నిబంధనతో ఒక చట్టం వస్తే తప్ప రాష్ట్రంలో రూలాఫ్ రిజర్వేషన్ అమలు కాదు. పదేపదే మేము ఈ శాసనసభలో చర్చ చేయడంద్వారా చాలా అవమానకరంగా ఉందని ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది. అందుకని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వపరంగా ఒక చట్టాన్ని రూపొందించండి. వీలయితే ఈ శాసనసభలోనే తీసుకు వచ్చే అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ సెషన్‌లోనే రూలాఫ్ రిజర్వేషన్‌మీద బిల్ తెస్తాము. ఇంతకు ముందు అనుకున్నాము. బి.సి.లకు కూడా ఇవ్వాలను కున్నాము. దాని ఆధారంగా ఏ రిజర్వేషన్స్ అయితే పెట్టామో ఆ రిజర్వేషన్స్ ఇంప్లిమెంట్ చేయడానికి రూలాఫ్ రిజర్వేషన్స్‌మీద బిల్ తెస్తాము.

శ్రీ జి. దేముడు (చింతపల్లి):- గౌరవమంత్రిగారు సమాధానం చెబుతూ రూలాఫ్ రిజర్వేషన్ పెట్టాము అంటున్నారు కాని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎలా అయితే పర్సెంటేజ్ ఉన్నదో అలాగే ఇన్‌స్టిట్యూషన్స్ ఓపెన్ చేసేటప్పుడు ఎస్.సి., ఎస్.టి.లకు స్పెసిఫిక్‌గా ఏమయినా పెడుతున్నారా? అలాగే జాయిన్ అయ్యేటప్పుడు ఎస్.సి., ఎస్.టి. కోటా పెట్టారా? అలాగే జాయిన్ అయ్యేటప్పుడు గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో అదనంగా కట్టవలసిన డబ్బు మినహాయించే ప్రతిపాదన ఎస్.సి., ఎస్.టి.లకు మినహాయించే ప్రతిపాదన ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఉన్నదా?

శ్రీ జి.ఎం.సి. బాలయోగి:- రూలాఫ్ రిజర్వేషన్ గవర్నమెంట్ అయినా ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ అయినా అన్నిటికి క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. సేమ్ రూల్ అప్లయ్ చేస్తారు?

## హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తిచేయుట

13—

*2839-సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, కె. రామకృష్ణ (అనంతపూర్), కె. భిక్షం (బూర్గంపహాడ్), జి. మల్లేష్ (ఆసిఫాబాద్), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), జి. వీరశివారెడ్డి (కమలాపురం), సి.హెచ్. [illegible]రెడ్డి (వాయలపాడు), ఎ. మోహన్ (తిరుపతి), ఎస్. వెంకటేశ్వరరావు ([illegible]), పి. శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ):- పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1995-96 ఆర్థిక సంవత్సరంలో హంద్రీ-నీవా ప్రాజెక్టుకు కేటాయించిన మొత్తమెంత, ఖర్చు పెట్టినదెంత;

(ఆ) అది ఎప్పటిలోగా పూర్తి కావాలని నిర్ణయించడం జరిగింది; నీటిపారుదల చేయతలపెట్టిన భూమి విస్తీర్ణమెంత?

భారీ, మధ్యతరహా పాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) 1995-96 సంవత్సరానికి బడ్జెటు అంచనాలో రూ. 25.00 కోట్ల మొత్తాన్ని కేటాయించడమైంది. 1995-96 సంవత్సరానికి సవరించిన అంచనాలో రూ. 5.60 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది. 1995-96 సంవత్సరంలో రూ. 1.74 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది.

(ఆ) హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు డిటేల్డ్ సర్వే పనులు జరుగుతున్నాయి. ప్రాజెక్టు రిపోర్టు కేంద్ర జల సంఘానికి కొద్ది రోజుల్లో పంపించడం జరుగుతుంది. కేంద్ర జల సంఘం నుంచి టెక్నో ఎకనామిక్ క్లియరెన్సు వచ్చిన వెంటనే పనులు ప్రారంభింపబడుతాయి.

పాగునీటి సౌకర్యం కల్పించాలని ప్రతిపాదించిన భూమి విస్తీర్ణం 6.25 లక్షల ఎకరాలు (ఆరు తడి పంటలకు మాత్రమే)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం చూస్తే మనకు అర్థం అవుతుంది. నాకు మాట్లాడాలని అనిపిస్తున్నది కాని సవతి తల్లి ప్రేమ అందామా అంటే ముఖ్యమంత్రిగారు రాయలసీమవారే. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినా చిత్తూరు జిల్లావారే. కనుక అనలేకపోతున్నాను. కాని

దురదృష్టవశాత్తు ఇంకా 3 బడ్జెటులున్నాయి. ఈ బడ్జెటు, నెక్స్ట్ ఇయర్, ఆ పై సంవత్సరం. అప్పటికి 2000 సంవత్సరం వస్తుంది. రెవ్యూ జరిగిపోతుంది. ఈ బడ్జెట్టు బహుశా చంద్రబాబునాయుడుగారే ప్రవేశపెట్టవచ్చు. వారి ప్రభుత్వం ఈ విధంగానే కేటాయింపులు చేసి పంచ పాండవులు అంటే మంచం కోళ్ళు నాలుగూ చూపించినట్లు రూ. 25 కోట్లు కేటాయించారు. రివైజ్డ్ ఎస్టిమేషన్ మీద రూ. 5 కోట్లు తగ్గించారు. అసలు ఖర్చు వచ్చేసరికి రూ. 1.74 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ విధంగా ఖర్చు పెడితే ఈ రాయలసీమ ప్రాజెక్టు హంద్రీ నీవా ముఖ్యంగా అనంతపూర్ ఎడారిగా మారే జిల్లాలకు ఎంతకాలంలో నీళ్ళు ఇస్తారు? ప్రభుత్వ ఆన్సర్ ఎంత వేగ్‌గా ఉందో చూడండి. రెండవ ప్రశ్నలో ఎప్పటిలోగా పూర్తి చేయదలచారు? The extent also proposed to be irrigated అంటే ఒక్క మాట కూడా చెప్పలేదు. ఇన్ని ఎకరాలు అని తెలుగు గంగకు చెప్పాము. నెల్లూరు జిల్లాలో తెలుగు గంగ క్రింద ఇన్ని ఎకరాలు సేద్యం అవుతుంది అని చెప్పాము. హంద్రీ నీవా క్రింద ఎన్ని ఎకరాలు సేద్యం అవుతాయో కనీసం మీరు చెప్పలేదు. మీరు ఏమీ డీటెయిల్డ్ ఎస్టిమేషన్ వేశారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? 1997-98 బడ్జెటులో తగిన నిధులు కేటాయించి రాయలసీమ ప్రజలకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తారా? లేకపోతే 19వ తేదీ పెద్ద ర్యాలీ వస్తున్నది అసెంబ్లీని చుట్టుముట్టడానికి. చంద్రబాబునాయుడుగారు ప్రత్యేకమైన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు క్రింద 6.25 లక్షల ఎకరాలు ఆరుతడి పంటలకు నీరు అందించాలని ఇచ్చాము. ఆన్సర్‌లో ఉంది. దయచేసి ఆన్సర్ చూడవలసిందిగా గౌరవ సభ్యులను కోరురతున్నాను. అదే విధంగా ఇంకా మూడు బడ్జెటులు అని నాగేశ్వరరావు గారు చెప్పారు. సర్‌ప్లస్ వాటర్‌లోనే ఈ ప్రాజెక్టు తీసుకున్నాము. తరువాత మిగులు జలాలు మనకు ఉండాలనే కోరికతో కరువు ప్రాంతాలైన రాయలసీమకు న్యాయం చేయాలనే ఆలోచనతో అత్యవసరమైన పద్ధతిలో ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం దీనిని ప్రారంభించడానికి ప్రయత్నాలు చేసింది. గతంలో జరిగిన ఆలస్యాన్ని గమనంలోకి తీసుకుని రేపు రాబోయే భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి ఉన్న వెనులుబాటు దృష్టిలో పెట్టుకుని ఇది అత్యంత ప్రధానమైన ప్రాజెక్టుగా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ ఆన్సర్‌ను పంపిస్తున్నాను. మీరు చూడండి. ఆ ఆన్సర్ లేదు. రాఘవరెడ్డి గారికి పంపించిన దానిలో ఉంది. నాకు ఇంగ్లీషు కాపీ పంపించారు. చూడండి సర్. ఆ ఆన్సర్‌లో లేదు. This

మిస్టర్ స్పీకర్:- తెలుగులో ఉందట; ఇంగ్లీషులో బై మిస్టేక్ అయి ఉంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- బై మిస్టేక్ ఏమిటి? ట్రాన్స్‌లేట్ చేస్తే ఇందులో లేనిది అందులో ఎలా వస్తుంది?

మిస్టర్ స్పీకర్:- ట్రాన్స్‌లేట్ చేయకపోతే ఎందుకు చేయలేదంటారు? చేస్తే ఎందుకు చేశారంటారు. That will be rectified.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చేయమంటే ఇంగ్లీషులో తప్పు రాయడమా?

మిస్టర్ స్పీకర్:- దట్ విల్ బి రెక్టిఫైడ్. మంత్రిగారు ఆన్సర్‌లో చెప్పారు కదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది కాదండి నా క్వశ్చన్‌లో చాలా స్పష్టంగా ఉంది. ఎక్స్‌టెంట్ ఎంత అని స్పష్టంగా ఉంది. క్వశ్చన్‌కి ఆన్సర్ చేయరా?

మిస్టర్ స్పీకర్:- ఓరల్‌గా చెప్పారు కదా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఓరల్‌గా చెప్పడం ఏమిటి? You have to protect me but not the Government.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావు గారూ; తెలుగులో ఉంది. ఇంగ్లీషులో లేదు. బై మిస్టేక్ అయి ఉంటుంది. దానికి ఏముంది? మినిస్టర్‌గారు ఆన్సర్‌లో చెప్పారు కదా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ట్రాన్స్‌లేషన్ చేసేటప్పుడు ఒరిజినల్‌గా ఉన్నది ఇంగ్లీషులో రాదా? డీసీజ్ టూ మచ్.

**Sri P.Ashok Gajapathi Raju:-** Mr. Speaker, Sir, there is a mistake. I apologise for it.

**Mr. Spaker:-** I said it is a mistake.

**Sri K. Bapi Raju (Attili):-** Sir, let them have some scrutiny and then put before us.

**Mr. Speaker:-** Yes. Hereafter, they will do like that.

శ్రీ కె. బాపిరాజు:- అసెంబ్లీలో పెట్టేముందు ఒకసారి రెవ్యూ చేసుకుంటే సరిపోతుంది. సారీ చెప్పుకోవడమెందుకు?

**Mr. Speaker:-** Please take your seat. Let the Minister answer.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గతంలో ఎన్.టి. రామారావుగారు ప్రతిపాదించిన ప్రాజెక్టు. కేంద్ర జల సంఘానికి ఈ ప్రాజెక్టు తీసుకురావాలని ఆలోచన రావడం దాని తరువాత ఈ ప్రాజెక్టుకు నీళ్ళు లేవు కాబట్టి తీసుకోవడం

జరగదు అనే ఆలోచన కూడా గత ప్రభుత్వంలో రావడం జరిగింది. ఇప్పుడు కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిస్తున్నారు. కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపించడం అంటే ఈ రాష్ట్రంలో మిగులు జలాలు ఎన్ని ఉన్నాయి అనుకుంటున్నారు? మిగులు జలాలు ఎన్ని టి.ఎం.సి.ల నీరు వీటికోసం ఎలొకేట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించనున్నది. కేంద్ర జల సంఘం మిగులు జలాల పేరిట ఈనాడు ఏ ప్రాజెక్టు అయినా ఆంధ్రరాష్ట్రంలో మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నదా? ఎందుకంటే ప్రజలను మభ్యపెట్టడం సరయిన ఆలోచన కాదు తెలుగులో ఒక సమాధానం ఇంగ్లీషులో ఒక సమాధానం కాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ కల్పన ఏమిటో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కర్నాటకలో హంద్రీ నీవా నదులమీద వచ్చే నీళ్ళపైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కడతామని పత్రికలలో వచ్చింది. అలాంటిది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అది కూడా మంత్రిగారు చెబితే బాగుంటుంది; వచ్చినప్పుడు 6 లక్షల ఎకరాలకు నీళ్ళు ఉంటాయా అన్నది సమస్య.

9.50 ఉ. | శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, మిగులు జలాలలో 40 టి.యం.సి ఈ ప్రాజెక్టు కొరకు వాడాలని ప్రతిపాదించారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం మిగులు జలాలు ఎన్ని వున్నాయని అనుకుంటోంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- కర్నాటకలో చేపట్టిన యిల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్, ఎత్తిపోతల పథకాలు, ఆనకట్టల విషయంలో ఆల్‌మట్టి డిస్కషన్స్ సందర్భంగా ఆ ప్రభుత్వానికి మన అబ్జెక్షన్స్ తెలియజేశాము. కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సంఘానికి కూడా నివేదించాము. వారు కూడా దానిమీద నిర్ణయం తీసుకోవలసి వున్నది. అతి కొద్ది రోజుల్లో మన ముఖ్యమంత్రి, కర్నాటక ముఖ్యమంత్రి ఈ విషయాలను గురించి కూలంకషంగా చర్చించదలచుకున్నారు.

శ్రీ జి. వీరశివారెడ్డి:- అధ్యక్షా, వెనుకబడిన రాయలసీమ సాగు నీటి పథకాల సత్వర పూర్తి కొరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. హంద్రీ - నీవా ప్రాజెక్టుకొరకు ఈ సంవత్సరం రూ. 25 కోట్లు ఎలాట్‌చేసి రూ. 1 కోటి చిల్లర మాత్రమే ఖర్చు చేశారు. రెండు వేల సంవత్సరం నాటికి హంద్రీ - నీవా ప్రాజెక్టు పూర్తి కావడానికి అవకాశం లేదు. దాన్ని పూర్తి చేయడంకోసం ఎక్కువ మొత్తం కేటాయిస్తారా? కేంద్ర జల సంఘం మిగులు జలాల మీద ఎటువంటి ప్రాజెక్టులు కట్టడానికి అనుమతి యివ్వదు. కేంద్ర జలసంఘం అనుమతితో సంబంధంలేకుండా ఈ ప్రాజెక్టును కట్టడానికి ప్రభుత్వం

చర్యలు తీసుకుంటుందా? కర్నూలు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలకు ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్టును 2 వేల సంవత్సరంనాటికి పూర్తి చేయగలుగుతారా?

శ్రీ ఎమ్.వి. గఫూర్:- అధ్యక్షా, ఇది రాయలసీమ ప్రాంతానికి ముఖ్యమైన ప్రాజెక్టు. ఇంతవరకు సి.డబ్ల్యూ.సి. వారు అదనపు జలాలను వాడుకొని కట్టుకోవడానికి ఏ ప్రాజెక్టుకు పర్మిషన్ యివ్వలేదు. ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి. కేంద్ర జల సంఘానికి పంపే ప్రపోజల్స్‌లో ఎస్యూర్డ్ వాటర్ యిచ్చే పద్ధతిలో ఎలకేట్ చేసి పంపుతారా? డిటెయిల్డ్ సర్వేకు ఎప్పుడు అర్డర్ యిస్తారు? ఎంత టైమ్ పడుతుంది? రెండువేల సంవత్సరం తరువాత ప్రాజెక్టు కట్టడానికి వీలుండదు. ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, డిటెయిల్డ్ యిన్‌వెస్టిగేషన్ రిపోర్టును అతిత్వరలో యివ్వండని ప్రభుత్వపరంగా ఆదేశాలు యిచ్చాము. డిటెయిల్డ్ యిన్‌వెస్టిగేషన్ రిపోర్టు వచ్చేలోపల ప్రిలిమినరీ రిపోర్టును కేంద్ర జల సంఘానికి పంపడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నాము. మిగులు జలాల వాడకం, కృష్ణా జలాల విషయంలో ఎక్కువ చర్చలకు పోకుండా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంకోసం, మనకున్న హక్కులను, బచావత్ అవార్డ్ ఫలితాలను తూచా తప్పకుండా అమలు చేయడంకోసం దీక్షతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నంబర్ 3235.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్.

మిస్టర్ స్పీకర్:- ఆల్‌రెడీ ఐదుగురు సభ్యులు అడిగారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను కూడా స్టేట్ యింటరెస్ట్‌కొరకే అడుగుతున్నాను. పక్కదారి పట్టించడంలేదు.

మిస్టర్ స్పీకర్:- మీ సబ్‌మిషన్ ఏమిటి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా, సున్నితమైన సమస్య కనుక అవసరమైనమేరకే చర్చిద్దామని మంత్రిగారు అన్నారు. రాయలసీమవాసుల ప్రయోజనాలను కాపాడడంకోసం ఈ బడ్జెటులో అయినా ఈ ప్రాజెక్టుకొరకు అదనపు నిధులను కేటాయిస్తారా, లేదా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ బడ్జెటులో యిరిగేషన్‌కు ఎక్కువ కేటాయించడానికి ప్రయత్నం చేద్దాము. మీరందరూ సహకరిస్తే సాధ్యం

అవుతుంది. ఒకవైపు రెండువేల సంవత్సరం గురించి అందరూ మాట్లాడుతున్నారు. మరొకవైపు ఎస్టాబ్లిష్‌మెంట్ పెంచండని అంటున్నారు. ఇంకొకవైపు ఎక్స్‌పెండిచర్ పెంచండని అంటున్నారు. ఇరిగేషన్‌మీద ఎక్కువ పెట్టడానికి సిద్ధంగా వున్నాము. మన హక్కులను మనమే కాపాడుకోవాలి. ఎక్స్‌పెండిచర్ విషయంలో 304 నిబంధన క్రింద చర్చకు రాబోతోంది. మనకుండే డబ్బును మనం ఖర్చు చేయగలము. ఉన్న డబ్బును ఏ రకంగా చక్కగా ఖర్చు చేయగలమనేది చూద్దాము. ఇరిగేషన్ విషయంలో ఫస్ట్ టైమ్ ఈ సెషన్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఫార్మ్ చేద్దామని అనుకుంటున్నాము. నిర్వహణ బాధ్యత ఫార్మర్స్‌కే యిద్దాము. మీరందరూ సహకరించండి. మీ నియోజకవర్గంలోని కాల్వలను కాపాడుకోండి. మొత్తం పనులు పూర్తి అయితాయి. 2 వేల సంవత్సరం తరువాత మనం ఏమీ చేయలేము. మాటలు చెబితే లాభంలేదు. అందరం కలిసి పని చేద్దాము.

## గడ్డి అన్నారం పండ్ల మార్కెట్‌వద్ద అక్రమ వసూళ్ళు

14—

*3252- సర్వశ్రీ ఎస్. నరసింహారెడ్డి, ఎస్. రాఘవరెడ్డి, జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), కె. రాములు (ఇబ్రహీంపట్నం):- మార్కెటింగ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌వద్ద పండ్ల ఉత్పత్తిదారులనుండి కమీషన్ ఏజెంట్లు అక్రమ వసూళ్ళు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి అక్రమ వసూళ్ళను అరికట్టుటకు తీసుకున్న చర్యలెవ్వి;

(ఇ) పండ్లు, తత్సంబంధ ఉత్పత్తులు వృధాకాకుండా నివారించుటకు రాష్ట్రంలో శీతల గిడ్డంగి సదుపాయాలను ఏర్పాటు చేయాలను ప్రతిపాదన ఏదైనా కలదా; అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ వై. ఎల్లారెడ్డి):- (అ,ఆ) లేండి. కమీషను ఏజెంట్లు జారీచేసిన తక్‌పట్టీల ప్రకారంగానే ఆమోదిత చార్జీలను మాత్రమే పండ్ల అమ్మకం జరిపే రైతులనుండి వసూలు చేయడమవుతున్నది. కమీషను ఏజెంట్లు అక్రమంగా వసూలు చేసే అవకాశాన్నీ అరికట్టేందుకు ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరుగుతున్నది:

(i) మార్కెటు కమిటీల నిబంధనావళిలో ఆమోదించిన ఛార్జీలను మార్కెటు యార్డులలోని ప్రముఖ ప్రదేశాలలో ప్రదర్శించడమవుతున్నది;

(ii) అధీకృత ఛార్జీలను మాత్రమే చెల్లించవలసిందిగా పండ్లను విక్రయించే రైతులను కోరుతూ, ఆమోదిత మార్కెటు ఛార్జీలగురించి బహిరంగ ఉపన్యాస విధానంద్వారా ప్రతిరోజు ప్రకటనలు చేయడమవుతున్నది;

(iii) తమ విక్రయ రాబడులనుండి అనధీకృత/అధీకృ కమీషను వసూళ్ళు లేదా వస్తురూపేణ తగ్గింపులు ఏవయినావుంటే వాటిగురించి మార్కెటు కమిటీ దృష్టికి తీసుకురావలసిందిగా కూడ రైతులకు సలహా ఇవ్వడమవుతున్నది;

(iv) పండ్లను విక్రయించే రైతులలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి మార్కెట్ యార్డులోనే ప్రముఖ ప్రదేశాలలో నినాదాలను ప్రదర్శించడమవుతున్నది;

(v) మార్కెటులో విక్రయ సమాచారాన్ని రైతులకు తెలియపరచడానికి కమీషను ఏజెంట్లు అధీకృత లేక అనధీకృత ఛార్జీలను వసూలు చేయడాన్ని నిరోధించడానికి పండ్లను ఉత్పత్తిచేసి విక్రయించేవారికి/ఉత్పత్తిదారులకు కరపత్రాలు/చిన్న పుస్తకాలను పంపిణీచేయడమవుతున్నది.

(vi) అక్రమ వసూళ్ళగురించి ఫిర్యాదులు అందగానే అధిక ప్రాధాన్యతతో వాటిని పరిష్కరించడం జరుగుతున్నది. అట్టి కమీషను ఏజెంట్ల లైసెన్సులను సస్పెండుచేసి, అధికంగా చేసిన వసూళ్ళను అమ్మకందార్లకు వాపసు చేయడమవుతున్నది.

(ఇ) సమర్ధవంతమయిన మార్కెటు యార్డులలో శీతల గిడ్డంగి యూనిట్లను నెలకొల్పే విధానాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో, శీతల గిడ్డంగి యూనిట్లమి ఏర్పాటుకోసం ప్రయివేటు పారిశ్రామికులకు ఒక ఎకరా భూమిని కౌలుకు ఇచ్చేందుకు మార్కెటు కమిటీలను అనుమతించడమయింది.

ప్రయివేట్ పారిశ్రామికులు గడ్డిఅన్నారంలో మార్కెటు యార్డులో మార్కెటు కమిటీ కౌలుకిచ్చిన భూమిలో 3000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన శీతల గిడ్డంగి ప్లాంటును ఏర్పాటు చేశారు.

గుంటూరులోని మార్కెటు యార్డులో ఇదే విధమయిన యూనిటును ఏర్పాటు చేయడం జరిగింది.

వరంగల్లు, హిందూపురం మార్కెటు యార్డులలో యూనిట్లను నెలకొల్పేందుకు భూమిని కౌలుకు ఇవ్వవలసిందిగా కోరుతూ చేసుకొన్న విజ్ఞప్తులను, గుంటూరు, హైదరాబాదులలో అదనపు ప్లాంటులను నెలకొల్పే విషయాన్ని పరిశీలించడమవుతున్నది.

శ్రీ, యస్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌కు

సంబంధించి గతంలో కూడా వ్రాతపూర్వకంగా యిచ్చాను. ఇక్కడ కమీషన్ ఏజెంట్స్ పర్సెంటేజ్ ఎక్కువ తీసుకుంటున్నారు. నాలుగు శాతానికి బదులు ఎనిమిది నుండి పదకొండు శాతంవరకు తీసుకుంటున్నారు. పండ్ల తూకంలో 10 నుండి 11 శాతంవరకు తరుగు పోతోంది. ఈ రకంగా మార్కెట్ దోపిడీ జరుగుతోంది. గౌరవసభ్యులు యం.బి. చౌహాన్‌గారి పండ్లు మార్కెట్‌కు వచ్చినప్పుడు అదే విధంగా జరిగింది. వారు కూడా వ్రాతపూర్వకంగా కంప్లయింట్ యిచ్చారు. అంతా మాయాబజారు మాదిరిగా వుంది. 12 ఐటమ్స్‌కు సంబంధించి వ్రాతపూర్వకంగా యిచ్చాము. కాని యింతవరకు చర్య తీసుకోలేదు. మంత్రిగారు అన్ని చక్కగా జరుగుతున్నాయని చెప్పిన మాట కరెక్టు కాదు. మేము, మంత్రిగారు అక్కడికి వెళ్ళినప్పుడు కమీషన్ ఏజెంట్స్ మా ముందు, మంత్రిగారి ముందు స్పష్టంగా ఒప్పుకున్నారు. 8 శాతం కమీషన్ తీసుకుంటున్నట్లు వారు ఒప్పుకున్నారు. మంత్రిగారు జవాబు ఈ రకంగా చెప్పడం న్యాయంకాదు. తప్పకుండా చర్యలు తీసుకుంటారా, లేదా? మార్కెట్లను నిబంధనల ప్రకారం నడుపుతారా, లేదా?

శ్రీ వై. ఎల్లారెడ్డి:- అధ్యక్షా, 11వ తేదీనాడు నేను, గౌరవసభ్యులు మార్కెట్ యార్డుకు వెళ్ళాము. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా రైతు ప్రయోజనాలు కాపాడడానికి, రైతుకు న్యాయం చేయడానికి కృత నిశ్చయంతో వుంది. వారి సలహాలను కూడా పాటించడం జరిగింది. గౌరవసభ్యులు రిటెన్‌గా యిచ్చిన కంప్లయింట్ విషయంలో ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రమేశ్‌రెడ్డిగారు మంత్రిగా వుండగా వారిని కూడా తీసుకువెళ్ళి చూపించాము. ఎల్లారెడ్డిగారితో కూడా వెళ్ళాము. కమీషన్ ఏజెంట్స్ 8 శాతం కమీషన్ తీసుకుంటున్న మాట నిజమేనని ఒప్పుకున్నారు. "8 శాతం లేకపోతే మాకు గిట్టడం లేదు. చట్టంమార్చండి. లేనట్లయితే మేము చేయగలిగింది ఏమీ లేదు" అని వారు చెప్పారు. రైతులు మార్కెట్‌కు పోతే, వారినుండి 11 నుండి 12 శాతం వసూలు చేస్తున్నట్లుగా గోలపెడుతున్నారు. రైతుల సౌకర్యంకోసం అని అక్కడ గెస్టుహౌస్ కట్టారు. కానీ రైతు వాడుకోకుండా దానికి తాళం వేశారు. వ్యాపారులు పేకాట ఆడుకోవడానికి పనికివచ్చే విధంగా చేశారు. రైతుల సౌకర్యంకోసం అనేది ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? మార్కెట్‌కు వచ్చిన వారి కళ్ళు కప్పి 40 శాతం దాకా తీసుకుంటూ వుంటే, అటువంటి వారిమీద చర్య తీసుకోకపోతే ఎట్లా? తమను ఎవరూ ఏమీ చేయలేరని వారు అంటున్నారు. ప్రభుత్వాన్ని సవాలు చేసే పరిస్థితిలో వున్నారు. మార్కెట్ యార్డ్ వారికొరకా? జనం కొరకా? పరిస్థితి ఏమిటి?

10.00 ఉ. | శ్రీ వై. ఎల్లారెడ్డి:- ప్రభుత్వం తప్పనిసరిగా అన్ని విషయాలమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. రైతుల రెస్ట్‌హౌజ్ కూడ ఇప్పుడు రైతులకు చాల ఉపయోగకరంగా ఉన్నది.

శ్రీ బద్దం లాల్ రెడ్డి (కార్వాన్):- మాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎస్. నర్సింహారెడ్డి:- సార్, మంత్రిగారి ముందే 8 శాతం కమీషన్ తీసుకొంటున్నట్లు ఒప్పుకొన్నారు.

## నెల్లూరు జిల్లాలో కండలేరు రిజర్వాయరు

15—

*3599-(ఎఫ్)- సర్వశ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి, ఎంసురాజన్ (సత్యవేడు):- పెద్దతరహా, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లాలో, కండలేరు రిజర్వాయరు నుండి ఆయకట్టు భూములకు పంటకాలువలద్వారా నీటినందించుటకు అంచనావ్యయమెంత; ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో విడుదలచేసిన లేక మంజూరుచేసిన మొత్తమెంత;

(ఆ) ఎప్పటిల్లోగా పూర్తి ఆయకట్టుకు నీరందించగలరు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- (అ) నెల్లూరు జిల్లాలోని కండలేరు రిజర్వాయరు,

కండలేరు - పూండి పంపిణీ కాలువల క్రింద అంచనా వ్యయం సుమారు రూ. 230 కోట్లు. 5వ బ్రాంచి కాలువ క్రింద నెల్లూరు జిల్లాలో జరుగుతున్న పనులకు రూ. 23 లక్షల మొబత్తాన్ని విడుదల చేయడమయింది.

(ఆ) సాధ్యమైనంత త్వరగా మొత్తం ఆయకట్టుకు సాగునీటి సామర్ధ్యాన్ని కల్పించడానికి కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, కండలేరు- పూండీ పంపిణీ కాలువలకు నిధులు విడుదల చేసామని, పనులు జరుగుతాయని చెప్తున్నారు. అయితే ఈ కాలువల పనులను నిర్ణీత టైమ్‌లో పూర్తి చేయించి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని ఆయకట్టుదార్లకు నీరు అందించేందుకు అవసరమైన నిధులను పూర్తిగా అందచేస్తారా? రెండవది, కాలువల మరమ్మతులకుగాని, కాలువలను త్రవ్వకోవడంలోగాని రైతులను కూడ అందులో ఇన్‌వాల్వ్ చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? అదే విధంగా స్వర్ణముఖి నదియొక్క

సర్ప్లస్ వాటర్‌ను తెలుగు గంగ వాటర్‌తో సమన్వయం చేసి, ఆయకట్టుదార్లకు నీరు అందించే అవకాశం ఉందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- గౌరవ సభ్యులకు తెలుసు. హెడ్ వర్క్స్ మీద మనం కాన్సన్‌ట్రేషన్ చేసి కాలువలు పూర్తి చేసాం. అదే విధంగా, కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో డిస్ట్రిబ్యూటరీస్‌కి నిధులు విడుదల చేయడం జరుగుతున్నది. వాటిలో మేయిన్ కాలువలు త్రవ్వుకోవడానికి ప్రభుత్వపరంగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం. రామచంద్రారెడ్డిగారు అడిగినటువంటి స్వర్ణముఖి జలాలను ఏ రకంగా వాడుకోవాలనే దానిని పరిశీలన చేయమని ప్రభుత్వపరంగా ఆదేశాలిచ్చాం. తప్పనిసరిగా ఎక్కువ ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యం.

## గిరిజన వసతిగృహాలలో వార్డెన్ల నియామకములో ప్రత్యేకింపు నియమము

16—

***3790**-సర్వశ్రీ నిమ్మాక జయరాజు (నాగూర్), ఆర్.పి. భంజదేవ్ (సాలూర్) గిరిజన సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరం జిల్లాలో గిరిజన వసతి గృహాలలోను, ఆశ్రమ పాఠశాలలోను వార్డెన్లుగా పనిచేయుచున్న గిరిజనులెందరు;

(ఆ) సదరు వసతిగృహాలు మరియు పాఠశాలలో గిరిజనేతరుల వేకమంది వార్డెన్లుగా కొనసాగుచున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆ వసతిగృహాలు మరియు పాఠశాలలలో వార్డెన్ల నియామకం జరుగునపుడు ప్రత్యేకింపు నియమాన్ని పాటిస్తున్నారా;

(ఈ) లేనిచో, వార్డెన్ల నియామకములో ప్రత్యేకింపు నియమాన్ని ఉల్లంఘించిన సంబంధిత అధికారులపై తీసుకున్న చర్యయేమి?

*గిరిజన సంక్షేమ శాఖమంత్రి (శ్రీ జి. నగేష్)*:- (అ) విజయనగరంజిల్లాలో 22 గిరిజన సంక్షేమ హాస్టళ్ళు ఉన్నాయి. అందులో నలుగురు గిరిజనులు వార్డెన్లు/మ్యాట్రన్లుగా పని చేస్తున్నారు (2+2) మొత్తం 38 ఆశ్రమ పాఠశాలల్లో 36 మంది గిరిజనులు వార్డెన్లు/ మ్యాట్రన్లు/డిప్యూటీ వార్డన్లుగా పనిచేస్తున్నారు.

(ఆ) లేదండి.

(ఇ) రిజర్వేషను నియమాన్ని పాటించడం జరుగుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఆర్.పి. భంజ్‌దేవ్:- అధ్యక్షా, 22 గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో నలుగురు గిరిజనులు వార్డెన్లుగా పనిచేస్తున్నారని మంత్రిగారు సమాధానం చెప్పారు. అయితే అక్కడ రిజర్వేషన్ పాటిస్తున్నారా? రోస్టర్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారా? లేదా? పాటిస్తే రిజర్వేషన్‌వారిగా అక్కడ గిరిజనులు వార్డెన్లుగా ఉన్నారా? అదే విధంగా ఆశ్రమ పాఠశాలల్లో గిరిజనులను వార్డెన్లుగా నియమించాలి అనే నిబంధన ఏమైనా ఉన్నదా? ఉంటే అది ఎప్పటినుండి అమల్లో ఉన్నది?

శ్రీ జి. నగేష్:- అధ్యక్షా, విజయనగరం జిల్లాలో 22 వసతి గృహాలకు గాను నలుగురు గిరిజనులు పనిచేస్తున్నారు. రోస్టర్ ప్రకారం మామూలుగా ... గిరిజనులు ఎక్స్‌ట్రా పనిచేస్తున్నారు. జి.ఓ.ఎమ్.ఎస్.నంబర్ ... తేదీ 26-10-91 ప్రకారం ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లు, డిప్యూటీ వార్డెన్లుగా గిరిజనులనే నియమించాలనే నిబంధన ఉన్నది.

**FERTILISER FACTORY AT VISAKHAPATNAM**

17—

***2281-Q.-Sri K.R. Sures Reddy (Balkonda):**- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact hat the State Government have permitted a private company R.P.G. Enterprises to set up a Fertiliser Factory near Visakhapatnam;

(b) if so, the extent of the land acquired, the participation of the State Government if any in the share capital and the terms and conditions on which the permission was granted to the said Factory;

(c) what is the necessity to permit the Factory when there are already two fertiliser plants at Kakinada; and

(d) the time by which the Factory is likely to start functioning?

**Minister for Major Industries (Sri Basheeruddin Babu Khan):**- (a) Yes, Sir.

(b) Land required 500 acres, alloted through A.P.I.I.C. Ltd. State Government has no share in the project. Specific conditions does not arise.

(c) At present no industrial licence/permission is required to start fertiliser unit.

(d) The unit is yet to do its financial closure. A firm data of commencement of production can be given only after financial closure is completed.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఈ రాష్ట్రంలో ఎరువులకొరత అనేది ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నాం. Sir, the Government have to view this point seriously. Sir the Hon'ble Minister in his reply for the question- had stated "Yes Sir". Therefore my question to the Hon'ble Minister would be what was the estimated cost of the said unit, and what was the capacity with reference to production?

Sir, today because of the present Government's wavering policis most of the big units are shifting out of the State. I, think, now with a view to control this tendency, it was clearly stated by the Minister himslef and was also mentioned in the Governor's Address that efforts might be made to see that bigger industries might be attracted to establish their units in this State. Sir, APIIC had done land procurement for this unit. Now, I would like to ask through you, the Minister that what was the extent of land that was required by this unit and what were the rates fixed by APIIC? Because, today APIIC, which is supposed to act as Industrial Infrastructure Corporation has changed its way and looks more like handling real estate business. They are not really encouraging the industry. Finally Sir, for this unit to come up, the Minister had stated that financial closure has not yet been completed by the Company. I would like to ask what are the reasons for that? Is it because of the Government not coming forward with the required help or is it because the Company was unable to fulfil the conditions laid down by the Government? Sir, my last question is it also a fact that there is a proposal to shift this Company to Madras if so what the Government is doing to stop it?

**Sri Basheeruddin Babu Khan:-** Sir, the capacity of this plant is 7.00 lakh tonnes urea per annum. It has an estimated investment of Rs. 1050 crores and creates employment potential of 800. The party that bad come up to establish this plant is Sri R.P. Goenka, a well known industrialist. So, there is no question of going back. Land measuring nearly 500 acres, which has been already acquired, was handed over to him in the month of December. Sir, he has to still tie up certain things. Because large investment was involved. So, he has to try for financial tie ups either in this country or with institutions abroad. Apart from this fact, there is also an impression gaining ground, and it was described by the Hon'ble Member that sufficient number of industries are not being established and existing ones are likely to go away. Sir, I would like to say that the

impression is totally wrong and baseless. In fact, apart from Mr. R.P. Goenka's plant, three more fertiliser plants are going to be established in the same area, in addition to expansion work that is being carried out to Nagarjuna Fertilisers Plant. Four more proposal have also been received for setting-up fertiliser plants in the same area. If the Hon'ble Member needs, I can give him detailed information pertaining to this. DCM Sri Ram have come up to establish another plant at Visakhapatnam, with 182 crores investment. Richman Fertilisers Ltd., have come up with a proposal to establish a factory at Kakinada with Rs. 132 crores investment and H.C. Hydro Carbon Ltd., at Sitavidu in Chittoor Dist., at a cost of Rs. 12,250 crores. Zindal Seamlines have a proposal to establish a fertiliser factory at Visakhapatnam, with an investment of Rs. 1050 crores. So, it is clear that the Government is making every effort to attract these people to come over to this State. If not only this Company, many more Companies are ready to establish their plants in this State. Sir, even we are going out of the way to provide every infrastructure to these plants. We have provided land in the industrial area of Parawada and not only this, we have already acquired more than 500 acres of land through APIIC. Every facility is being provided to atract industry and every effort is being made to see that they will flourish in this State. If the industry wants power, water or whatever facility it may be, it was being provided on a priority basis. We are providing every facility and in fact the Chief Minister also laid a foundation stone in the month of October.

## ROAD WIDENING IN OLD CITY

18—

***3598-(J)-Q.- Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):-** Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that road widening work was stopped in old city due to lack of funds in Municipal Corporation of Hyderabad and Q.Q.S.U.D.A.;

(b) whether it is also a fact that both the institutions are not in a position to do any developmental work; and

(c) if so, the steps taken to improve the financial position of Municipal Corporation of Hyderabad and Q.Q.S.U.D.A.?

**Minister for Municipal Administration (Sri B. Satyanarayana Murthy):-** (a) No Sir.

(b) No Sir.

(c) Does not arise.

10.10 ఉ. శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, జవాబులు 'నో' 'నో' 'డజ్ నాట్ ఎరైజ్' అన్నారు. రోడ్డు వైడెనింగు 1986లో స్టార్ట్ అయింది. ఉదాహరణకి మదీనా బిల్డింగు నుంచి చార్మినార్ క్రాస్ రోడ్డు వరకూ 1986లో పని ప్రారంభం అయింది. అది శాలిబండవరకూ పోలేదు. రోడ్డు వైడెనింగు స్టాప్ అయింది. ఫండ్సు లేవని చెబుతున్నారు. కాని కులీకుతుబ్ షాకి ఫండ్సు యిస్తున్నారు. వారికి 1994-95లో, 1995-96లో 1996-97లో సంవత్సరానికి ఎన్ని నిధులు యిస్తున్నారో చెప్పండి. కులీకుతుబ్ షా అథారిటీ ద్వారా రోడ్డు వైడెనింగు అవుతుంది. వర్క్సు హెల్డ్ అప్ అయినాయి, కాని మంత్రిగారు 'నో' అంటున్నారు గత 4 సంవత్సరాలనుంచి కులీకుతుబ్ షా డెవలప్ మెంట్ అథారిటీ కాంట్రాక్టర్లకు రూ. 7 కోట్ల వరకూ బకాయిలున్నాయి. 6 నెలల క్రితం 1 కోటి యిస్తామని ముఖ్యమంత్రి గారన్నారు. కాని రాలేదు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, అది వాస్తవంకాదు. కులీకుతుబ్ షా డెవలప్ మెంట్ అథారిటీ ద్వారా 19 రోడ్సు తీసుకున్నాం. ఆ 19లో 5 రోడ్సు కంప్లీట్ అయ్యాయి. ఇవికాక 1995-96లో రూ. 4 కోట్ల 76 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. 1996-97లో ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి ఈ 4 కోట్లకు అదనంగా ఒక కోటి యిచ్చారు. డబీర్ పురా - ఫలక్ నుమా రోడ్డు వైడెనింగుకు రూ. కోటి 14 లక్షలు ఖర్చు పెట్టాము. కులీకుతుబ్ షా అథారిటీద్వారా రూ. 3 కోట్ల 88 లక్షలు 5 రోడ్లకు ఖర్చు అయినాయి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- డబ్బులు లేవండి. ఎడ్మినిస్ట్రేటర్ లేడు. ఎట్లా అండీ?

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ఈ సంవత్సరం రూ. 5 కోట్లు ఖర్చు అయింది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- రూ. 7.50 కోట్లు ఎలాట్ మెంటు చేశారుగానీ డబ్బులు లేవండీ.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారిని జవాబు చెప్పనివ్వండి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి 1994 నుంచి 1996 వరకూ ఎంత యిచ్చారో చెప్పండి. అక్కడ ఎడ్మినిస్ట్రేటర్ లేరు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- 1994-95లో రూ. 3.75 కోట్లు

యిచ్చాం. 1995-96లో రూ. 4.76 కోట్లు యిచ్చాం. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయినాక దానిని రూ. 5 కోట్లకు పెంచారు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మదీనాకు, చార్మినార్‌కు వచ్చి చూడండి. రోడ్ల పరిస్థితి ఎట్లా వుందో చూడండి.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ఏ సంవత్సరం ఎంత యిచ్చారో చెప్పమంటున్నారు. 1994-95లో రూ. 3.75 కోట్లు యిచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రత్యేకంగా 15 సార్లు ఓల్డ్ సిటీని సందర్శించారు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- అవునండీ, 15 సార్లు కాదు 23 సార్లు వచ్చారు. మంచి పేరు వచ్చింది. ఇంతకుముందు ఏ ముఖ్యమంత్రి రాలేదు. కాని డబ్బులు లేవు.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- 1995-96లో రూ. 4.76 కోట్లు ఖర్చు పెట్టాం. 1996-97లో రూ. 5 కోట్లు యివ్వడం జరిగింది. రూ. 3.5 కోట్లు ఖర్చు పెట్టాం. ఒక కోటి 42 లక్షల రూపాయల పనులు అవుతున్నాయి.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- నేను అడిగినదానికి జవాబు రాలేదు. ఎన్.టి. రామారావుగారి హయాములో, కాంగ్రెసు హయాములో రూ. 4.40 లక్షలు వుండేది. దానిని తర్వాత ఎన్.టి. రామారావుగారు రూ. 7.50 కోట్లు చేశారు. ఇప్పటివరకూ ఒక కోటి యిచ్చాం, రెండు కోట్లు యిచ్చాం అంటే ఏమిటి? డబ్బులు లేక కంట్రాక్టర్లకు రూ. 7 కోట్లు బకాయి వుంది. ఎడ్మినిస్ట్రేటర్ లేడు. మీరు యిచ్చిన డబ్బు బకాయీలకే పోతోంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అమానుల్లాఖాన్ గారూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీకు తెలుసు. ముందే చెప్పాను. రూ. 12 కోట్లు డబ్బు పే చేయాలంటే డెఫిసిట్‌లో వున్నాము. అయినప్పటికీ ఓల్డ్ సిటీ గురించి శ్రద్ధ తీసుకున్నాం. డబ్బు మళ్ళీ యిమీడియెట్‌గా రిలీజ్ చేస్తాము. ఎడ్మినిస్ట్రేటర్‌ను వేస్తాము. మీ సజెషన్సు తీసుకుంటాము. రేపో ఎల్లుండో మీటింగు పెట్టి అందరినీ పిలుస్తాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- డబ్బులు లేవండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాల్‌రెడ్డి గారూ డబ్బులు కలెక్టు చేసే మార్గాలు చెప్పండి. 10 కోట్లో, 20 కోట్లో పెడదాము. రెండు తీసుకోవాలి.

## ప్రజా ఆరోగ్య కేంద్రాల స్థాపన

19—

*3279- శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రతి ముప్పయివేలమంది జనాభాకు ఒక ప్రజాఆరోగ్య కేంద్రాన్ని స్థాపించాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, రాష్ట్రంలో స్థాపించనున్న అట్టి పి.హెచ్.సి.ల సంఖ్య ఎంత?

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రి (డా. ఎన్. జనార్థన్ రెడ్డి):- (అ) 1983, జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం, మైదాన ప్రాంతాలలో 30,000 జనాభాకు, గిరిజన ప్రాంతాలు, కొండప్రాంతాలలో 20,000 జనాభాకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చొప్పున నెలకొల్పాలనీ ఉద్దేశించడమైనది.

(ఆ) 1683

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- స్పీకర్ సార్, మంత్రిగారి సమాధానం ప్రకారం మైదాన ప్రాంతాలలో 30 వేల జనాభాకు, గిరిజనప్రాంతాలలో 20 వేల జనాభాకు ఒక పి.హెచ్.సి.ని నెలకొల్పుతారని, రాష్ట్రంలో 1683 ప్రజారోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తారని చెప్పారు. అయితే ఆంధ్రరాష్ట్రంలో మన జనాభాకు అనుగుణంగా యింకా మీరు ఎన్ని పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయువలసివుంది? ముఖ్యంగా కోస్తా తీరప్రాంతంలో, మత్స్యకారులు నివసించే ప్రాంతాలలో పి.హెచ్.సి.లు లేవు. వాటిని నెలకొల్పే అవకాశం వుందా? ఉన్నా వాటిల్లో మందులు కొరత, డాక్టర్ల కొరత తీవ్రంగా వుంది. వీటిపై తగు చర్యలు తీసుకుంటారా?

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో 1335 పి.హెచ్.సి.లు, 176 కమ్యూనిటీ హెల్త్ సెంటర్సు పని చేస్తున్నాయి. ఇవి మొత్తం 1511 వున్నాయి. అయితే షార్ట్‌ఫాల్ 172 వున్నాయి. దీనికోసం 9వ ప్లానులో 300 ప్రైమరీ హెల్తు సెంటర్సు రావడానికి ప్రపోజల్సు పంపించాము. ఇప్పుడు గౌరవ సభ్యుడు డాక్టర్సు కొరత వుందంటున్నారు. 401 మంది డాక్టర్లను ఈ మధ్యనే శాంక్షను చేశాము. రిక్రూట్‌మెంట్ అయినాక ఆసుపత్రులకు ఆ డాక్టర్లను పంపించడం జరుగుతుంది. రూరల్ ఏరియాస్‌లో మత్స్యకారులు నివసించే ప్రాంతాలలో జనసాంద్రతను బట్టి పి.హెచ్.సి.లు ఏర్పాటు చేస్తాము.

## ఆటోనగర్ కబేళానుండి విషవాయువులు వెలువడుట

20—

*3562- సర్వశ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి (మలక్ పేట), సి. కృష్ణయాదవ్ (హిమాయత్ నగర్), జి. విజయరామారావు (గజ్వేల్), కె. సదాశివారెడ్డి (సంగారెడ్డి), ఎ. రెహమాన్ (విశాఖపట్నం):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఆటోనగర్ వద్ద హైదరాబాద్ పురపాలక సంస్థవారు వేస్తున్న మాపీలుతో కూడిన చెత్తనుండి, కబేళానుండి వెలువడుతున్న విషవాయువులవల్ల లక్షలాది మంది ప్రజలు బాధపడుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో తీసుకొంటున్న చర్యేమి?

మునిసిపల్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ బి. సత్యనారాయణమూర్తి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

10.20 ఉ. శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ మంత్రిగారిని అధికారులు పూర్తిగా తప్పదోవ పట్టించినట్లు వున్నారు. తమరు న్యూస్ పేపర్లు ఒకసారి గమనిస్తే 'శివార్ల నెత్తిన నగరం చెత్త' 'పాలిటెక్నిక్ కాలేజి ఎత్తివేత' 'అధికారులపై విరుచుకు పడ్డ వనస్థలి వాసులు' అని వస్తున్నది. ఈ సందర్భంలో ఆటోనగర్ చెత్తమీద చాలాసార్లు చెప్పాను. వందలాది కాలనీలు వున్న పరిసర ప్రాంతాలలో చెత్త వేయడంవలన ఆ కాలనీవాసులు వేలాది మంది ఇండ్లు ఖాళీ చేస్తున్న పరిస్థితి అక్కడ వుంది. ఈ విషయం మునిసిపల్ అధికారుల దృష్టికి కూడా చాలాసార్లు తెచ్చాను. ఈ విషయం సుజాతారావుగారు కమీషనర్ గా వున్నప్పుడు వారిదృష్టికి కూడా తీసుకొని వెళ్ళడం జరిగితే, తప్పకుండా అక్కడి నుండి షిఫ్ట్ చేస్తామని హామీ ఇచ్చారు. మరి ఈ రోజు ఏమీ లేనే లేదు. జరగనే లేదు అని తప్పుడు సమాధానం ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, రంగారెడ్డిగారు చెప్పినట్లుగా, వాస్తవంగా అక్కడ చెత్తవేయడం జరిగింది. ఈ చెత్తచెదారం, శానిటేరి వేస్ట్ మెటీరియల్ వేయడంవలన పొల్యూషన్ ఏర్పడుతోందని అన్నారు. దీనికోసం ప్రత్యేకంగా మునిసిపల్ కార్పోరేషన్ 25 కోట్ల రూపాయల ఖర్చుతో మోడరన్ ఎపిటైట్ ప్రాజెక్టును తయారు చేస్తున్నది. అప్పుడు రవీంద్రనగర్ వద్దనుండి

గార్బేజ్ లిఫ్ చేయడం జరుగుతుంది. అప్పటివరకూ తప్పదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అగ్రికల్చర్ మంత్రిత్వ శాఖనుండి 11 కోట్లు, సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖనుండి రెండు కోట్ల 70 లక్షలు, ఎ.పి. స్టేట్ మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ 5 కోట్ల 70 లక్షలు ఇదికాక మోడరనైజేషన్ ఆఫ్ కార్పొరేషన్ గురించి వ్యవసాయ మంత్రిత్వ శాఖ 3 కోట్లు, ఎ.పి. మీట్ అండ్ పౌల్ట్రీ కార్పొరేషన్ 50 లక్షలు మొత్తం 25 కోట్లతో ఈ ప్రాజెక్టుకు టెండర్స్ ఫైనలైజ్ అయినాయి. ఇది ఎప్పుడయితే ప్రారంభమవుతుందో అప్పుడే రవీంద్రనగర్ సమస్య పరిష్కారం కావడానకి అవకాశం ఉంటుంది.

## జీరో అవర్

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ టేకప్ చేద్దాం.

శ్రీ కె. బాపిరాజు:- స్పీకర్ సార్, తమద్వారా మనవి చేసేది ఏమిటంటే, ద్వాపరయుగంలో రైతు అంటే ఋషితో సమానం అన్నారు. ఈనాడు కలియుగంలో కూడా రైతు అంటే ఋషితో సమానం అని నమ్ముతున్నాం. ఈనాడు శాసనసభలో నూటికి 90 శాతం శాసనసభ్యులం రైతు బిడ్డలమే ఉన్నా, వారికి తగిన న్యాయం చేయలేకపోతున్నాము. ఈనాడు కోస్టల్ లైన్ ప్రాన్ కల్చర్ విషయంగానీ, కొల్లేటి ప్రాంతంలో చేపల చెరువుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తరువులతో రైతు అయోమయ పరిస్థితిలో వున్నారు. ప్రత్యేకించి ఇది తమద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే దానికి వారు కొంత వివరణ ఇస్తే వారి ఆందోళన... ఆందోళనే కాదు ఆవేదన చెందుతూ దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. కోస్తా ప్రాంతంలో కోస్టల్ లైన్ ఉందని గర్వంగా చెప్పుకొని, అది అంతా వాడుకోలేక పోయామని ఇదే శాసనసభలో అంటే వినేవాడిని. తమరు కూడా విని వుండవచ్చు. కోస్టల్ లైన్ పెద్ద ఆస్తి అనే భావంతో ఎంతోకాలంగా నెగ్లెక్ట్ చేసినదానికి బాధపడుతూ, రీలోకేట్ చేసి వందల కోట్ల రూపాయలు బ్యాంక్ లోన్ ఇప్పించి, హ్యాచరీస్ తెచ్చి కల్చర్ అభివృద్ధిచేసి వేలాది కోట్ల రూపాయలు ఫారిన్ ఎక్స్చేంజి రప్పించుకొని ఆ విషయాన్ని అక్కడ ఢిల్లీలోనూ, ఇక్కడ పత్రికలలోనూ గర్వంగా చెప్పుకొనే విషయానికి, ఈరోజు బ్రతకని బిడ్డ బారెడన్నట్లు ఇంత త్వరలో ఈ దుస్థితి వస్తుందని ఊహించలేదు. అభివృద్ధి జరుగుతుందని రైతులు ఏటిగట్టువ చెత్త చెదారం బాగుచేసుకోడానికి ముందుకువచ్చిన పరిస్థితి. ఇంత అభివృద్ధి చెందారని గర్వించే సమయంలో - ప్రత్యేకంగా కొల్లేటి ప్రాంతంలో చెరువుల విషయంలో కూడా ఒకమాట చెప్పాలి. గతంలో, ఇప్పుడు కూడా సెంచరీస్ నుండి రెండవ పంట ఊడ్చినా కూడా, దీనిని ఒక సొసైటీగా చేస్తే బాగుంటుందనే

ఉద్దేశ్యంతో శ్రీ సి.ఎస్. శాస్త్రిగారు కలక్టరుగా వుండగా, సొసైటీ మెంబర్స్‌గా వుంటే లోన్ ఇస్తామని చెప్పి కోపరేటివ్ సెక్టారులో లోన్ ఇప్పించి, తగిన ఆదాయం లేకుంటే, వెంగళరావుగారు చీఫ్ మినిష్టరుగా వుండగా ఆ ప్రాంతాన్ని ప్రత్యేకంగా విజిట్‌చేసి రైతులను చైతన్యవంతులను చేసి, కలక్టరు సంతానం ద్వారా కొత్తస్ఫూర్తిని ఇచ్చి ఆ ప్రాంతంలో వాళ్ళకు చేపల చెరువులు త్రవ్వడానికి కన్వర్ట్‌చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చి

(బెల్)

అధ్యక్షా, చాలా ఆవేదనతో చెబుతున్నాను, కొంచెం సమయం ఇవ్వండి. చెరువులు త్రవ్వడానికి నిర్లక్ష్యం చేసిన రైతులతో సాక్షాత్తూ కలక్టర్ సంతానంగారే, మీమేలుకోరి ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకొంటే మీరు ఎందుకు చెరువులు త్రవవ్వడంలేదు అని అడిగి, ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు ద్వారా సుమారు 5 వేలు రిజిస్ట్రేషన్ విలువ ఉంటే దానికి రెట్టింపు అంటే 10 వేలు లోన్ ఇచ్చేట్లుగా ఎక్స్‌ట్రార్డినరీ స్టెప్స్ తీసుకొని బ్యాంక్ లోన్లు ఇప్పించారు.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇవ్వండి. జీరో అవర్లో కేవలం మెన్షన్ మాత్రమే చేయాలి.

శ్రీ కె. బాపిరాజు:- నోటీసు అక్కరలేదు అధ్యక్షా, మా ఆవేదనను మీకు కూడా చెబుతున్నాము. దయచేసి మీద్వారా సమాజానికి కూడా చెప్పనివ్వండి. పదివేల రూపాయలతో చేపల చెరువు త్రవ్వితే అది గొప్ప సంపదగా చెప్పుకున్నాము. అటువంటిది గట్లు తీసివేయమని కలక్టరుకు, ఎస్.పి.కి సుప్రీంకోర్టునుండి ఆర్డరు వచ్చింది అనేమాట వచ్చింది కాబట్టి ఏప్రిల్ 15వ తేదిలోపల డిస్‌మ్యాంటిల్ చేయకపోతే ఏసమయంలో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. చేపల చెరువులు త్రవ్వుకోమని మనమే రైతులను ఎంకరేజ్ చేశాము కాబట్టి గవర్నమెంట్ రియాక్ట్ కావాలని కోరుతున్నాను. విదేశాలు కూడా ఎగుమతి చేయాలని అనుకొన్నవాళ్ళం కాబట్టి ముఖ్యమంత్రిగారు వారికి తగు న్యాయం చేయించాలని కోరుతున్నాను. దయచేసి ఏదో మార్గం, సుప్రీంకోర్టుకు వెళతారో, ఏమి చేస్తారో, నాకు విశ్వాసం ఉంది. I request the Hon'ble Chief Minister to reaction behalf of ryots. My request is, let him react on this. అని తమద్వారా మనవి చేస్తున్నాను. Let him give a solution to ryots.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కోర్టు విషయం చెప్పారు కాబట్టి నాకు కూడా కొంత సమాచారం ఉంది. ఒకసారి అందరినీ పిలిపించి మాట్లాడి తప్పకుండా రైతుల రిస్క్యూకు వస్తాను.

శ్రీ వంగా సత్యనారాయణ:- అధ్యక్షా మహాశయా, ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను. ఉభయ గోదావరి జిల్లాల్లో, కృష్ణా గోదావరి బేసిన్‌లో రాష్ట్రానికి చాలానష్టం రాబోతోంది. ముఖ్యంగా మొన్న బ్లో అవుట్ వచ్చినప్పుడు మేము ఢిల్లీ వెళ్ళినప్పుడు సీతమ్‌శర్మగారు వాగ్దానం చేశారు. రీజనల్ ఆఫీసు రాజమండ్రిలో పెడతామని వాగ్దానం చేసి ఇప్పుడు నిరాకరించారు. రెండవది కైకలూరు వద్ద సముద్రగర్భంలో బ్రహ్మాండమయిన ఆయిల్ పడింది. 80 చదరపు మీటర్ల లోతువున్న ఈ ఇసుకబెల్ట్‌లో గ్యాస్ ఉంది. ఇతర దేశాలలో కంటే కూడా ఎక్కువ గ్యాస్ పడడానికి అవకాశం ఉందని టెక్నికల్ రిపోర్టు వచ్చింది.

10.30 ఉ. ఆగ్యాస్‌ను కాని, ఆయిల్‌నుకాని వెలికి తీయుడానికి ఒ.ఎన్.జి.సి. రీజినల్ ఆఫీసును రాజమండ్రిలో పెట్టడానికి మద్రాసువారు ఆమోదించడం లేదు. ఎందుచేతనంటే ఒ.ఎన్.జి.సి. వారు మద్రాసు వారికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. కాని కావేరి బేసిన్‌లో కంటే కె.జి. బేసిన్‌లో ఆయిల్ రిజర్వ్సు 10 రెట్లు ఎక్కువ ఉన్నాయని రిపోర్టులున్నాయి. ఈ విషయంలో మనం స్పందించవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు యునైటెడ్ ఫ్రంట్ స్టీరింగ్ కమిటీ కన్‌వీనర్‌గా కూడా ఉన్నారు. వారు రాజమండ్రిలో రీజనల్ ఆఫీసు ప్రారంభించడానికి వాగ్దానంచేసి, ఇప్పుడు అందుకు నిరాకరించడమేకాకుండా మన కె.జి. బేసిన్‌లో లభ్యమయ్యే ఆయిల్, గ్యాస్ రిజర్వ్‌ల గురించి రాంగ్ రిపోర్టులనిచ్చి వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారు. వాస్తవమైన రిపోర్టులను వారు పరిగణించేలా చూడాలి. మద్రాసులో ఉన్న ఆఫీసును కదపమని అనడంలేదు. ఇంకొక రీజనల్ ఆఫీసును రాజమండ్రిలో పెట్టవలసిన అవసరం ఉంది. అందువల్ల ఎక్కువ ఆయిల్, గ్యాస్ రావడానికి అవకాశం ఉంది. తద్వారా ఇండస్ట్రీస్ పెంచుకోవడానికి అవకాశం ఉంది.

ఈ సందర్భంగా ఇంకొక విషయాన్ని కూడా తమకు మనవి చేయుదలచాము. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో రోడ్ల అభివృద్ధి కోసమని రూ. 30.00 కోట్లు ఇస్తామని ఒ.ఎన్.జి.సి., సెంట్రల్ గవర్నమెంటు వాగ్దానంచేసి, దానిని నిలబెట్టుకోవడంలేదు. అక్కడ హెవీ వెహికిల్స్ తిరగడంవల్ల రోడ్లన్నీ బాగా పాడయిపోయాయి. అందుచేత వారు ఇస్తామన్న రూ. 30.00 కోట్లు ఇవ్వాలి, రాజమండ్రిలో ఒ.ఎన్.జి.సి. రీజినల్ ఆఫీసుపెట్టాలి. ఇంక ఆయిల్, గ్యాస్ డిపాజిట్లగురించి రాంగ్ రిపోర్ట్సు సెంట్రల్ గవర్నమెంటుకు వెళ్ళాయి. ఏది ఏమైనా సెంట్రల్ గవర్నమెంటుపై ఈ విషయమై ఒత్తిడి తీసుకువచ్చి సాధించేందుకు ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి కృషి చేస్తారని ఆశిస్తున్నాను. వారు ఇప్పటికే దీనిగురించి మాట్లాడి ఉంటారని అనుకుంటాను. మన అసెంబ్లీ

ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసి దీనిని సాధించడానికి మన ముఖ్యమంత్రిగారు కృషి చేయాలని, వారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-ఒ.ఎన్.జి.సి. రీజినల్ ఆఫీసు రాజమండ్రిలో పెట్టాలని ఇటీవలనే నేను సెంట్రల్ మినిస్టర్ బాలుగారితో మాట్లాడడం జరిగింది. వారు రీజినల్ ఆఫీసు రాజమండ్రిలో పెట్టాలంటే స్టాఫ్‌ను పెట్టాలి, మాకు చాలా సమస్యలున్నాయి, ఇక్కడ ఒకచోట ఆఫీసు పెడితే ఇంకొక చోట కూడా పెట్టాలి, కాంపిటీషన్ వస్తుంది కాబట్టి ఇప్పుడు ఉంటే ఆఫీసును అప్‌గ్రేడ్ చేసి ఇంకా ఎక్కువ పవర్స్‌ను ఇస్తామని చెప్పడం జరిగింది. నేను దానికి ఒప్పుకోకుండా మళ్ళీ ఆలోచించమని చెప్పడం జరిగింది. అది అప్‌గ్రేడేషన్ అయితే రీజినల్ ఆఫీసు రావడానికి అవకాశం ఉంటుంది.

రోడ్లకు రూ. 30.00 కోట్లు ఇచ్చే విషయం గురించి చెప్పారు. నేను ఎప్పటినుంచో పోరాడుతున్నాను, రోడ్లకు రూ. 30.00 కోట్లు ఇవ్వమని. ఒకసారి రూ. 10.00 కోట్లు ఇస్తామని ఒప్పుకున్నారు, మళ్ళీ వెనుకకు పోయారు. నిన్న వారు మా ఆఫీసుకు రావడం జరిగింది, నేను గట్టిగా చెప్పాను రోడ్ల కోసం డబ్బులు ఇవ్వమని 2, 3 రోజులలో డెసిషన్ తెలియచేస్తామని చెప్పడం జరిగింది.

మీరు చెబుతుంటే మాకు టెంప్టేషన్ వస్తోంది. మొత్తం భారత దేశానికి కావలసిన ఆయిల్ ఇక్కడే ఉందా అన్నట్లుగా ఉంది: మీరు చెప్పింది వింటే మనమే ఒక ఆయిల్ కార్పొరేషన్‌ను పెట్టుకుని మనమే ఎక్స్‌ప్లాయిట్ చేయాలనే ఆలోచన వస్తోంది. కాని మీరు చెప్పినంతగా లేదు ఇక్కడ. ఏది ఏమైనప్పటికీ క్లియర్‌గా వారికి చెప్పడం .జరిగింది. ఏఏ స్టేట్స్‌లో ఎంతెంత ఇన్‌వెస్ట్‌మెంట్స్ పెట్టారో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే విధంగా పెట్టమని డిమాండ్ చేశాము. ఆ విధంగా చేయడం జరుగుతుందని మీకు మనవి చేసుకుంటున్నాము.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- నల్గొండ జిల్లాలో వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరా ప్రభుత్వం ప్రకటించిన విధంగా 9 గంటలు రావడంలేదు. మా జిల్లాలో సుమారు 1.60 లక్షల వ్యవసాయ కనెక్షన్లున్నాయి. 4 లక్షల ఎకరాల పంటపొలాల్లో నాట్లు పెట్టడం జరిగింది. విద్యుత్ సరఫరా 9 గంటలపాటు రాకపోవడంవల్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్స్ ఇవ్వకపోవడంవల్ల అక్కడ రైతాంగం పెద్దెత్తున ఆందోళన చేస్తున్నారు.

ఇది 1.60 లక్షల మంది రైతులకు సంబంధించిన సమస్య. నల్గొండ జిల్లాలో రాస్తారోకోలూ, బంద్‌లూ జరుగుతున్నాయి. ఒక సబ్ స్టేషనులో 10, 15 సార్లు ఇంటరప్షన్స్ వచ్చి, విద్యుత్ సక్రమంగా సరఫరాకాక రైతాంగం మోటార్ల

వద్దనే పగలూ, రాత్రి ఉండాల్సి వస్తోంది. 5, 6 గంటలపాటు మాత్రమే సరఫరా వస్తోంది. గత 4, 5 రోజులుగా నక్రేకల్‌లో రాస్తారోకోలు జరిగాయి. పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. భువనగిరిలో రాస్తారోకోలు జరిగాయి. కోదాడలో జరిగాయి. ఈ రోజు తిప్పర్తిలో జరుగుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అక్కడ రైతాంగం ఆందోళనకు దిగుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. అక్రమంగా పోలీసులు రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి. మార్చి 15 వరకూ ఇంకా అదనంగా విద్యుత్‌ను ఇస్తే బాగుంటుంది.

ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే 48 గంటలలో మారుస్తామని అన్నారు. కాని 4, 5 రోజులు పడుతోంది. ట్రాన్స్‌ఫార్మర్లను త్వరితగతిన మార్చడానికి ముఖ్య మంత్రిగారు ఒప్పుకున్నారు. ఇక్కడకు వచ్చేసరికి రైతాంగం విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించవలసి వుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ విషయంపై 304 వుంవది. అయినా కాని ఎన్.టి.పి.సి.లోనూ, కె.టి.పి.ఎస్.లోనూ 2 యూనిట్లు దెబ్బ తినడంవల్ల కొంత అసౌకర్యం జరిగిన మాట వాస్తవం. నేను అధికారులను పిలిచి చర్చించి, చర్య తీసుకుంటాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆచార్య ఎన్.జి. రంగా అగ్రికల్చర్ యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్నో అవకతవకలకు పాల్పడుతున్నారు. ఆయన అవకతవకలపైన రోజురోజుకి పత్రికలలో కోకొల్లలుగా వార్తలు వస్తున్నప్పటికీ, గవ ర్నరుగారు ఇతనిపైన చర్య తీసుకోమని సలహా ఇచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకొంటోంది. నేను వ్యవసాయశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. అతను యాక్ట్ 11 (1) అమెండ్‌మెంట్, 1991 ప్రకారం జీతం నెలకు రూ. 3,000 మాత్రమే తీసుకోవాలి కాని, రూ. 15,800/- జీతాన్ని డ్రా చేస్తున్నారు. అదే రకంగా నెలకు రూ. 2,500/- హౌజ్‌రెంట్ మాత్రమే ఉపయోగించుకోవలసి ఉండగా, బంజారా హిల్స్‌లో ఇంటికి నెలకు రూ. 10,000/- ఉపయోగించుకున్నారు. యూనివర్సిటీ డబ్బు అంతా వృధాగా ఖర్చుచేస్తున్నారు. టెండర్లు పిలిచినప్పుడు కోట్లాది రూపాయలను తారుమారుచేసి, ఎంతో అవినీతికి పాల్పడిన వ్యక్తి. ఎన్నో అక్రమాలు జరుపుతూ, ప్రభుత్వంయొక్క డబ్బును దుర్వినియోగం చేస్తున్నందువల్ల ఆ డబ్బును రికవర్ చేయడానికి ఇతనిపైన చర్య తీసుకోవాలి. ఇతనిని వెంటనే సస్పెండ్ చేయాలి.

ముఖ్యంగా ఆయన త్వరలోనే రిటైర్‌కాబోతున్నందువల్ల 300 పోస్టులను భర్తీ చేయాలని చాలా తొందరపడుతున్నారు. ఇతను ఆ 300 పోస్టులనూ

భర్తీ చేయకుండా ప్రభుత్వం ఒక ఆర్డర్‌ను పాస్ చేయాలి, ఇతనిపై ఒక సమగ్రమైన విచారణ జరిపించడానికి తగు చర్యలు తీసుకోవాలని తమద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- గౌరవ శాసనసభ్యులు తెలియజేసిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారు లేరు, వారి దృష్టికి తీసుకొచ్చి అతనిపై చర్య తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

(అంతరాయం)

10.40 ఉ. శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు ఇజ్రాయిల్ నుంచి వచ్చిన తరువాత జవాబు చెబుతామంటే ఎలా? వెంటనే తగు చర్య తీసుకోమనండి.

Mr. Speaker:- It will be looked into by the Government.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, వారు చెప్పినది నోట్ చేసుకున్నాము. మంత్రిగారు వ్చిన తరువాత వారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా జంటనగరాల్లో ఇల్లీగల్ కనస్ట్రక్షన్స్‌కి సంబంధించి వాటిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. దానికి సంబంధించి కొన్ని అవకతవకలు ఉన్నాయి. ఇంతకుముందు మున్సిపల్ శాఖామాత్యులు దీనికి సంబంధించి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి మార్చి 31వ తేది ఆఖరుతేదీగా నిర్ణయించారు. అప్పుడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ సీతారాంగారు. ఈ సమావేశమయిన 3 రోజుల తరువాత మినిస్టర్‌గారు మారారు. ఇప్పుడు సత్యనారాయణమూర్తిగారు వచ్చారు. ఇందులో చాలా అవకతవకలు ఉన్నాయి. కాబట్టి ముఖ్యమంత్రిగారి ఛాంబర్స్‌లో సమావేశం ఏర్పాటుచేసి దీనిని ఫైనలైజ్ చేస్తే బాగుంటుంది. ఈ అవకతవకలు న్యూసిటీలో తక్కువ. ఓల్డ్‌సిటీలో ఎక్కువ. కాబట్టి ముఖ్యమంత్రి ఛాంబర్స్ సమావేశం ఏర్పాటుచేయమనండి. దీనికి మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ఫిబ్రవరి నెలాఖరులో సమావేశం పెడుతున్నాము. జంటనగరాల ఎం.ఎల్.ఏ.లను సమావేశానికి పిలుస్తున్నాము. ఆ సందర్భంలో ఇవన్నీ చర్చిద్దాము.

**Sri Asaduddin Owaisi (Charminar):-** Speaker sir, this is an issue pertaining to Prakasham District. Mr. Vengaiah, Head Master, Zilla Prishad School, Danakonda is harrasing the student community and in particular muslim students. Through out the holy month of Ramazan he

has abuced the muslim students. He is asking the muslim students not to go fo. prayers during the lunch break. Further, he is also not allowing them to wear the prayer caps. The Head Master is also insisting the students belonging to muslim community to take off their beards, and he is using filthy names against the muslim students. Sir, the Head Master clearly instructed the students not to talk about the secularism.

Speaker sir, the Head Master is also charging Rs. 100/- from each student for issuing the Transfer Certificate and Memorandum of marks.

Sir, a complaint against Mr. Vengaiah was booked in the local police station but so far no action was taken against him. I with to bring to the notice of the Government that if any violence takes place there then it will be the responsibility of the Government. Hence, I request the Government to suspend him immediately and action should be taken against him.

**Mr. Speaker:-** Any thing from the Government?

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సమాచారం తెప్పించుకుని విషయం పరిశీలిస్తాము.

**శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:-** అధ్యక్షా, కొద్ది నెలల క్రితం కర్నూలులో జరిగిన టీచర్ పోస్టు నియామకాల్లో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావించడం జరిగింది. దాదాపు 450 టీచర్ పోస్టులు ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు చెందవలసినవి అగ్రకులాలకు ఇవ్వడంజరిగింది. ఈ విషయంలో బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం పూర్తిగా చోటుచేసుకున్నాయి. క్రితంసారి అసెంబ్లీ సమావేశంలో ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ ఈ విషయం చర్చించడం జరిగింది. ప్రభుత్వం స్పందించి 300 మందికి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా 150 మందికి తగు న్యాయం జరగలేదు. ఈ కక్ష కడుపులో పెట్టుకుని ప్రస్తుతం అక్కడి జిల్లాపరిషత్తు ఛైర్మన్ జి. వో. నెం. 185ను అతిక్రమించడం జరిగింది. ఈ జి.వో. ప్రకారంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లను వారి మండలంలో, వారి ప్రాంతాలలో వేయాలనే రూల్ ఉంది. అందుకు భిన్నంగా త్యాగరాజు అనే వ్యక్తిని 250 కి.మీ. దూరంగా అంటే కర్ణాటక ప్రాంతంలో బళ్ళారిలో కొక్కివచెరి గ్రామంలో వేయడం జరిగింది. కక్ష సాధింపు చర్యగా అతనిని అక్కడ వేయడం జరిగింది. దానికి నిరసనగా ఉపాధ్యాయ సంఘాలు 4 రోజులనుండి నిరాహారదీక్షకు కూర్చున్నాయి. అతను ఆమరణ నిరహారదీక్షకు కూర్చున్నాడు. నిన్న పోలీసులు బలవంతంగా ఆయనను అరెస్ట్ చేయడం జరిగింది. ఆయన ఆసుపత్రిలో ఉంటూకూడా నిరాహారదీక్ష కంటిన్యూ చేస్తున్నారు. దీనిమీద

ప్రభుత్వం స్పందించలేదు. అతనికి అపాయం జరిగితే ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది. అసలు ఇటువంటి నియామకాల్లో అవకతవకలు ఎందుకు జరిగాయి. అవినీతి ఆశ్రిత పక్షపాతము, బంధుప్రీతికి ఎందుకు తావు ఇవ్వడం జరిగింది. ఇంకా 150 మందికి అన్యాయం ఎందుకు జరిగింది. జి.వో.నెం. 165 ప్రకారంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. మహిళలు వికలాంగులు, అవివాహితులయిన మహిళలు, విధవలు మొదలగువారికి సొంత మండలాలలో నియామకం చేయాలని ఉన్నా దానిని అతిక్రమించినా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌ని ఎందుకు బర్తరఫ్ చేయలేదని డిమాండ్ చేస్తున్నాము.

(సంబంధిత పేపర్లను స్పీకర్‌గారికి పంపించారు)

**శ్రీ కె.ఇ. ప్రభాకర్:-** గౌరవసభ్యురాలు చెప్పినట్లు త్యాగరాజు ఆ వ్యక్తి 4 రోజులనుండి ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగింది. పోలీసులు వారిని ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. జి.వో. 185 ప్రకారం ఆ మండలంలో వారిని వేయవచ్చు అని ఉంది. కాని వేరే మండలాలలో వేయకూడదు అని ఎక్కడా లేదు. కలెక్టర్ తగు సమయంలో స్పందించి సెక్రటరీగారికి నోట్ పంపించారు. ఈ విషయంలో త్వరలో చర్య తీసుకొంటామని తమద్వారా సభ్యురాలికి చెబుతున్నాను.

**శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:-** జి.వో.నెం. 185 ప్రకారంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు, మహిళలు మొదలగువారికి వారి మండలాలలోనే వేయాలని ఉంది. ఒక్కసారి జి.వో.ను పరిశీలించమనండి.

**శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:-** అధ్యక్షా, మంత్రిగారు జి.వో.ను వక్రీకరించి చెప్పారు. వేయడానికి వీలు లేదని ఉంది. ఏదయినా జి.వో.లు రెండు విధాలుగా ఉంటాయా? వేయవచ్చు, వేయరాదు అని ఉంటుందా?

**మిస్టర్ స్పీకర్:-** నేటివ్ మండలంలో వేయకూడదు, వేరే మండలంలో వేయవచ్చు....

(అంతరాయం)

(addressing the Hon'ble Minister) Do you want to clarify it again?

10.50 ఉ. **శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:-** జీరో అవర్‌లో రిప్లయి లేకపోయిన జీరో అవర్‌లో ఇచ్చిన సమాధానం ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.కి భిన్నంగా ఉంటే మంత్రిగారు ఫర్‌దర్ క్లారిఫికేషన్ ఇవ్వాలి కదా.

**Mr. Speaker:-** (addressing the Hon'ble Minister) Any thing from the Government?

**శ్రీ టి. దేవేందర్‌గౌడ్:-** అధ్యక్షా, గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ అక్కడ

అన్యాయంగా, కావాలనీ, హెరాస్ చేస్తున్నారని చెప్పారు. జీ.ఓ.లో స్పెసిఫిక్‌గా నేటీవ్ మండల్స్‌లో వేయాలని ఉందని కూడా చెప్పారు. ఇంకొక మండలంలో వేయకూడదనేది లేదని వారు లేవనెత్తారు. దానిని తీసుకొని అక్కడి ఛైర్మన్ చేశారనేది కలెక్టర్‌గారు గవర్నమెంట్ దృష్టికి తేవడం జరిగింది. దీనిపైన యిమ్మీడియట్‌గా యాక్షన్ తీసుకొంటున్నామని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ విషయంలో ఇంకా అనుమానపడాల్సిన అవసరంలేదు. అక్కడి తప్పు జరిగింది అనేది వెంటనే కలెక్టర్‌గారు ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. దానిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రిగారు జవాబు ఇచ్చారు. దానిని మీరు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- అధ్యక్షా, 1981వ సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా పాలకొండలో సహకార సంఘంలో షుగర్ ఫ్యాక్టరీ మంజూరు చేయడం జరిగింది. ఆ సమయంలో రైతులనుంచి సుమారు 10 లక్షల రూపాయలు షేర్ క్యాపిటల్ ద్వారా వసూలు చేయడం జరిగింది. మరల 1987వ సంవత్సరంలో షుగర్ ఫ్యాక్టరీ సాంక్షన్ అయ్యిందని మరో 10 లక్షల రూపాయలు రైతులనుంచి వసూలు చేశారు. అయినప్పటికీ ఇంతవరకు అక్కడ షుగర్ ఫ్యాక్టరీ రాలేదు. 1994 వ సంవత్సరంలోనుంచి ప్రయివేటు సెక్టర్‌లో పాలకొండవద్ద షుగర్ ఫ్యాక్టరీ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. గతంలో రైతులనుంచి వసూలు చేసిన 20 లక్షల రూపాయాలను ఇంతవరకు తిరిగి ఇవ్వలేదు. గతంలో కూడా ఈ అంశంని ప్రస్తావించడం జరిగింది. రైతులనుంచి వసూలు చేసిన సొమ్మును వెంటనే తిరిగి ఇవ్వాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నేను నోట్ చేసుకొన్నాను. సంబంధిత శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ టి. భద్రయ్య:- అధ్యక్షా, మంత్రిగారివద్ద నుంచి సరైన సమాధానం రాలేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సంబంధిత శాఖమంత్రిగారు ప్రస్తుతం ఇక్కడలేరు. సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత శాఖమంత్రి రాగానే తెలియజేస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, ఇది మునిసిపల్ శాఖ మంత్రిగార్కి సంబంధించిన అంశం. ఈ విషయాన్ని గతంలో కూడా 304 నిబంధన క్రింద చర్చించడం జరిగింది. హామీ హామీ గానే మిగిలి పోయింది. కాగాజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ ఫ్యాక్టరీ ఏరియాలో నివసిస్తున్న దాదాపు 20 వేల మందికి మంచినీరు, విద్యుచ్ఛక్తి అందడంలేదు. కారణమేమంటే ఎసెన్షియల్ సర్వీసెస్ వారికి జీతాలు ఇవ్వకపోవడంవల్ల వారు స్ట్రయిక్ చేస్తున్నారు. గతంలో

నీరు ఆందోళనచేస్తే సిర్పూర్ పేపర్ మిల్స్ వారు అగ్రిమెంట్ ప్రకారం నీరు, కరెంటు ఇచ్చారు. గత 8 రోజులనుంచి ఈ ఎసెన్షియల్ సర్వీసెస్ వారు, సిర్పూర్ పేపర్ మిల్స్ వారు ఇచ్చే నీరు, విద్యుత్ ని బంద్ చేయడం జరిగింది. ఇక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గతంలో ప్రభుత్వ దృష్టికి కూడా తేవడం జరిగింది. కార్మికులకు జీతాలు ఇచ్చే ఆలోచన లేదని అన్నారు. వేరే ఆలోచన చేస్తామన్నారు. ఇంతవరకు ఏమీ చేయలేదు. గతంలో మునిసిపల్ శాఖమంత్రిగా పనిచేసిన శ్రీ తమ్మినేని సీతారాంగారు హామీ ఇచ్చారు. ఇక్కడ ఉన్న ప్రజలు చాలా తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. వారంతా కాలినడకన కుటుంబ సమేతంగా హైదరాబాద్ వచ్చే పరిస్థితి ఉంది. మానవత్వంతో గుర్తించి క్ సిల్క్ ఏరియా వాసులకు ఉంచినీరు, విద్యుచ్ఛక్తి ఏ విధంగానైనా సప్లయి చేయాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- గౌరవసభ్యులు నా దృష్టికి తెచ్చిన విషయాన్ని అధికారులనుంచి సమాధానం తెప్పించుకొని అవసరమైన చర్యలు తక్షణమే తీసుకొంటాను.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య (బందరు):- అధ్యక్షా, నేను మీ దృష్టికి తీసుకువచ్చే విషయం శాసనసభ హక్కులకు సంబంధించింది. జనవరి 1వ తేది నుంచి 8వ తేదీవరకు నా నియోజకవర్గంలోని రెండు మునిసిపాలిటీలలో జన్మభూమి కార్యక్రమంలోనూ, అదే విధంగా ప్రతి గ్రామంలోనూ పార్టిసిపేట్ చేసి ఉన్నాను. శ్రమదాన కార్యక్రమంలో కూడా పాల్గొన్నాను. 8వ తేదీన జన్మభూమి క్లోజింగ్ ప్రోగ్రాం ఒకటి మునిసిపల్ కమీషనర్ మచిలీపట్నం ఏర్పాటుచేసి దానికి గౌరవనీయ మంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణగార్ని ముఖ్య అతిథిగా పిలవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్:- నోటీస్ గురించి బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ ఎ. బ్రాహ్మణయ్య:- శాసనసభ్యునిగా ఉన్న నన్ను ఇన్‌వాల్వ్ చేయలేదు. గతంలో కూడా అనేక పర్యాయాలు ఇలాగే చేశారు. నేను పర్సనల్‌గా కూడా తమకు విన్నవించాను. దయచేసి శాసనసభ్యులకు ఉన్న హక్కులను కాపాడతారని,తగిన చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరేమైనా నోటీస్ ఇచ్చారా?

**Sri B. Satyanarayana Murthy:-** Speaker Sir,. .....

**Mr. Speaker:-** I will get it examined because that is a privilege motion.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, మొన్న 9వ తేదీన నా నియోజకవర్గంలోని పొన్నూరు పట్టణంలో మునిసిపల్ ఛైర్మన్, ఇన్‌ఛార్జ్ ఛైర్మన్ మరియు అధికారులు ఒక షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం జరిగింది. ఆ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడనైన నన్నుకానీ, స్థానిక పార్లమెంట్ సభ్యులైన శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగార్నిగాని ఎటువంటు ఆహ్వానం లేకుండా, మాకు తెలియపరచకుండా ఇతర ప్రజాప్రతినిధులను తీసుకువచ్చి, అలాగే మాజీ ప్రజాప్రతినిధులను తీసుకువచ్చి ప్రారంభోత్సవం చేయించారు. స్థానికంగా రాజకీయపరమైన ఉద్రిక్తత వాతావరణం సృష్టించి వీరందరూ పాల్గొన్నారు. ఒక శాసనసభ్యునిగా మా హక్కులను రక్షించాలి. గతంలో తమరు రూలింగ్ ఇచ్చారు. ప్రభుత్వంనుంచి కూడా ఒక డైరెక్షన్.....

మిస్టర్ స్పీకర్:- మీరు ఎక్స్‌ప్లెయిన్ చేయవద్దు మీరు నోటీస్ పంపించండి. Now, Tea Break for fifteen minutes.

(Then the House adjourned at 10.59 a.m. for fifteen minutes Tea Break)

11.10 ఉ.

(టీ బ్రేక్ అనంతరం సభ తిరిగి ఉదయం 11.17 నిమిషములకు సమావేశమైనది.)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు.)

## సభాకార్యక్రమం

## 1996లో తుఫాను మరియు వరదబాధితులకు బియ్యం పంపిణీలో జరిగిన అధికార దుర్వినియోగంపై క్రితంరోజు సమాధానం ఇచ్చిన 304 గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న 304 మధ్యలోనే ముగించి మీరు సభను అడ్జరన్ చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్నటి 304 అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శివప్రసాద్ గారికి సబంధించిన 304 అండీ. నిన్న అది అయిపోలేదు. ఆయన ఛాలెంజ్ చేశారు. ఎంక్వయిరీ వేసుకోమన్నారు. అది మాట్లాడుతూ వుండగానే మీరు సభను వాయిదా వేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అయిపోయిది. రూల్స్ కమిటీలో మాట్లాడారు. ఇప్పుడు రెండు 304లు వున్నాయి. అవి అరగంటలో పూర్తి

కావాలి. మొదటి 304 గ్రామ సేవకులకు సంబంధించినది. రాఘవరెడ్డిగారూ మీరు మాట్లాడండి.

(అంతరాయం)

11.20 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాంబర్సులోకి వచ్చి మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, చాంబర్సులో ఏమి మాట్లాడాలి. హౌస్ ఎడ్జెర్న్ చేయండి దయచేసి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ఒకవైపున బియ్యం వసూలుచేసి స్టోరు చేసే కార్యక్రమం పెట్టుకొన్నారు. మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ ఇష్యూ నిన్ననే అయిపోయింది.

శ్రీ నాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, నిన్న అబ్ రప్టుగా ఎడ్జెర్నిచేసి వెళ్ళిపోయారు. రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెండు గంటలకు ఎడ్జెర్ని చేస్తాను అని చెప్పాము. 2.30 గంటలు అయినది. ఇది అయిపోయిన తరువాతనే ఎడ్జెర్న్ చేశాము.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మా అభిప్రాయం వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మరల సేమ్ ఇస్యూ అవుతుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మాకు డిస్టర్బు చేయాలని లేదు. హౌస్ నడవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నేను ఎట్లా మాట్లాడాలి. వాళ్ళు మాట్లాడుతున్నారు. హౌస్ ఆర్డర్లో లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మాకు రెండు నిముషాలు అవకాశం ఇవ్వండి.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి (ఆత్మకూర్):- అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి:- అధ్యక్షా, విలేజి సర్వెంట్సు విషయం మా అందరికి ఇంటరెస్టు ఉన్నది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్నటి ఇష్యూ అయిపోయింది.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి:- అధ్యక్షా, ఒక దళితుడిని పార్టీనుంచి సస్పెండు చేయవచ్చా? ముఖ్యమంత్రిగారు మేమే అమ్మమని అంటున్నారు. ఇది ఏమి న్యాయం. ఇది ఎక్కడి న్యాయం అండీ.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, రెండు నిముషాలు ఇస్తే అయిపోతుంది. అప్పుడు వద్దెత్తు తీసుకోవచ్చు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, మా అభిప్రాయం వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304లు రెండు ఉన్నాయి దీనికి అర్ధగంట టైము ఇచ్చాము. దయచేసి కూర్చోండి. ఆ ఇష్యూ నిన్ననే అయిపోయింది.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ ఇష్యూ అయిపోయింది. కావాలంటే 304 గురించి మాట్లాడండి అవకాశం ఇస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి. ప్రధాన ప్రతిపక్షాన్ని నిలబెడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304కు అవకాశం ఇస్తాము.

శ్రీ పి. జనార్దన్ రెడ్డి.- అధ్యక్షా.... .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏమి రికార్డులోకిపోదు.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల):- అధ్యక్షా, వాస్తవాలు బయటకు వస్తున్నాయని సమావేశాన్ని మీరు ఆపివేశారు.

మిస్టర్ డెప్యూటీ-స్పీకర్:- సమావేశము అయిపోయిన తరువాత హౌస్ డిజైర్స్ సేశా...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా ప్రధాన ప్రతిపక్షాన్ని నిలబెట్టారు. కనీసం మాట్లాడడానికి మైకు ఇవ్వండి.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు సర్వశ్రీ ఎం.కోదండరెడ్డి, డి. నాగేందర్, కె.ఆర్. సురేష్‌రెడ్డి, టి. జీవన్ రెడ్డి, ఎస్. వరదరాజులురెడ్డి, ఎస్. సాంబయ్య వెల్ లోనికి వచ్చి కూర్చున్నారు)

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఒక దళిత శాసన సభ్యుడిపైన చర్య తీసుకొన్నారు. ఉన్నతవర్గానికి చెందిన అతనిమీద చర్య ఏమీ తీసుకోలేదు.

(అంతరాయం)

(శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ వెల్ లోనికి వచ్చారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రభుత్వ తరుపునుంచి వెల్ లోకి రావడం ఐయామ్ సారీ.

(శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్ తన స్థానానికి తిరిగి వెళ్ళారు)

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒకవైపున నీతివంతమైన పరిపాలన ఇస్తామని చెబుతున్నారు. అవినీతి జరుగుతూ వున్నది. ప్రభుత్వ వైఫల్యాలను చర్చించే బాధ్యత శాసనసభ్యులపైన ఉన్నది.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, మీకు కొత్త కొత్త సాంప్రదాయాలను పెడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు వెళ్ళి మీ స్థానాల్లో కూర్చోండి.

(వెల్ లో కూర్చొన్న కాంగ్రెస్‌పార్టీ సభ్యులు అందరూ తిరిగి తమ, తమ స్థానాల్లోకి వెళ్ళి కూర్చున్నారు.)

11.30 ఉ. శ్రీ ఎమ్. కోదండరెడ్డి:- ఇంత పార్షియాలిటీ పనికిరాదు సర్. ఇది మంచి పద్ధతికాదు.

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:- అధ్యక్షా.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్థన్ రెడ్డిగారు చెప్పేది వినండి. అన్ని విన్న మాట్లాడము. మినిస్టర్‌గారు జవాబు ఇచ్చారు. సంబంధిత మంత్రిగారు కూడా మాట్లాడారు.

శ్రీ కె. బాపిరాజు:- ఎన్నో రోజుల తరువాత అవకాశం ఇచ్చారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విన్న అల్ రెడీ అయిపోయింది కదా!

శ్రీ కె. బాపిరాజు:- వి ఆర్ నాట్ గోయింగ్ యింటూ మెరిట్స్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి కోదండరెడ్డిగారు, సురేష్‌రెడ్డిగారు.

శ్రీ కె. బాపిరాజు:- సర్, సర్,............

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- ఎజెండా కొనసాగించండి అధ్యక్షా.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సర్, ఏ ప్రజాస్వామిక దేశంలో అయినా కూడా ప్రధాన ప్రతిపక్షం నిలబడితే మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా ఉండటం అన్నది జరగలేదు. మైకు ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విఠల్ రెడ్డిగారు, మీరు మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- దీనికి సంబంధించిన 304 నిన్ననే అయిపోయింది. మరలా ఇప్పుడు తీసుకొనుటకు వీలులేదు అధ్యక్షా.

(ఈదశలో శ్రీ ఎం. కోదండరెడ్డిగారు వచ్చి ముందుగా పోడియంవద్ద బైఠాయించారు. తరువాత శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీ టి. జీవన్ రెడ్డి, శ్రీ డి. నాగేందర్‌లు కూడా వచ్చి పోడియంవద్ద బైఠాయించడం జరిగింది)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కోదండరెడ్డిగారు, అనుభవజ్ఞులు మీరు కూడా ఈరకంగా ప్రవర్తించితే ఎట్లా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఒక ప్రధాన ప్రతిపక్షం నిలబడితే మాట్లాడటానికి అవకాశం ఇవ్వటంలేదు, మైకు ఇవ్వండి సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్న ఆల్ రెడీ ఆ విషయం మీద చర్చ అయిపోయింది. పోయిన కూర్చోండి కోదండరెడ్డిగారు, సురేష్‌రెడ్డిగారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మాకు మైకు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిన్న ఆ సబ్జక్ట్‌మీద చర్చ అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- సర్, సర్.......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్ రెడ్డిగారు కూర్చోండి ప్లీజ్. మీరు ఈ విషయమై మరలా రిపీట్ చేయాలనుకున్నప్పుడు జీరో అవర్‌లో మాట్లాడవలసినది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- నిన్నటి 304 కంటిన్యూ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎట్లా అవుతుంది రవీంద్రారెడ్డిగారు, ఎప్పుడైనా ఇలా జరిగిందా? విద్యాసాగర్‌గారు, మీరు చెప్పండి. అట్లా చేయడానికి ఎట్లా వీలవుతుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:- అధ్యక్షా, మంత్రిగారితో నిన్న వచ్చిన చర్చలో మా పేరు కూడా ఉంది. ఆ చర్చలో మంత్రిగారిని క్లారిఫికేషన్ అడుగుదామని అనుకున్నాము. 'నేను దేనికైనా సిద్ధమే మీరు ఈ విషయం ఋజువుచేస్తే' అని నిన్న జరిగిన చర్చలో మంత్రిగారు అన్నారు. నిన్న చర్చలు 2.30 నిమిషములకు ఇన్ కన్‌క్లూజివ్‌గా అయిపోయాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చర్చలు 2.00 గంటలవరకే ఐతే 2.30 వరకు అవకాశం ఇచ్చాము.

కేంద్రంలో, ముఖ్యంగా ప్రధానమంత్రి కూడా దీనిలో రియాక్ట్ అయ్యారు. ఎసెన్షియల్ కమోడిటీస్‌లో ఏ చిన్న వేరియేషన్ వచ్చినా చిన్నచిన్న వ్యాపారస్తులను జైళ్ళలో కూడా పెడుతున్నారు. దీనిలో ఈ వేరియేషన్ ఉంది. మంత్రిగారికని వ్యక్తిగతంగా నేను ఆపాదించటంలేదు. ఏ చట్టప్రకారం ఈ బియ్యం కలెక్టర్‌గారికి ట్రాన్స్‌ఫర్ చేశారు? ఏ చట్ట ప్రకారం వీటిని సేకరించారు? మంత్రిగారు ఏ విధంగా వీటిని స్టోర్ చేపించారు? కనుక ఈ విషయంలో నిజానిజాలు తెలుసుకొనుటకు న్యాయవిచారణ అవసరం. న్యాయవిచారణపైనే ఇది ఆధారపడి ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సలహా ఇస్తారు అనుకొన్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్‌రావు:- మంత్రిగారు వ్యక్తిగతంగా ఈ చిన్న విషయం కోసం పాల్పడారన్నది చెప్పటంలేదు. ఇటువంటి ఆరోపణలుపై మీరు మీ పార్టీకి చెందిన ఒక దళిత శాసనసభ్యుని సస్పెండ్ చేయటం జరిగింది. ఈ విషయమై ఒక వారంలోగా జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించండి. ఆ తరువాత మనము ఏదైనా చర్చచేసుకోవచ్చు. డెప్యూటీ స్పీకర్‌గారూ, మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి మీరే పూనుకొని ఎంక్వయిరీ జరిపించండి.

(పోడియంవద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి తమ స్థానాలకు వెళ్ళి కూర్చున్నారు.)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోదండరెడ్డిగారు మాట్లాడతారు. ఒక్కరు మాత్రమే.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాలోనే మాకు తగువులు పెడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారు . ఛాలెంజ్‌లు, కౌంటర్ ఛాలెంజ్‌లు చేసుకోవలసిన పనిలేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఈ విషయమై 304గా ఇవ్వడం జరిగింది. మంత్రిగారు, కోడెల శివప్రసాదరావుగారి ఇంట్లో 150 క్వింటాల 10 కిలోల రైస్ స్టోర్ అయివుందని వారు కూడా ఒప్పుకోవటం జరిగింది.

(అంతరాయం)

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- అధ్యక్షా.......

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, సర్, నేను మాట్లాడిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- 304 డిస్కషన్ అయిపోయింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ 157 క్వింటాళ్ళు ఎందుకు తూర్పుగోదావరికి

పంపలేదని గాదె వెంకటరెడ్డిగారు అడిగితే అవి ఆ సమయంలో తూర్పుగోదావరి జిల్లాకు పంపే అవసరంలేదని చెప్పటం, కాని మరల పంపటం జరిగిందని చెప్పారు. అది ఏ విధంగా జరిగింది? నేను మనవి చేసేది ఏమంటే తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కు పంపిన ఆ బియ్యం ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేయుటం జరిగింది. నగరం ఎం.ఎల్.ఏ.గారు ఇదే విధంగా చేసినందుకు జాయింట్ కలెక్టర్‌గారు 6 (ఎ) క్రింద కేసు పెట్టి వాటిని సీజ్ చేయటం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆ దళిత ఎం.ఎల్.ఎ.ను సస్పెండ్ చేయటం జరిగింది. మరి కోడెల శివప్రసాద్‌గారి ఇంట్లో 157 క్వింటాళ్ళ బియ్యం దొరికితే ఎందుకు అతనిపై 6 (ఎ) క్రింద కేసు పెట్టలేదు? చర్యలు ఎందుకు తీసుకోలేదు? అతనిని మంత్రి పదవినుంచి ఎందుకు తీసివేయలేదని మీద్వారా నేను మనవిచేస్తున్నాను. ఎంతో మంది పేద ప్రజలనుంచి రెండు రూపాయల కిలో బియ్యం వచ్చిందన్నారు. అసలు వాటిని బలవంతంగా వసూలు చేయడం జరిగింది. ఈ విషయమై న్యాయవిచారణ జరిపించాలి. మినిస్టర్‌గారిని డిస్మిస్ చేయాలి. మినిస్టర్‌గారు ఏవిధమైన ఎంక్వయిరీకైనా నేను సిద్ధమేనని చెప్పటం జరిగింది కనుక జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలి.

శ్రీ పి.హెచ్. విఠల్ రెడ్డి:- దేవేందర్ గౌడ్‌గారు సమాధానం ఇస్తారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- సర్, నిన్న డిబేట్ జరిగింది. 1.45 నిమిషములు చర్చ జరిగింది. మీరు రికార్డ్స్ చూడండి 2.30 నిమిషముల వరకు డిబేట్ జరిగింది. నిన్న 304 పైన గౌరవసభ్యుల సందేహాలకు నేను జవాబు చెప్పాను, గౌరవ మంత్రివర్యులు జవాబు చెప్పారు. ఇప్పుడు వారు మాట్లాడుతున్న విషయాలలో కొత్తవి ఏవీ లేవు.

(అంతరాయం)

మరలా -దీనిని వారు రాజకీయ దురుద్దేశ్యంతో లేవనెత్తుతున్నారే తప్ప కొత్త ఏమీ లేదు అధ్యక్షా, దీనిని మరల మీరు అనుమతించటం అంటే అది మంచి పద్ధతికాదు. ఇంకా చాలా బిజినెస్ ఉంది. దానిని మీరు టేక్ అప్ చేయాలి అధ్యక్షా.

(అంతరాయం)

11.40 ఉ. మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరందరు కోపరేట్ చేస్తే గదండి అసెంబ్లీ నడుపుతాము. టైమింగ్స్ ఫిక్స్ చేసుకోవాలి. అందరి కోపరేషన్ ఉంటేనే ఏదైనా చేయగలుగుతాము. సభా సాంప్రదాయం మీరు కాపాడాలి.

(అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ:- నిన్న జరిగింది. రూల్స్ ఒప్పుకోవు... మా హక్కులను కాపాడాలి. మీరు మమ్మల్ని గౌరవించాలి.

(అంతరాయం)

శ్రీ యస్. రాఘవరెడ్డి:- నిన్న జరిగిన కార్యక్రమం ఇవ్వాళ జరగకుండా....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్... ప్లీజ్ ... రాఘవరెడ్డిగారికి ఇచ్చాను. రాఘవరెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా........

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్.... చెప్పనివ్వండి రాఘవరెడ్డిగారిని

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా.... ఇప్పుడు గ్రామ సేవకుల సమస్య ఉన్నది.....

(అంతరాయం)

అధ్యక్షా..........

శ్రీ యమ్. కోదండరెడ్డి:- మైక్ ఇవ్వండి, అధ్యక్షా.....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇస్తాను, చెప్పండి.

(అంతరాయం)

శ్రీ యం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నిజమే. చిన్న చర్చ జరిగింది. కాదనడం లేదు. అసంపూర్తిగా జరిగింది. చివరి క్షణంలో శ్రీ కోడెల శివప్రసాదరావుగారు మాట్లాడుతూ ఒకమాట చాలా ఆవేశంతో అన్నారు. అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీ వేసి విచారణకు పంపమని చెప్పారు. మేము అడుగుతున్నాము అధ్యక్షా మా డిమాండు ఒక్కటే. మేము గవర్నరుగారిని రిక్వెస్ట్ చేశాము. శాసనసభలో కూడా రిక్వెస్ట్ చేస్తున్నాము. దీనిపైన జుడీషియల్ ఎంక్వైరీ పెట్టవలసిందిగా.....

(అంతరాయం)

మీరు దయచేసి వినాలి..... ఫ్లోర్ లీడర్స్‌తో ఎంక్వైరీ చేయమన్నారు. మేము జుడీషియల్ ఎంక్వైరీ కోరుతున్నాము. చివరికి ప్రధానమంత్రిగారు కూడా అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన నిధుల దుర్వినియోగం జరిగినందన్న సమాచారం ఉన్నది. అందువల్ల ఇందులో ప్రజలకు అనుమానమున్నది. ప్రజలలో నీతి, నిజాయితీ ప్రూవ్ చేసుకోవాలి. ప్రభుత్వ బాధ్యత మీపైన ఉన్నది. మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మీరు దయచేసి జుడీషియల్......

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ మాట్లాడండి. రాఘవరెడ్డిగారిని మాట్లాడనీయండి.

(అంతరాయం)

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, గ్రామ సేవకులు 50 వేలు, 55 వేల మంది ఉన్నారు. వీళ్ళు పూర్వంనుంచి అట్టడుగు వర్గాలవారుగా ఉన్నారు. వీళ్ళల్లో మూడింట రెండువంతుల మంది యస్.సి.లు, యస్.టి.లుగా ఉన్నారు. అయితే అటు బ్రిటీష్ ప్రభుత్వం, ఇటు నిజాం ప్రభుత్వం నాటి నుంచి నేటివరకు......

(అంతరాయం)

వీళ్ళతో వెట్టి చేయించారు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మంత్రిగారు......

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా హౌస్‌ను మీరు ఆర్డర్‌లో పెట్టండి.

(అంతరాయం)

వాళ్ళను మొదలు కూర్చోబెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ చెప్పండి 'యస్? ఆర్ నో?'

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నిన్న మీరు అందరికీ అవకాశమిచ్చారు. దానిపైన గంటా నలభై అయిదు నిమిషాల పాటు చర్చ జరిగింది. సభ్యులందరూ కూడా పాలుపంచుకున్నారు. నిన్ననే జవాబు చెప్పాము అధ్యక్షా....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సే యస్ ఆర్ నో.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- దురుద్దేశంతో ఈ విషయాన్ని రాజకీయం చేయడానికి ఉపయోగించుకుంటున్నారు. సభకు జవాబు చెప్పడం జరిగింది. దీనిపైన మళ్ళీ మాట్లాడడానికి అవకాశంలేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- దళిత యం.యల్.ఏ.ను ఎందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశారు? యం.యల్.ఏ.నైతే సస్పెండ్ చేస్తారు మంత్రినైతే సస్పెండ్ చేయరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది వాళ్ళ పార్టీ విషయం. మీకెందుకు?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మంత్రిగారు రాజీనామా చేయకపోతే ముఖ్యమంత్రిగారు బర్తరఫ్ చేయాలి.

11.50 ఉ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సబ్జక్ట్‌కు రండి.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, యిపుడు సభాసమయం చాలా విలువైనది. మా మిత్రులం కూడా చాలా కాలంగా కోఆర్డినేట్ చేసుకొంటున్నాం; దో కాంగ్రెస్ అపోజిషన్ అయినా, సి.పి.ఐ. అపోజిషన్ అయినా దేర్ షుడ్ బి లిమిటెడ్. వారికి చివరికి అనుమానం వచ్చినపుడు, నిన్న అర్ధాంతరంగా సభ వాయిదా పడిందనే అభిప్రాయంతో మీరు పర్మిషన్ యిచ్చారు. డైరెక్ట్‌గా యిది ఫ్లోర్‌లీడర్స్ మాకు యివ్వలేదు. న్యాయవిచారణ చేయిస్తారా లేదా అని అడిగారు. అది గాదు దానికి ప్రత్యామ్నాయంగా న్యాయవిచారణ కావాలని అడిగారు. ప్రభుత్వం నుండి మేము ఎక్స్‌పెక్ట్ చేసింది, యింతటితో యిది ఆపుచేయాలనుకొంటే ఎస్ ఆర్ నో చెప్పమనండి. లేకపోతే మా హక్కులు మేము పరిరక్షించుకోవలసివస్తుంది. వుయ్ విల్ ఆల్‌సో గో అండ్ సిట్ దేర్. ఈజ్ దిస్ దివే? ఈజ్ దిస్ ది వే టు కండక్ట్ ది హౌస్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు ఎస్ ఆర్ నో చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నిన్న చాలా స్పష్టంగా చెప్పాము. జుడీషియల్ ఎంక్వైరీ అవసరంలేదు. చాలామంది సభ్యులు నిన్న వచ్చిన పనిమీద వెళ్ళారు. యిక్కడ లేరు. తలో అభిప్రాయం చెప్పడానికి, ఇఫ్ యు వాంట్ టు గో ఆన్ ప్రొలాంగ్ దిస్ ఇష్యూ, దేర్ ఈజ్ నో ఆన్సర్. దేర్ ఈజ్ నో క్వశ్చన్ ఆఫ్ జుడీషియల్ ఎంక్వైరీ.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రెగ్యులర్ బిజినెస్‌కు రండి. యీలా అయితే హౌస్‌ను నడపలేము. దయచేసి అందరూ కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, పార్టీవారు ధాన్యమంతా నిలువచేశారు. వాస్తవాలను వెలికి తీయండి. న్యాయవిచారణకు అంగీకరించమనండి సార్. ఇందులో లీగల్ సబ్జెక్ట్ ఇన్‌వాల్వ్ అయింది కాబట్టి విచారణ జరిపించండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్స్. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జుడీషియల్ ఎంక్వైరీ పెట్టమని చెప్పండి సార్. చట్టపరంగా ఏమి యాక్షన్ తీసుకున్నారో చెప్పమనండి సార్.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, ప్రతిపక్షానికి అవకాశం యిచ్చారు. మేమంతా 304లో సంతకాలు పెట్టాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరేకాదు అందరూ సంతకాలు పెట్టారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకు అవకాశం యిచ్చారు. జవాబు

అసంపూర్తిగా వున్నందున మేము ఏజిటేట్ చేస్తున్నాము. ఇది సమంజసమో, అసమంజసమో మీరే చెప్పాలి. మాకు నచ్చే విధంగా చెప్పండి. లేకపోతే పరిష్కారమార్గాన్ని చెప్పండి. మా ప్రతిపక్షాలకు కేటాయించిన సమయాన్ని వృధా చేస్తున్నారు, వృధా చేస్తున్నారని ఆ పక్షం కన్నా ఎక్కువగా ఉభయ కమ్యూనిష్టులకు చెప్పడం సరైన పద్ధతి కాదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, నిన్న 304 మీద చర్చ జరిగింది. చర్చ జరిగిన 304 మీద వారు కలర్ చేయాలని ప్రయత్నిస్తున్నారు. ప్రతిరోజు 304 లో మాకు సంతృప్తి కలుగకపోతే మేముగూడ అల్లరి చేయవచ్చు గదండీ. విద్యాసాగర్‌రావుగారు ఒక లాయర్‌గా వుంటూ యిటువంటి సలహాలు ఇస్తారన్నమాట.

12.00 ను. **Sri P. Ashok Gajapathi Raju:-** Sir, I can only appeal through you. Let us run the House and complete the business listed for the day. Let us not make any insinuations against one another. This is all against the parliament practice

(Interruptions from Congress benches)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ గవర్నమెంటులో దళితుల ఎం.ఎల్.ఏ.లకు ఒక చట్టం, మంత్రిగారికి ఒక చట్టం వుంటుందా చెప్పండి?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- ఎన్.టి.ఆర్. గవర్నమెంటులో పదివేల రూపాయలకే మినిస్టరుగారిని సస్పెండు చేశారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- రెండు రోజులనుంచి యీ సమస్య ఇలా నలుగుతుంటే, ప్రభుత్వం ఎందుకు స్పందించడంలేదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ రకంగా అయితే బిజినెస్ కండక్టు చేయడం కష్టం అవుతుంది. విద్యాసాగరరావుగారూ మా రిస్కుకు రమ్మంటే మీరు ఆ మాట అన్నారు. రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. అందరికి సభలో హక్కులు న్నాయి అని చెప్పారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- జుడిషియల్ ఎంక్వయిరికి ఎందుకు భయపడుతున్నది గవర్నమెంటు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, గ్రామ సేవకుల సమస్య గురించి....

శ్రీ పి. జనార్థన్ రెడ్డి:- సార్, ఇది కావాలి - ఇది తేలాలి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికే హౌసు టైము దాదాపు 45 నిముషాలు అయిపోయింది. ఈ రకంగా అయితే బిజినెస్ కాదు. గవర్నమెంటు ఆన్సర్ చెప్పింది కదా? మీరు అడిగారు వారు చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- జనవరి 6వ తేదినుంచి ఇప్పటివరకూ గ్రామసేవకులు సమ్మెలో ఉన్నారు. 56 వేలమంది వున్నారు. గ్రామసేవకులు అందరికంటే అట్టడుగున వున్న జనం.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- సార్, నిజాయితి, చిత్తశుద్ధివుంటే జుడిషియల్ ఎంక్వయిరి వేయండి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి; మీరు ఏమి మాట్లాడినా రికార్డులోకి పోదు. లాభంలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- కొత్త సంప్రదాయాన్ని ప్రవేశపెడుతున్నారు. నిన్న పోయిన 304ను యీరోజు ప్రస్తావిస్తారా? (కాంగ్రెసుపార్టీ వారిని ఉద్దేశించి)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ ఇష్యూ అయిపోయింది. గవర్నమెంటు మీరు అడిగినదానికి నో అని ఆన్సర్ చెప్పింది.

శ్రీ పిహెచ్. విఠల్ రెడ్డి:- ఎజెండా ప్రకారం 304 జరగవలసివుంది. అది జరగడంలేదు. అవరోధం కల్గిస్తున్నారు. చట్టప్రకారం, ఆదేశాల ప్రకారం ఏవిధంగా చర్య తీసుకుంటారో తీసుకోండి. ప్రొసీడింగ్సు నడిపించండి? నడిపించనట్లయితే మేము అక్కడ పోయి ధర్నా చేస్తాము. గవర్నమెంటు నడిపించవలసిన బాధ్యత వుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామయ్య:- వారు తిరస్కరించారు. అంతటితో అయిపోయింది. కాని, ఇక్కడ మనకు కొన్ని రూల్సు, పద్దతులు ఉన్నాయి. ప్రొసీజరు వున్నది. ప్రొసీజరు ప్రకారంగా సభను సక్రమంగా నిర్వహించుకోవాలి. ఆటంకపరచే సందర్భంలో ఇబ్బందులు వుంటే, తొలగించవలసిన కర్తవ్యం వున్నది. రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపైన వున్నది. మీ చేతిలో అధికారాలు ఉన్నాయి; వాటిని వినియోగించి మాకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాము.

**Sri T. Jeevan Reddy:-** You have every power to direct the Government for holding the judicial enquiry.

శ్రీ పిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సమస్యకు మీయొక్క అధికారాలను

ఉపయోగించి ఒక సజెషన్ చేయండి? ప్రభుత్వంయొక్క స్పందన ఏవిధంగా వుంటుందో చూసిన తరువాత ప్రొసీడింగ్సుకు పోవచ్చు. విరల్ రెడ్డిగారు అన్నట్లుగా మీ ప్రొసీజరు ప్రకారం మీ అధికారాలను ఉపయోగించి సభా కార్యక్రమాలను నిర్వహించాలి. ధర్నా చేస్తామని త్రెటెన్ చేయడం కూడా బాగుండదు. మీరు ఏ విధంగా నడిపిస్తారు?

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, it is a fact that any State Governemnt under the Constitution of India is acountasble to the Legislature. This accountability is to the Legislature. Making this accountability a non-accountability to the Legislature and filibustering is totally incorrect. The agenda is before you. We have to run the House according to the agenda fixed. Please co-operate with us in running the House. Let us address ourselves to the people's problems. Trying to divert the issues because they have no other way of criticism is unbecoming of any political party. It is not democracy. I appeal through you to all sections of the House. Let us run this House.

12.10 మ. **మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** ఒక నిమిషానికి మూడు వేల రూపాయలు ఖర్చుచేస్తున్నాం సభను నడిపేందుకు.....

**శ్రీ పి. అశోక్ గజపతిరాజు:-** అది అందరికీ అర్థం అయితే సంతోషం సర్.. Democracy is an expensive process. It is not a cheap process. మనందరం గౌరవ సభ్యులం, గౌరవ సభ్యులు గౌరవంగా ప్రవర్తించాలి. ప్రభుత్వ బాధ్యత ప్రభుత్వానికి ఉంది, ప్రభుత్వం ఏదీ దాయడంలేదు. We are very transparent. In transparency, probably we are the first in the country and second to none. This is how we are running the Government. There is nothing that is left unanswered and there is nothing that is left to ambiguity. What is the point in doing this? If they are trying to hold the democratic institution to ransome, it is unbecoming of any political party to call itself democratic. That is all we can say and nothing more.

(అంతరాయము)

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** ప్రజల బియ్యాన్ని అమ్ముకోవచ్చా?.....

**శ్రీ కె. బాపిరాజు:-** సర్......

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** రాజుగారూ, వారు సజెషన్ ఇచ్చారు తప్ప ఆన్సర్ అడగలేదు, అందువల్ల మీరు ఏమీ చెప్పే అవసరంలేదు.

**శ్రీ కె. బాపిరాజు:-** ఒక నిమిషం అవకాశం ఇవ్వండి.

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్:-** మీరు చెప్పినదానికి కౌంటర్‌గా మళ్ళీ వారు చెప్పవలసివస్తుంది కాబట్టి అవసరంలేదు....

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, నేను కాంట్రవర్షియల్ గా మాట్లాడను. మంత్రిగారు మాట్లాడినా, తమరు మాట్లాడినా, రెవెన్యూ మంత్రిగారు మాట్లాడినా ఏమన్నారంటే ఆ సబ్జక్ట్ మీద నిన్ననే డిస్కషన్ అయిపోయింది కాబట్టి క్లోజ్ అయిన సబ్జక్ట్ మీద మళ్ళీ మాట్లాడకూడదన్నారు. మంత్రి శ్రీహరిగారు కూడా ఆవేశంతో నన్ను ఉద్దేశించి గట్టిగా మాట్లాడుతూ ఈ సబ్జక్ట్ గురించి నిన్న ఎందుకు మాట్లాడలేదు, ఈ రోజు మళ్ళీ రెయిజ్ చేయడానికి ఉద్దేశ్యం ఏమి వుందని అన్నారు. మీతోపాటు నేను కూడా 45 సంవత్సరాలనుంచి [illegible] ఉన్నాను కాబట్టి I just want to remind the House especially Sri P. Ashok Gajapathi Raju Minister for Legislative Affairs. గతంలో [illegible] క్వశ్చన్ వచ్చి అది అయిపోయాక మళ్ళీ ఏడు రోజుల తరువాత రెయిజ్ చేస్తూ మాట్లాడితే స్పీకర్ గారు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఏడు రోజుల తరువాత మళ్ళీ ఎందుకు ఛాన్స్ ఇచ్చారని నేను అడగదలచను. ఆనాడు అశోక్ గజపతిరాజు కొన్ని రోజులు సస్పెండ్ అయి తిరిగి వచ్చిన తరువాత ఆయన మాట్లాడలేదు కాని మిగతా [illegible] మాట్లాడితే [illegible] బాధగావుంటే రాజీనామా చేసి పోతానన్నారు, ఆ రకంగా చెప్పడం జరిగింది. అందువల్ల మెరిట్స్ లోకి వెళ్ళకుండా ఇప్పుడు నేను మనవిచేసేది ఏమిటంటే నిన్న మా సభ్యులు ఈ విషయంలో జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే మంచిదన్నారు. [illegible] వెళ్ళిపోయేటప్పుడు ఈ విధంగా అడగడం జరిగింది కాబట్టి అసలు నిన్ననే ఒక నిమిషం ఎక్స్ట్రా టైం ఇచ్చివుంటే బాగుండేది. అంతకుముందు మంత్రిగారు మాట్లాడుతూ ఫ్లోర్ లీడర్స్ కావాలంటే ఎంక్వయిరీ వేస్తామన్నారు. అందువల్ల ఇప్పటికైనా మంత్రిగారు ఏదో ఒకటి చెప్పాలి. లేదంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ జరిపించమని మీరైనా ఒక సజెషన్ ఇవ్వండి మీ సజెషన్ను కాదన్నా, ఇంకేమన్నా మేము ఒప్పుకొంటామని మనవిచేస్తున్నాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఐ ఓంట్ గివ్....

శ్రీ కె. బాపిరాజు:- ఒక సజెషన్ ఇవ్వండి. When the House is so serious about it... మీ ఫీలింగ్ చెప్పండి, తరువాత వారు ఎట్లా ఫీల్ అయినా ఫరవాలేదు. డెమోక్రసీ గురించి రాజుగారికి తెలిసినంత ఎక్కువ నాకు తెలియదు కాని తక్కువ మాత్రం తెలియదని మనవిచేస్తున్నాను.

**Sri T. Jeevan Reddy:- Please give direction to the Government.**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి ఈ సబ్జక్టును క్లోజ్ చేయండి. **I don't give any direction.**

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఏ ఎంక్వయిరీకి అయినా సిద్ధమేనని నిన్న మంత్రిగారు చెప్పడం జరిగింది, ఏ ఎంక్వయిరీ వేయిస్తారో చెప్పండి మీరు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనిని ఇంతటితో క్లోజ్ చేయండి....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరంలేదు రవీంద్రారెడ్డిగారూ...

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- నారాయణమూర్తిగారి ఇంట్లో బియ్యం దొరికాయని ఆయనమీద 6-ఎ కేసు బుక్ చేశారు....

(అంతరాయము)

అలాంటప్పుడు నరసారావుపేటలో శివప్రసాద్‌రావుగారి హాస్పిటల్‌లో బియ్యం దొరికితే మీరు ఎవరి మీద కేసు బుక్ చేశారు? ఏ సెక్షన్ క్రింద బుక్ చేశారు? దానిమీద వివరణ ఇవ్వండి....

(అంతరాయము)

దీనికి శివప్రసాదరావుగారే జవాబు చెప్పాలి. వారంతట వారే స్పందించి న్యాయ విచారణ జరిపించాలని కోరాలని కోరుతున్నాను. వారే స్పందించి అట్లా కోరడం సమంజసంగా ఉంటుందని నా అభిప్రాయం....

(అంతరాయము)

దయచేసి మంత్రిగారిని ఒక మాట చెప్పమనండి....

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరంలేదు కూర్చోండి, రాఘవరెడ్డిగారు మాట్లాడతారు....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- హౌస్ ప్రశాంతంగా వుంటే మాట్లాడవచ్చు, లేకుంటే ఏమిటికి?....

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాట్లాడండి....

శ్రీమతి వై. సీతాదేవి:- సర్, నిన్న రూల్స్ కమిటీ మీటింగ్ జరిగినప్పుడు సభలో కాలం వృధా చేయకూడదని, 304 రూల్ క్రింద వచ్చే అంశాలను పూర్తి చేయడానికి ఒక టైంను నిర్ధారించడం జరిగింది. ఆ రకంగా సభ నడవాలని అందరూ చెప్పి ఇప్పుడేమో ఎంతో సమయాన్ని వృధా చేశారు. అయిపోయిన అంశాన్ని పదే పదే లేవదీసి హౌజ్ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేస్తున్నారు. నిన్న మీటింగ్‌లో ఒప్పుకొన్నది ఒకటైతే ఇక్కడ చేసేది మరొకటి. ఇప్పటికైనా సభను సక్రమంగా నడిపించండి, 304 అంశాలు పన్నెండున్నరవలోగా అవగొట్టేసి తరువాత మిగతా బిజినెస్ తీసుకోవలసి ఉండింది. ఇందాకా మీరు నిమిషానికి మూడు వేలు ఖర్చువుతోందని అన్నారు. అందువల్ల వారు ఇట్లా ఎంతో సమయాన్ని వృధా చేస్తున్నందుకు నేను ఎంతో బాధపడుతున్నాను. మాకు ఇక్కడ మాట్లాడే హక్కు లేదా? రూల్ 304 క్రింద చర్చించవలసిన

రెండు ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉన్నాయి. ఇప్పటికైనా వెంటనే 304 అంశాలను తీసుకోవాలి. నేను అడిగిన దానికి రూలింగ్ ఇవ్వండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమీ రూలింగ్ ఇవ్వమంటారమ్మా?......

శ్రీమతి వై. సీతాదేవి:- 304 రూల్ క్రింద అంశాలను తీసుకొంటామని రూలింగ్ ఇవ్వండి. వారే టైం వేస్ట్ చేస్తూ మేము వేస్ట్ చేస్తున్నామని చెప్తున్నారు.

(అంతరాయము)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (శ్రీ పి. జనార్దన్‌రెడ్డిని ఉద్దేశించి):- ప్రొటెస్ట్ చేసేది ఉంటే చేయండి, గవర్నమెంట్ చెప్పాల్సింది స్పెసిఫిక్‌గా చెప్పింది. ఈ విధంగా మీరు సభను స్టాల్‌చేస్తే బిజినెస్ ఎట్లా కండక్ట్ చేయాలో చెప్పండి... ఇప్పటికే ఒక గంట అయిపోయింది.....

12.20 మ. శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- జ్యుడీషియల్ ఎంక్వయిరీ కావాలని డిమాండ్ చేస్తున్నాము. ఎట్లా కూర్చుంటాము? అది అయ్యేవరకు ఇట్లాగే నిలబడి ఉంటాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నిలబడండి. నన్నేమి చెయ్యమంటారు?

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- నేను మనవి చేసేది వినండి. నగరం ఎం.ఎల్.ఏ. దళిత ఎం.ఎల్.ఏ. 10 క్వింటాల్స్ ఇంట్లో స్టోర్ చేస్తే 6 (ఎ) ప్రకారం కేసు పెట్టారు.

(అధికార పక్షంనుండి తీవ్ర అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎలవ్ చేయ్యలేదు.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- 157 క్వింటాల్స్ మంత్రిగారి వద్ద స్టోర్ చేసిపెడితే, మన ఆయన అయితే ఒక చట్టం, దళిత ఎం.ఎల్.ఏ. అయితే మరొక చట్టమా? ఇదేనా రూల్. 6 (ఎ) క్రింద ఈయనమీద కూడా ఎందుకు పెట్టరు?

(అధికార పక్షంనుండి తీవ్ర అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, 304 రూల్స్‌లో క్లియర్‌గా ఉంది. అర్జంట్ ఇష్యూ ఉంటే, పబ్లిక్ ఇంపార్టెన్స్ ఉంటే సభ దృష్టికి తేవాలి. ఆ రకంగా తెచ్చారు. దానిపై నిన్న గంటా నలభై నిమిషాలు చర్చ జరిగింది. మొత్తం ఏడుగురు మాట్లాడారు. మంత్రిగారు వివరంగా రిప్లయ్ ఇచ్చారు. మంత్రిగారి జవాబులో తృప్తి పడకపోతే వేరే విధానాలు ఉన్నాయి. గవర్నర్ అడ్రస్‌మీద మాట్లాడవచ్చు. అదీ చాలకపోతే బడ్జెట్‌మీద మాట్లాడవచ్చు. డిమాండ్స్‌లో మాట్లాడవచ్చు. వారు ఇంటివద్ద చెప్పి వచ్చి ఉంటారు, సస్పెండ్ అయి

తొందరగా ఇంటికి వస్తామని చెప్పి ఉంటారు. చాలా ఆతృత పడుతున్నారు. వేచి చెయ్యడానికి మాకు చాలా ఓపిక ఉంది. ఇది కరెక్ట్ విధానం కాదు. డెఫినిట్‌గా సభ జరగాలి. ఒక 12 మంది కోసం ఈ విధంగా స్టాల్ కావడంకాదు. మా హక్కులు మాకు ఉన్నాయి. మేము కూడా మా నియోజకవర్గాలకు బాధ్యత వహిస్తున్నాము. చాలా ఏళ్ళ చరిత్ర ఉందని చెప్పుకునే వారిని అడుగుతున్నాను. ఏ రూల్ ప్రకారం మళ్ళీ దీనిని రిఓపెన్ చేస్తున్నారు?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులనుండి అంతరాయం)

ఇది కరెక్ట్ కాదు. అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చారు.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా.....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 12 మంది ఉన్న వారు అంటూ మాట్లాడారు. ఎంతమంది అనేది వారు ఆ రకంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడరాదు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చారు. నేను నిలబడి ఉన్నాను. చెప్పనివ్వండి. వారి పార్టీలో ఉండే గ్రూపు రాజకీయాలను ఇక్కడకు తెచ్చి మాట్లాడడం మంచిది కాదు. గాంధీ భవన్‌లో మాట్లాడుకోమ నండి. శాసనసభ వేదిక కాదు. మా హక్కులు మాకు ఉన్నాయి. 304 అంశం ఉంది. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పేది ఉంది. షెడ్యూల్ ప్రోగ్రాం కావాలి. బడ్జెట్ కోసం ప్రజానీకం ఎదురు చూస్తున్నారు. వీళ్ళు ఏదో న్యాయం చేస్తారని చూస్తున్నారు. ఒకవైపు 50 వేల మంది గ్రామసేవికలు సమ్మెలో ఉన్నారని అంటున్నారు. ఇంతకంటే ప్రాముఖ్యతగల అంశం ఏమి ఉంటుంది? వారు రాజకీయాలు చెయ్యాలనుకుంటే మరొక సందర్భంలో మాట్లాడమనండి. ఈ విధంగా సభను స్టాల్ చెయ్యడం మంచిది కాదు. మాకు హక్కులున్నాయి. మీరు వాటిని గౌరవించాలి. సభ్యుల హక్కులను పరిరక్షించే బాధ్యత మీకు ఉంది. మీరు నిర్ణయం తీసుకోవాలి. బయటకు పోవాలంటే - ఇది సరైన పద్ధతి కాదు. ప్రొటెస్ట్ చేస్తే చెయ్యమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నేను చెప్పేదేమిటి?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- సస్పెండ్ కాబోతున్నారా అందరు?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- నేను చెప్పలేదు. నాకు తెలీదు. ఐయాం సారీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మైక్ ఇవ్వండి. ఏ రూల్ ప్రకారం అని అడిగారు. చెబుతాము.

శ్రీమతి వై. సీతాదేవి:- అధ్యక్షా, మీరు డెసిషన్ తీసుకోండి. 304 అంశం జరగాలి. అంతే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎట్లా? మీరు నా రెస్క్యూకి రావాలమ్మా కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందరూ ఛైర్ ని దబాయించే వారే. ఎట్లా?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జనార్ధన్ రెడ్డిగారూ మీకు అవకాశం ఇచ్చాము. రవీంద్రరెడ్డిగారు మాట్లాడారు. కోదండరెడ్డిగారికి ఇచ్చాను. వెంకటరెడ్డిగారు నిల బడ్డారు. రాజాగారికి ఇచ్చాము. ఎంతమందికి ఇచ్చానో లెక్క వెయ్యండి. అడిగిన వారందరికీ ఇవ్వాలంటే ఎట్లా?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మైక్ ఇవ్వండి, ఇవ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మీరు సలహా ఇవ్వాలి. మీర యినా మా రెస్క్యూకి రావాలి. బిజినెస్ చేద్దాము. మీరు ఇస్తున్నారు, కాదనడంలేదు. నాగేశ్వరరావుగారూ చెప్పండి.

శ్రీ పి. రామయ్య:- ఎట్లా సహకరించాలో చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చాలా విలువైన సమయం. అందరూ గమ నిస్తున్నారు. ఎందుకు ఇట్లా జరుగుతోంది? మా ఓపికను కూడా పరీక్షిస్తున్నారు. ప్రక్కవాల ప్రధాన ప్రతిపక్షం వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అయ్యా, దయచేసి సభా సమయం వృధా కానివ్వకండి. అయితే వారేదో అడిగారు. డైరెక్ట్‌గా చెయ్యము అని ప్రభుత్వం అంది. మీరు డెసిషన్ తీసుకోండి అధ్యక్షా. మీరు ప్రొటెక్ట్ చెయ్యండి. మేము మాట్లాడతాము.

(ఇంటరప్షన్స్)

(ఈ దశలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన గౌ. సభ్యులు, ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన గౌ. సభ్యులు తమ స్థానాలలో నిలబడి సమస్య పరిష్కారంకోసం కోరసాగారు.)

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, బాధితులకు చెందవలసిన బియ్యం విషయంలో ఈ రకంగా జరిగితే ప్రభుత్వం ఎందుకు వెనక్కి పోతోంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీవన్ రెడ్డిగారూ కూర్చోండి. రాఘవరెడ్డిగారూ చెప్పండి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- రాష్ట్రవ్యాప్తంగా జనవరి 6 నుంచి ఈనాటివరకూ 55 వేలమంది గ్రామసేవకులు సమ్మె చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా....

శ్రీ పి. రామయ్య:- ఇదేమిటండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారికి ఇవ్వలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక సజెషన్......

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారికి ఇచ్చారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవ్వలేదు. రాఘవరెడ్డిగారిని పిలిచాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మా పార్టీపరంగా సమయం చాలా విలువైంది కాబట్టి సభా కార్యక్రమం జరగాలి కనుక చెబుతున్నాను. జ్యుడిషియల్ ఎంక్వయిరీ కాదన్నారు. కనుక మంత్రిగారే.....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- మీరు రాఘవరెడ్డిగారికి ఇచ్చారు. వారికి ఇచ్చారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారికే ఇచ్చాను. విద్యాసాగరరావుగారు సజెషన్ ఇస్తామన్నారు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:- మీరు రాఘవరెడ్డిగారికి మైక్ ఇచ్చారు. వారు మాట్లాడుతుండగా ఇంటర్ఫియర్ అయితే ప్రొసీడింగ్స్‌లో ఆయన స్పీచ్ ఎట్లా పోతుంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సజెషన్ ఇస్తున్నారు. దయచేసి అందరూ కూర్చోండి. మీరు కూడా సహకరించాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభా కార్యక్రమాలు కొనసాగిద్దాము. జ్యుడిషియల్ ఎంక్వయిరీ గురించి చాలా చర్చించాము. ఒప్పుకోలేదు. కనీసం పయామీడియాగా సమస్య పరిష్కారం కోసం శివప్రసాద్‌గారు చెయ్యగలరు. నిన్న వారు ఒప్పుకున్నారు. వారు ఒప్పుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. ఆల్ పార్టీ లీడర్స్‌ని మీరు తీసుకువెడితే అక్కడ గల విషయాలు స్పష్టం చేస్తే సరిపోతుంది. దానికి ఒక ప్రాధాన్యత ఉంది కనుక పదే పదే అడుగుతున్నాము.

(అధికార పక్షంనుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎన్నిసార్లు ఇవ్వాలి? మీరు ఒక్కరేనా హౌస్‌లో ఉన్నది? ప్రొటెస్ట్ చేస్తున్నారా, చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మీరు ఇవ్వండి. అన్నీ మీరే చెయ్యమంటే ఎట్లా? చీఫ్ విప్‌గారు 12 మంది కాంగ్రెస్ సభ్యులు అన్నారు.

శ్రీ టి. శ్రీనివాస యాదవ్:- హౌస్‌లో ఉన్నవారిని చెప్పారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- ఆయన చీఫ్‌విప్. ఏదయినా ఉంటే లెజిస్లేచర్ మినిస్టర్ ఉన్నారు. వారు మాట్లాడతారు. ఆయన మాట్లాడడం సబబుకాదు. మాకు తెలును. మేము 78 నుంచి ఎం.ఎల్.ఏలుగా ఉన్నాము. మాకు హక్కులు ఉన్నాయి. ప్రజల హక్కులను ప్రతిపక్షంనుంచి ఎట్లా రక్షించాలో అవే దానిపై చెబుతున్నాము. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో రూ. 6 వేల కోట్ల నష్టం అయింది. 2600 మంది చనిపోయారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇవన్నీ ఎందుకు? విషయానికి రండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- వారిపేరు మీద డబ్బులు వసూలుచేసి, బియ్యం వసూలుచేసి అమ్ముకోవడం జరిగింది. ఒక దళిత ఎం.ఎల్.ఏ. చేస్తే పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేశారు. యాక్షన్ తీసుకోవడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

కనుక మీ ద్వారా మనవి చేస్తున్నాను. వారికి కావలసిన మంత్రి అయితే ఒక చట్టం ఉంటుందా? 157 బస్తాలు స్టోర్ చేసుకుంటే చర్య తీసుకోలేదు.

(అధికార పక్షంనుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- చంద్రశేఖర్ రెడ్డిగారు నోటికి ఎట్లా వస్తే అట్లా మాట్లాడడం మంచి పద్ధతికాదు. ఆయన చీఫ్ విప్. హవుస్‌లో మాకు సలహా ఇచ్చే అవసరంలేదు. ఆయన చెప్పింది మా పార్టీ తరపున ఖండిస్తున్నాను.
12.30 మ. సర్. దీనిమీద జుడిషియరీ ఎంక్వయిరీ కావాలని అంటున్నాము. న్యాయం జరగలేదు. ఎందుకంటే ఏ ప్రజల దగ్గర నుంచి బియ్యం వసూలు చేశారో, గవర్నమెంట్ ఫెయిర్ ప్రైస్ షాపులనుంచి బియ్యం వసూలు చేశారో ఆ బియ్యాన్ని పంచకుండా ఇంటిలో దాచిపెట్టి ప్రజలకు పంపకుండా అమ్మే ప్రయత్నం చేస్తే ప్రజలు ఆపడం జరిగింది. మంత్రిగారు ఏమన్నారంటే ఆ బియ్యం కలక్టరుగారికి పంపుదామంటే ఎవరూ తీసుకోవడం లేదు అన్నారని అన్నారు. కావున నేను మనవి చేసేది కలక్టరు ఆ బియ్యం డిస్ట్రిబ్యూట్ చేయకుండా ఎలా సీజ్ చేశారో మాకు తెలియజేయాలి. కావాలని ఇంటెన్షనల్‌గా ఈ మంత్రిని రక్షించడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. కావున మేము జుడిషియరీ ఎంక్వయిరీ కావాలని డిమాండ్ చేస్తున్నాము. మంత్రిని వెంటనే డిస్మిస్ చేయాలని కోరుతున్నాము. మేము చెప్పిన దానికి ఒప్పుకోవడంలేదు కనుక ప్రొటెస్టు చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, 304 నోటీసులో మేము కూడా సిగ్నటరీస్‌గా ఉన్నాము. చాలా సమయాన్ని తీసుకోవడం జరిగింది. అయినప్పటికీ

రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. ఇందులో స్పష్టమైన సివిల్ సప్లయ్స్ యాక్ట్‌ని కాంట్రవిన్ చేసిన సందర్భాలున్నాయి. అంతేకాదు మెజారిటీ ఉంది కదా అని దబాయింపుగా బుల్డోజింగ్ సిస్టం సరయిన పద్ధతికాదు. సమయంపోతే పోవచ్చు. సమయం వృధా కావచ్చు

అంతేకాకుండా విప్‌గారన్నారు. ఇంటిలో మేమంతా సస్పెండ్ అవుతామని చెప్పి వచ్చామన్న విషయం చెప్పారు. మేము ఇంటిలో శాసనసభలో సస్పెండ్ అవుతామని చెప్పి రాలేదు. మీరు అసలు ఇంటిలోనే సస్పెండ్ కాబట్టి శాసనసభకు వచ్చినట్లుగా కనపడుతున్నది సర్. అది సరయిన పద్ధతి కాదు. మంత్రిగారు ఒప్పుకున్నారు కాబట్టి కనీసం వారు శాసనసభలో ఉన్న అందరి లీడర్స్‌ను తీసుకువెళ్ళి సివిల్ సప్లయ్స్ అధికారులను తీసుకుని వెళ్ళి ఏవిధంగా బియ్యం సేకరించారు, ఏ విధంగా ప్రభుత్వం దానిని అమ్మమని ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఇవన్నీ రిలవెంట్‌గా రికార్డులు చూపించవలసిన అవసరం, ధర్మం మంత్రిగారిపైన ఉంది. రికార్డు శాసనసభ ముందు కూడా ఉంచలేదు. ఇంత చర్చ అయినా ప్రభుత్వం ఏ వివరణ ఇవ్వలేదు. ఇది ప్రతిపక్షాల హక్కు. ఒక సమస్య మీద ప్రభుత్వం జవాబు ఇవ్వడానికి మేము పట్టుబట్టడం మా హక్కు. సమయం వృధా అయితే వృధాకాకుండా చూడవలసిన బాధ్యత స్పీకర్‌గారిపైన ఉంది. మా వైపు కూర్చున్న ఉభయ కమ్యూనిష్టు పార్టీలు ఏమీ లేరని, సమయం మేము వృధా చేస్తున్నామని అంటున్నారు. దీనికి వ్యతిరేకంగా మేము ఈ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు సభనుంచి వాకౌట్ చేశారు)

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి**:- అధ్యక్షా,............

(అంతరాయం)

దయచేసి వినండి. అధ్యక్షా, ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులమీద అభియోగం వచ్చి నప్పుడు

(అంతరాయం)

ప్లీజ్ వినండి. అధికారంలో ఉన్నప్పుడు చాలా ఓర్పు కూడా అవసరం. ఒక సమస్య వచ్చినప్పుడు దానిని పరిష్కారం చేసుకోవడానికి ప్రాముఖ్యత నివ్వాలి.

**డాక్టర్ కోడెల శివప్రసాదరావు**:- ఓర్పును గురించి మీరు మాకు చెబుతున్నారా?.....

(అంతరాయం)

**మిస్టర్ డెప్యూటీ స్పీకర్**:- ప్లీజ్ శివప్రసాదరావుగారూ.

**శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి**:- మీకు మాట్లాడే హక్కు లేదు. ఈ రోజు మాట్లాడే హక్కు మాకు ఉంది. మీకు లేదు. వెన్నుపోటు దారులకు

హక్కు లేదు. మీరు మాట్లాడకండి. స్పీకర్ సర్ వినండి. ఏదయినా మంత్రిగారిని వ్యక్తిగతంగా అనలేదు. కాని మంత్రి గారు త్వరపడి మాట్లాడుతున్నారు. దయచేసి మీరు గమనించాలి. ఎవరయినా ప్రతిపక్ష సభ్యులు, ఫ్లోర్ లీడర్స్ మాట్లాడేటప్పుడు మధ్యలో మాట్లాడే హక్కు మీకు ఉన్నదా? ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు చాలా బాధ్యతగా ఉండవలసిన అవసరం ఉంటుంది. దేనినైనా స్పోర్టివ్‌గా తీసుకోవాలి కాని ప్రతి దానికి ఒరెస్ట్ అయిపోతే మీకే విలువలేకుండా పోతుంది. ఎన్.టి.ఆర్.గారి ఆశయంకోసం పని చేస్తున్న పార్టీమాది. ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్నాము. ఎన్.టి.ఆర్.గారికి ద్రోహం చేసిన వ్యక్తులు ఈ రోజు మాట్లాడే దానికి హక్కు లేదు. ఆయన పేరు చెప్పుకుని ఆయనతో పదవులు పొంది ఆయనకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తులకు ఈరోజు మాట్లాడే హక్కు లేదు.

(అంతరాయం)

దయచేసి మీరు మాట్లాడవద్దు. ఈరోజు ఏమయినా మాట్లాడడానికి మాకు హక్కు ఉంది. ఎన్.టి.ఆర్. తెలుగు దేశం పార్టీకే హక్కు ఉంది. ఫ్లోర్ లీడర్స్ ఏమి మాట్లాడతారో వినకుండా ఇష్టం వచ్చినట్లుగా మధ్యలో లేచి కామెంట్ చేయడం సమంజసం కాదు. ఈరోజు మంత్రిగారి మీద అభియోగం వచ్చింది. గతంలో కూడా ఎన్.టి.ఆర్.గారి గవర్నమెంట్‌లో ఆరోజు ఇదే మంత్రిగారిమీద ఆరోపణ వచ్చినప్పుడు యాక్షన్ తీసుకోవడం జరిగింది. వారు హోం మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఆరోజున కగాడా కొన్ని అభియోగాలు వచ్చాయి. వారు పాపం నైతిక బాధ్యత వహించి వారు ఆ రోజు రాజీనామా చేశారు. అందరూ అప్రీషియేట్ చేశారు. ఈ రోజు మేము అంత పరిస్థితి తీసుకు రమ్మని అడగడంలేదు. అభియోగం వచ్చింది. సమస్య జటిలంగా ఉంది కాబట్టి ప్రతిపక్షాలుగా వాదిస్తున్నాము. ప్రభుత్వం దానికోసం ఏమి చేస్తున్నది అన్న దానికి చిన్న పరిష్కారం కోరుతున్నారు. చిన్న ఎంక్వయిరీ కమిటీ వేయమంటే తప్పు లేదనప్పుడు అడగడంలో తప్పులేదు. వేస్తే ఏమయింది? ప్రభుత్వం ఎందుకు ఎంక్వయిరీ కమిటీ వేయడానికి యాక్షన్ తీసుకోవడంలేదు? మీకే అది మంచిది కదా! మంత్రిగారి మీద అభియోగం వచ్చినప్పుడు ప్రభుత్వం ఎంక్వయిరీ కమిటీ వేస్తే ప్రభుత్వం నైతిక బాధ్యత వహించారన్న విషయం ప్రజలకు అర్థం అవుతుంది. ఇది స్పష్టంగా చెబుతున్నాము. నిన్నటి నుంచి విలువైన సమయం దుర్వినియోగంపరచి ఈ రోజు అధికారం ఉంది కదా అని, మాట్లాడే అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా మాట్లాడుతూ ప్రతి పక్షాల సభ్యులకు కూడా మాట్లాడనివ్వకుండా ఈ విధంగా చేయడం దురదృష్టకరం. అందుకే వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి వాకౌట్ చేశారు)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, ఏవయినా ప్రజలకు సంబంధించిన విషయాలు సమస్యలు సభ దృష్టికి వచ్చినప్పుడు, తెచ్చినప్పుడు వాటికోసం పట్టుబట్టడం ఏ సభ్యునికైనా హక్కు ఉంటుంది. కాని సమయం అంటే అందరికీ సమయం ఉండాలి. ఒకరు లేవనెత్తిన విషయంమీద మాట్లాడువారికే ఆసక్తి ఉంది మిగితా వారికిలేదు అనుకుంటే అది పొరపాటు. ప్రజలకు సంబంధించిన విషయాలపైన అందరికీ ఆసక్తి ఉంటుంది. అయితే దానిని కొందరు రాజకీయం చేయడానికి ప్రయత్నం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానిని అంగీకరించము. ఇష్యూని ఇష్యూగా చూడాలి సమస్యని సమస్యగా చూడాలి. దానిలోతు ఎంత ఉన్నదో చూడాలి. దానికి సపోర్టు ఉంటుంది. ఏ చిన్న విషయం జరిగినా దానిని రాజకీయం చేసి గోతిల దగ్గర నక్క కాపలా కాస్తున్నట్లు అధికారం కోసం ఈ విధంగా చేయాలనుకునే శక్తులు ఎపటూ విజయం పొందలేదు. నిన్న అంతా ఈ సమస్య చర్చకు వచ్చింది. ఈ రోజు కూడా చర్చ సాగించారు. దానిమీద పట్టుబట్టే హక్కు ఉంది. అయితే అది ఎంతవరకూ ఉంది? ప్రభుత్వం వారు కాదన్నారు. దానిని మేము ఖండిస్తున్నాము. ఆ విధంగా చేయడం విద్యాసాగరరావుగారు మా హక్కులను ఉభయ కమ్యూనిస్టు పార్టీలవారు అడ్డు పడుతున్నారని చెప్పడం పద్ధతికాదు. ఆయన రిమార్కులను నేను పూర్తిగా ఖండిస్తున్నాను. మేము ఎప్పుడూ సభలో హక్కులకోసం నిలబడతాము. సమస్యలకోసం నిలబడతాము. ప్రజలకోసం పోరాడుతాము. దానిని ఒక ప్రొసీజర్ ప్రకారంగా చేయాలన్నదే మా ఉద్దేశ్యం. అందువల్ల వారి రిమార్కును మేము ఖండిస్తున్నాము.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, ప్రజల సమస్య గురించి ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఆనాటినుంచి పోరాటం చేసుకుంటూ వస్తున్నాము. హౌస్‌లోనూ, బయటకూడా ఏ సమస్య వచ్చినా వ్యక్తిగతంగా తీసుకోవడం వేరు వ్యక్తిగత సమస్యలమీద మేము ఎప్పుడూ కూడా పోలేదు. ప్రజల సమస్యలు తీసుకు వస్తున్నాము. ప్రజల విషయాలు వచ్చినప్పుడు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పోరాటం చేస్తున్నాము. సమస్య ఒక్కటే. చట్టం ఉన్నది. ప్రొసీడింగ్స్ ఉన్నాయి. ప్రొసీడింగ్స్ ప్రకారంగా పోవాలి. ఏ విధంగా అనుసరించాలి అన్నది ప్రతిపక్షాలకు కూడా హక్కులు ఉన్నాయి. ఉన్నా కాని కాలం వృధా చేసుకోకుండా ప్రొసీడింగ్స్ నడపుకోవాలి. ఇతరుల హక్కులు హరించకుండా, తమరు అన్నదే కావాలి, తమరు అన్నదే ప్రభుత్వం చేయాలనే పెత్తందారి ధోరణిలో ప్రవర్తన చేస్తున్నారు. దానిని కమ్యూనిస్టు పార్టీ ఖండిస్తున్నది. మనకు విధానాలున్నాయి. ప్రతి పక్షం అనుసరించే విధానాలు ఎన్నో పద్ధతులున్నాయి. పోరాటంచేసే పద్ధతి ఉంది. వాకౌట్ చేసే పద్ధతి ఉంది. ఇతర పద్ధతులున్నాయి. అవి అనుసరించకుండా పెత్తందారి. పద్ధతి అనుసరించి ఈనాడు ఇంత టైం వేస్ట్ చేయడం, కమ్యూనిస్టు

పార్టీలపైన విద్యాసాగరరావుగారు అడ్డు తగులుతున్నామని ఆయన ఉపన్యాసం ఇచ్చి వాకౌట్ చేశారు. అది సరయినది కాదు. మేము ప్రజల సమస్య గురించి పోరాడుతున్నాము. ఆయన అన్న దానిని మీద్వారా మేము ఖండిస్తున్నాము.

12.40 మ. శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, నిన్న తమరు 304 నోటీసు క్రింద ఈ సబ్జెక్ట్ పైన మాట్లాడడానికి అందరికి అవకాశం ఇచ్చారు. గం. 1.40 లసేపు చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంలో విద్యాసాగరరావుగారు కానీ, లేకపోతే లక్ష్మీపార్వతిగారు కానీ నిన్న సభలోలేనే లేరు. అసలు ఆ డిబేట్‌లో స్పష్టంగా ఎవ్వరు మాట్లాడదలుచుకొన్నారో వారందరికి తమరు అవకాశం నిన్న ఇచ్చారు. విద్యాసాగరరావుగారు, లక్ష్మీపార్వతిగారు నిన్నలేకుండా, నిన్న సభలో జరిగిన చర్చ, సమాధానం ఏమిటనేది తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. నేను, మంత్రిగారు కూడా సమాధానం ఇచ్చాము. టోటల్‌గా గం. 1-40 నిమిషములు చర్చ జరిగిన తరువాత మరల ఈ రోజు మొదటికి వచ్చి మరల అదే సమస్యను లేవనెత్తడం, ఇది రాజకీయంగా ఏదో దురుద్దేశ్యంతోటి ఈ శాసనసభ యొక్క సమయాన్ని దుర్వినియోగపరుస్తూ, శాసనసభను వాళ్ళు ప్రచారానికి వినియోగించుకొనే పద్ధతిని అవలంభిస్తూ, ఇవాళ మేము ఏదో సమయం ఇవ్వలేదని, మరల దీనికి జవాబు చెప్పలేదని వాకౌట్ చేయడం ఎంతవరకు సమంజసం అనేది ఆలోచన చేయమని కోరుతున్నాను. లక్ష్మీపార్వతిగారేమో మేము ఎన్.టి.ఆర్. ఆశయాల గురించి మాట్లాడుతున్నాం అంటున్నారు. వారు ఏ ఆశయాల గురించి మాట్లాడుతున్నారో తమరికి తెలుసు. ఎప్పుడు బి.జె.పి. తో పొత్తు పెట్టుకొనే ఆశయం ఎన్.టి.ఆర్.ది కాదు. అలా అని ఈ రోజు వారి ఆశయాల గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసమనేది తమరే ఆలోచన చేయాలి. ఈ విధంగా రాజకీయంగా వాడుకోడానికి అసెంబ్లీ వేదిక కాకూడదని తెలియజేస్తున్నాను.

ఈ దశలో సభనుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్, బి.జె.పి. మరియు తెలుగుదేశం ఎన్.టి.ఆర్. పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు సభలోకి ప్రవేశించారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- మేము వాకౌట్ చేసిన తరువాత మా మీద మాట్లాడడం ఏమిటి? మేము బయటకు వెళ్ళిన తరువవాత దూషించడం పద్ధతి కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- మా మీద నింద మోపబడితే సమాధానం చెప్పకూడదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి విఠల్ రెడ్డిగారు. మరల రిపీట్ చేయడం భావ్యంకాదు.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- పెద్దలు మీరు ఎలా హర్షిస్తారండీ. నాకు చెప్పడానికి వాళ్ళు ఎవరండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు ఎవ్వరు చెప్పలేదమ్మా. దయచేసి కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి.

(ఈ దశలో ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాగ్వివాదానికి దిగారు.)

దయచేసి అందరు కూర్చోండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి.- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి వెంకటరెడ్డిగారు. నో పాయింట్ ఆఫ్ ఆర్డర్. నేను ఎలౌవ్ చేయను. సమయం అంతా మీకే అయితే ఎలా?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటున్నారు సర్. సమయం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారూ మీ మీద నాకు గౌరవం వున్నది. కూర్చోండి.

శ్రీ పి. రామయ్య:- దీనిని మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- సభ ఆర్డర్‌లో లేదు సర్. కాలం అంతా వృధా అయిపోతున్నది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీనిమీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ సబ్జక్ట్ గురించి కాదు. కానీ గతంలో దీనికి సంబంధించిన సంఘటనలు వున్నాయి. ఆ విషయాన్ని ప్రస్తావించడానికి నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడుగుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారి పేరు పిలిచిన తరువాత పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ అన్న తరువాత కూడా సమయం ఇవ్వకపోతే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాత ఇస్తాను. ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్ అండీ. రాఘవరెడ్డిగారి పేరు పిలిచిన తరువాత మీరు లోపలికి వచ్చారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ విషయాన్ని వివరంగా చెప్పనియ్యండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈ సంఘటనకు సంబంధించి కాదు. గతంలో స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగ్‌నే ప్రస్తావిస్తాను. ఈ సంఘటనతో ఎలాంటి సంబంధంలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే నేను ఏమీ చెప్పలేను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని ఆయన అంటున్నారు. అవకాశం యివ్వండి. సీనియర్ మెంబర్. వినండి. విన్న తరువాత రిజక్ట్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి. నేను రాఘవరెడ్డిగారి పేరు చెప్పాను. జనార్ధన్‌రెడ్డిగారు ప్రతిసారీ మీకే అవకాశం ఇస్తూ వుంటే ఏలా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది కాంట్రవర్సీ మ్యాటర్ కాదు సర్. ప్రొసీజర్‌కు సంబంధించిన మ్యాటర్. కూర్చోండి అంటే ఎలా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెంకటరెడ్డిగారు దయచేసి కూర్చోండి. మీరు ఏ సబ్జక్ట్ మీద వాకౌట్ చేశారో ఆ సబ్జక్ట్ అయిపోక ముందే లోపలకు వచ్చారు. అసలు లోపలకు రాకూడదు. ఆ విధంగా రూల్స్ ఏమయినా వున్నాయా?

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-పడమర):- సబ్జక్ట్ క్లోజ్ చేయకుండా వాకౌట్ చేసిన వారు మరల లోపలికి ఎలా వచ్చారు. ఇది పద్ధతేనా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను అదే అడిగాను.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- నేను తమరిని కోరేది ఏమిటంటే మా హక్కులను తమరు కాపాడుతున్నారు. ఈ ప్రభుత్వం అసమర్ధతగా ప్రవర్తిస్తున్నదని అనవలసి వస్తున్నది. మా 304 నోటీసు వుండగా మాకు ఎలాంటి రక్షణ యివ్వడంలేదు. రెండవది మన బి.జె.పి. నాయకుడు కూడా మా పై నిందలు మోపి వాకౌట్ చేశారు కాబట్టి నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. తమరికి సభను నడిపించాలనే చిత్తశుద్ధి వున్నట్లు కనబడడంలేదు. కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, ఇప్పుడు 55 వేల మంది గ్రామ సేవకులు జనవరి 6వ తేదీనుంచి సమ్మె చేస్తూ వుంటే ఆ విషయాన్ని చర్చించడానికి మేము 304 క్రింద నోటీసు ఇస్తే దానిని చర్చించడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. కాబట్టి మా హక్కులను రక్షించాలని పదే, పదే అభ్యర్ధించాము. మా హక్కులను రక్షించలేని పరిస్థితి ఇక్కడ ఏర్పడ్డది. దీనిని ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేయడం జరిగింది)

12.50 మ. | శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వన్ సజెషన్.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- స్పీకర్ సర్.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు చెప్పినట్లు వింటాము. గ్రామ సేవకుల సమస్యలను 304 క్రింద చర్చిద్దాము. చర్చ రాకపోవడం సమంజసంకాదు. పాలకపక్షం కంటే వాగే (ఉభయ కమ్యూనిస్టు పార్టీలు) ఎక్కువ బాధపడుతున్నారు అనే బాధను వ్యక్తం చేశాను. వారిని ఏమీ అనలేదు. 304 క్రింద చర్చ జరగవలసిందే. నిశ్శబ్దంగా చర్చ ప్రారంభిస్తాము సర్.

శ్రీ పి. అశోకగజపతి రాజు:- స్పీకర్ సర్;

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఒక్క విషయం తమ దృష్టికి తీసుకురావాలి. గ్రామ సేవకుల విషయంలో యిచ్చిన 304 చాలా ముఖ్యమైనది. గ్రామ సేవకులకు సంబంధించి మా పార్టీకి పరిపూర్ణమైన సానుభూతి వున్నది.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మా పార్టీ ఉద్దేశం చెబుతున్నాను. ఈ ప్రొసీడింగ్స్‌ను యింటరప్ట్ చేయాలి, ప్రొలాంగ్ చేయాలి అనే అభిప్రాయం మాకు లేదు. ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన విషయం, వాకౌట్ అయిన తరువాత జరిగిన యింత పెద్ద యిస్యూ గురించి ఆలోచించి రూలింగ్ యివ్వవలసిన అవసరం వుంది. ఏ స్టేజ్‌లో వాకౌట్ చేశాము? వారి రిప్లయ్ అయిన తరువాత, మేము చెప్పిన తరువాత As a protest against the attitude of the Government... మేము వాకౌట్ చేశాము. మన సాంప్రదాయం ప్రకారం వాకౌట్ అయిన తరువాత మేము లేని సమయంలో ముఖ్యమంత్రిగారు కానివ్వండి, శాసనసభా పక్షమంత్రి గారు కానివ్వండి, యింకొక మంత్రిగారు కానివ్వండి ఈ రకంగా యిష్టం వచ్చినట్లు మాట్లాడడం, దూషించడం మంచి పద్ధతి కాదు. మంచి సాంప్రదాయంకాదు.

(ఇంటరప్షన్స్)

దీనిమీద తప్పకుండా అధ్యక్షులు రూలింగ్ యివ్వాలనే అభిప్రాయంతో రిక్వెస్ట్ చేస్తున్నాను. రూలింగ్ యివ్వవలసిన బాధ్యత తమపై వున్నది. అసెంబ్లీ రూల్స్ ప్రకారం, పార్లమెంట్ రూల్స్ ప్రకారం వాకౌట్ అయిన తరువాత ఈ విధంగా తిట్టడం, లేనిపోని నిందలు వేయడం సాంప్రదాయంకాదు. ఈ విషయంలో రూలింగ్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. గ్రామసేవకులకు సంబంధించిన 304 చాలా ముఖ్యమైన అంశం. వారిపై మాకు సానుభూతి వుంది. వారికి అన్యాయం జరిగిందని క్లియర్‌గా మనవి చేస్తున్నాను.

## రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయము: "రాష్ట్రవ్యాప్తంగా గ్రామసేవకులు తమ జీతాలకై చేస్తున్న సమ్మెను గూర్చి"

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, before we go to 304, I have a submission to make. Sir, unfortunately, lot of time has been wasted. I think, I have a duty to go on record to invite the Communist Parties to participate in the debate, and make it more useful. Sir, my friend Sri Gade Venkata Reddy Garu, raised a point of Order on which you gave time to talk about. Sir, in a Parliamentary Democracy, it is natural that an opposition will raise an allegation against the Government, whether it is a fact or fiction. Both are permited, but, for the first time, I am coming across an opposition Leader saying that the Government has no opportunity to refute an allegation made against it.

Sir, there are Rules which govern the running of the House. Unfortunately, the farmers of the Rules never envisaged Walk-Outs. So, they did not provide Rules for Walk Outs, or Walkings out for that matter. Sir, Walk Outs are accepted forms of Democratic Practice. There are no Rules that govern it. Sit, it is necessary that you...

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, 304 పిలిచారా మీరు, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిలిచాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- ఆయన (శ్రీ పి. అశోక గజపతిరాజును వుద్దేశించి) ఇప్పుడు మాట్లాడవలసిన అవసరం ఏమి ఉవంది? వారిని ఆపు చేయండి. ఆపు చేయవలసిందే. డెమొక్రసీ, డెమొక్రసీ, యిదంతా ఏమిటండీ? ఒక్కొక్కసారి డెమోక్రసీనడవదు. ఇటువంటి వ్యవహారాలు చేయవద్దు. లేనిపోని డెమోక్రసీ వద్దు.

**Sri P. Ashok Gajapathi Raju:-** Unfortunately, a few Members have been holding the proceedings to ransom and it is also unfortunate.....

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- ఆయనను ఆపు చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కోపరేట్ చేయండి.

**Sri P. Ashok Gajapathi Raju:-** Sir, we in the Government have provided with no opportunity to walk out. At any rate we wish that all Floor Leaders will participate in the debate in a civilized manner and make this debate a successful one.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మొదలుపెట్టండి.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఒక విషయం. ఏది ఏమైనప్పటికీ ఈ 304 చర్చకు రాకుండా వుండాలనేది వారి వుద్దేశం. గ్రామసేవకుల విషయం లేవనెత్తనీయవద్దనేది. అందరూ అనుకొని వచ్చారు.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఒక్క నిముషం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమ్మా, కూర్చోండి. వారిని మాట్లాడనీయండి.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, దయచేసి నాకు అనుమతి యివ్వండి. ఫ్లోర్ లీడర్ అడుగుతే కూడా యివ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమ్మా, కూర్చోండి.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:- ఇదెక్కడి అన్యాయం? ఫ్లోర్ లీడర్ అడుగుతే యివ్వరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు కూడా నవ్వుతున్నారు. సీరియస్‌నెస్ లేదు. ఇదెక్కడి పద్ధతి? హౌస్‌లో సీరియస్‌నెస్ లేకుండా నవ్వుతూ చూస్తూ వున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విఠల్‌రెడ్డిగారూ, కూర్చోండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారిని పిలిచారు. వారికి సమయం యిచ్చారు. మధ్యలో ఈమె ఎలా మాట్లాడతారు?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండమ్మా. రాఘవరెడ్డిగారూ, మిమ్మల్ని యిబ్బంది పెట్టినందుకు క్షమించాలి.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- కూర్చో, లే అంటూ గుంజీలు తీసినంత పన యింది. అధ్యక్షా, 55 వేలమంది గ్రామ సేవకులు గత నెల పైబడి సమ్మె చేస్తున్నారు. మంత్రిగారు వారు పార్ట్ టైమ్ ఉద్యోగులు అని చెబుతున్నారు. ఇంతకంటే యివ్వవలసిన అవసరం లేదు, ప్రభుత్వం యిబ్బందుల్లో ఉంది, పైసలు లేవు అని చెబుతున్నారు. రూ. 500 యిచ్చి ఉదయం నుండి అర్ధరాత్రి వరకు పని చేయించుకుంటున్నారు. సర్వేయరు వస్తే వీరే గొలుసు పట్టుకోవాలి. యస్.ఐ. వస్తే వారి వెంట తిరిగాలి. ఆర్.ఐ. వెంట తిరగాలి. యం.ఆర్.వో. ఆఫీసు దగ్గర పడుకోవాలి. వి.ఎ.వో. ఇంట్లో పని చేయాలి. వి.ఎ.వో. ఆదేశాలమేరకు గ్రామస్థులను శిస్తు వసూలుకు పిలవాలి. గ్రామ శివార్ల లోని చెట్లకు కాపలా కాయాలి. గ్రామ శివార్లలో ఏది జరిగినా ముందు వీరి కంఠం మీదకు వస్తుంది. యాక్సిడెంట్‌లో ఎవరైనా చనిపోతే రెండు, మూడు రోజులు

పీనుగ దగ్గర కూర్చోవాలి. మెదక్ జిల్లాలో రోడ్డుమీద యాక్సిడెంట్ జరుగుతే, అక్కడ నలుగురు గ్రామసేవకులు కాపలా వుంటే లారీ గుద్ది వీరు నలుగురూ చనిపోయారు. గ్రామసేవకులు ఎన్నో అవస్థలు పడుతూ వున్నారు. ఈ ప్రభుత్వం ఒక చట్టం చేసింది అధ్యక్షా. కనీస వేతనాల చట్టం చేసింది. ఆ చట్టం ప్రకారం రోజుకు రూ. 39 యివ్వాలి. ఆ చట్టాన్ని అమలుజరిపే పరిస్థితి కూడా లేదు. ఇంతకంటే పేద వారు ఎవరు? వీరంతా దళితులు. ఇంత వెట్టి చాకిరీ చేయించుకుంటున్నందున రోజుకు కనీసం రూ. 30 అయినా యివ్వండి. మిగతాది తరువాత చూద్దాము. మీ ఆర్థిక పరిస్థితి బాగాలేదు కనుక రూ. 30 అయినా యివ్వవలసిందిగా కోరుతున్నాము. నటరాజన్ గారు సియల్ఆర్‌గా వుండగా రూ. 850 అయినా యివ్వండని రెకమెండ్ చేశారు. ఆనాడు యివే మాటలు చెప్పి రూ. 90 పెంచారు. ఆ తరువాత పెంచలేదు. వాళ్ళకు 1.00 మ. కొన్ని సౌకర్యాలు కల్పించామని పోయిన 96 లో చెప్పారు. ఈ నోట్‌లో చెప్పారు. ఏమిటంటే, డి.ఆర్.డి.ఎ. ఫండ్స్‌నుండి సబ్సిడి ఉపయోగించుకొని, గ్రామ సేవకులు సైకిల్స్ కొనుక్కొనేందుకు అనుమతి ఇస్తామని 96లో చెపితే, ఈ రోజుకి ఒక్క సైకిల్ కూడ ఇవ్వలేదు. 96 పోయి 97 లో కూడ రెండు నెలలు అయిపోయింది. ఒక్క సైకిల్ అయినా కొని ఇచ్చారా చెప్పండి. అట్లాగే గ్రామసేవకుల్లో 25 శాతం మందిని వి.ఎ.ఓ.లుగా ప్రమోట్ చేయడానికి ఆదేశించామని అన్నారు. ఎంతమందికి ఇచ్చారో చెప్పమనండి. అసలు ఇంతవరకు ఇచ్చింది లేదు. ఊరికే ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలిచ్చినంత మాత్రాన కడుపు నిండుతుందా? మీరు ఆదేశాలిచ్చి ఉండవచ్చుకాని, భవిష్యత్‌లో ఏమైనా ఇస్తే ఇవ్వవచ్చు కాని, ఇప్పటివరకు మాత్రం ఇవ్వలేదు. దాని సంగతి ఏమిటో చెప్పండి. రేయింబగళ్ళు మీకు పనిచేసి పెడుతుంటే, మీరు మాత్రం రోజుకు కనీసం 35 రూ.లు అయినా ఇవ్వరా? దీని గురించి నాకు మంత్రిగారు వివరణ ఇవ్వాలి. రోజుకు 150 రూ.లు ఇస్తుంటేనే మనకు సరిపోవడంలేదు. మనకు రోజుకు ఒక సౌకర్యం పెరుగుయా పోతున్నది. వాళ్ళ విషయం దగ్గరకు వచ్చేసరికి ఏదీ పెరగడంలేదు. అయ్యా, ఈ సమ్మె జరుగుతున్న కాలంలో మంత్రిగారు రెండుసార్లు సమావేశాలు పిలిచి ఏమి చెప్పారంటే 100 రూ.లు పెంచుతామన్నారు. ఇప్పుడు ఆ మాటను కూడ ఉపసంహరించుకొన్నారు. ఈ 100 .రూ.లు పెంచితే మళ్ళీ పెంచమని అడుగుతారని పెంచమంటున్నారు. మీరు వచ్చిన తరువాత రెండు, మూడుసార్లు డి.ఎ.లు పెంచారు. మీరు పెంచకుండా ఉన్నారా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని. మళ్ళీ రేపు అయిదవ వేతన సంఘం సిఫారసులను నిర్ణయం చేయకుండా ఉంటారా? ఊపిరి బిగపెడితే బొజ్జ పెరుగుతుందన్నట్లుగా చిన్న ఉద్యోగస్థులైన గ్రామ సేవకులకు ఇచ్చే 10, 12 కోట్ల రూ.లు ఆపితే ఏమీ లాభం? మీరు చేస్తున్న స్కాంల్లో ఈ మొత్తం ఎంత? ప్రభుత్వంలో జరుగుతున్న దుర్వినియోగాన్ని ఎంతవరకు

ఆపగల్గుతున్నారు? వీళ్ళ దగ్గిరకి వచ్చేసరికి, వెట్టిచాకిరీ చేయించుకొంటున్నారు. కనీసం రోజుకు 30 రూ.లు అయినా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఎందుకు ఉందని ప్రశ్నిస్తున్నాను. నాకు అర్థంకాకుండా ఉన్నది. గ్రామాల్లోని టి.ఎ.ఓ.లు, ఆర్.ఐ. లు, ఆఖరికి సర్పంచ్ కన్నా కూడ గ్రామ సేవకుల మీదే పడి, వారితో పనులు చేయించుకొంటున్నారు. ఎస్.ఐ. వచ్చి పిలిచినపుడు లేకపోతే సస్పెండ్ చేసిపడేస్తున్నారు. ఇంతమంది వారితో వెట్టి చాకిరీ చేయించుకొంటూ, హింసిస్తూ ఉంటే, కనీసం మీకు వారిమీద కనికరం అయినా లేకుండా జీతం పెంచమంటే, 6 కోట్ల రూ.లు అదనంగా ప్రభుత్వానికి ఖర్చు అవుతుంది, అందుకే పెంచలేం అని అనడం ఏమి బాగోలేదు. మీరు వి.ఎ.ఓ.లకు నెలకు 500 రూ.ల చొప్పున పెంచారు. వీరికి కనీసం 300 రూ.లు అయినా పెంచవచ్చు కదా. కందుకనే నేను మంత్రిగారిని క్యాటగరికల్‌గా సమాధానం చెప్పమని అడుగుతున్నాను. అసలు పెంచుతారా? లేదా? పెంచకపోతే, ఎందుకు పెంచరు? మీరే తెచ్చిన కనీస వేతనం చట్టాన్ని అమలు చేస్తారా లేదా? నాకు ఒక సంగతి చెప్పండి. మీరు గ్రామసేవకుల్ని పార్ట్‌టైమ్ అని అంటున్నారు. పార్ట్ టైమ్ అంటే రోజుకు ఒక గంటో, రెండు గంటలో చేయమంటారా? ఆ విధంగా చేయమని, మిగతా సమయంలో వారిని ఊరికే కూర్చుబెడతామంటే చెప్పండి, ఎంత జీతం ఇస్తారో, జరుగుతున్న దుర్వినియోగాన్ని అరికట్టడంలేదు. ప్రభుత్వ ఆదాయం పెరగడానికి మేము 96 మార్గాలు చెప్పాం. ఏ ఒక్కటి కూడ పాటించలేదు. కాని వీళ్ళ విషయం వచ్చేసరికి పట్టుదలతో కూర్చొన్నారు. మాకు చెప్పకుండా వారు సమ్మె చేశారని మీరు అంటున్నారు. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. మీకు చెప్పకుండా వారు సమ్మె మొదలుపెట్టారా? మిమ్మల్ని అడిగారు. పార్లమెంట్ ఎన్నికల ముందు 50 వేలమంది ఇక్కడకు వచ్చి అడిగితే, ఎలక్షన్స్ నోటిఫికేషన్ వచ్చింది, ఎన్నికల అయిన తరువాత పెంచుతామని చెప్పారా? లేదా? చెప్పారు. ఎన్నికలు అయిపోయాయి. మళ్ళీ వాళ్ళు వచ్చారు. మిమ్మల్ని ముఖ్యమంత్రిని కలిసారు. "చూస్తాం" అని చెప్పారు. ఆ తరువాత కూడా అవకాశం ఇచ్చారు. అవకాశం ఇచ్చి, మళ్ళీ మీకు చెప్పకొన్నారు. పదే, పదే మీకు చెప్పకొన్నా, లాభం లేకపోయేసరికి, విసుగు వచ్చి వాళ్ళు సమ్మెకు నోటీసు ఇచ్చారు. నోటీసు ఇచ్చిన తరువాత కూడ ముఖ్యమంత్రిని కలిసారు. నేను కూడ చెప్పాను అయ్యా ఎందుకండీ వాళ్ళను సమ్మెలోకి పంపిస్తారు,. మంచిదికాదు అని. అయినా కూడ వాళ్ళు సమ్మె చేసేదాక పరిస్థితిని తీసుకొని వెళ్ళారు. వాళ్ళ పరిస్థితి చాల బాధాకరంగా ఉంది. ఇప్పటికైనా రోజుకు కనీసం 30 రూ.లు చేస్తారా, లేదా? లేదూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ, వారిని ఉదయం ఒక గంటో, సాయంత్రం ఒక గంటో పని చేయమని, మిగిలిన కాలం ఊరికే కూర్చోబెడతారా, కూర్చోబెట్టండి. దయచేసి ఈ విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చాల ప్రాధాన్యత కల్గిన అంశం మీద అతి కష్టంమీద మాట్లాడే పరిస్థితి శాసనసభలో వచ్చినందుకు బాధాకరంగా ఉంది. మీ ద్వారా సభ్యులందరికీ ఒక విషయం చెప్పాలి. సార్, నిన్న కూడ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చినప్పుడు కొన్ని విషయాలను రాఘవరెడ్డిగారు ప్రస్తావించారు. ఈ సమ్మెకు వెనుక ఉన్న బ్యాక్‌గ్రౌండ్ అంతా చెప్పారు. 58 వేల మంది దాదాపు రెండు నెలల నుంచి ఒక సమస్య మీద ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు ఒక పరిష్కార మార్గం కావాలి. గ్రామ సేవకులుగా ఎవరు ఉంటారండి? దళితులు, లేకపోతే బలహీనవర్గాల వాళ్ళే ఆ పని చేస్తారు. మన అందరికీ తెలుసు, గ్రామాల్లో, ఆంధ్రప్రాంతంలో అయితే తలార్లు అని, కొన్ని ప్రాంతాల్లో నీళ్ళగాళ్ళు అని రకరకాలుగా పిలుస్తూ ఉంటారు. ఏది ఏమైనప్పటికీ వారంతా అట్టడుగు వర్గాలకు చెందని వారే. ఇప్పుడు రాఘవరెడ్డిగారు లేవనెత్తిన అంశం మీద నేను కూడ స్పష్టంగా చెప్పాలను కొంటున్నాను. మీరు పార్ట్ టైమ్ అంటున్నారు కదా, వాళ్ళు ఎన్ని గంటలు పనిచేయాలో చెప్పండి. చెప్పి, ఆ ప్రకారంగా జీతభత్యాలు ఇవ్వండి. మిగతా టైమ్‌లో వాళ్ళు వేరే పనులు చేసుకొంటారు. మీరు ఏమో, You say that theymust be always at your disposal. Whenever you need, they will assist Revenue Department, Police Department or Survey Department. ఏ డిపార్టుమెంట్‌కు ఎప్పుడు అవసరం వచ్చినా ఈ గ్రామసేవకుల్నే మీరు ఉపయోగించుకొంటున్నారు. అర్ధరాత్రి పూట, తెల్లవారుజామున ఎప్పుడు అవసరం వచ్చినా, ఎక్కడ మర్డర్ జరిగినా ఈ గ్రామ సేవకుల్నే కాపలాగా ఉంచుతారు. లేకపోతే గణాంక లెక్కలు అవసరం వచ్చినప్పుడు, జనాభా లెక్కలు తీయవలసి వచ్చినపుడు వీళ్ళనే అధికార్లు తమ వెంట తీసుకొని వెడతారు. కాబట్టి, వీరిని మీరు ఇతర వర్గాలతో కంపేర్ చేసి చెప్పవద్దు. 100 రూ.లు పెంచితే అదనంగా రాష్ట్ర ప్రభుత్వానికి అయిదారు కోట్ల రూపాయలు అవుతుందని లెక్కలు చెపుతున్నారు. అయితే కంట్రాక్టు లేబర్‌కు నెలకు రూ. 1040/-లు ఇవ్వాలని చట్టం ఉంది.

1.10 మ. అన్‌స్కిల్డ్ లేబరుకు రూ. 760 యిస్తూ డి.ఎ. 3 రూపాయలు యిస్తున్నారు. ఆ లెక్కన యివ్వండి. లేకపోతే రోజువారీగా వేతనం యివ్వండి. రోజుకూలీ వెనకబడిన ప్రాంతంలో కూడా రూ. 39 ఉంది. ఆ ప్రకారం రూ. 1,100 పైగా యివ్వాలి. సగటున రూ. 30 యివ్వమని అడుగుతున్నాం. ఇది అత్యంత న్యాయమైన కోరిక. పోతినాయుడు తినిపోయాడు. పట్టుకున్నామని అంటున్నారు. గద్వాలలో స్కాం వుంది. యిలా అనేక స్కాములు వున్నాయి. ప్రభుత్వ డబ్బు ప్రక్కదారులు పట్టి తింటున్నారని అంటున్నారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో ఒక భాగం. Whether you will recognise them or not, they are part and parcel of establishment. వీరిని ప్రతిదానికీ పిలుస్తారు. అత్యంత న్యాయమైన కోరికగా గుర్తించి మీరు స్పందించాలి. You

are saying day in and day out that we are for the poor. ముఖ్యమంత్రిగారు 'పేదవాళ్ళే మా దేవుళ్ళు' అంటున్నారు. వారి కోసం ఏమైనా చేస్తాం, ప్రాణాలైనా యిస్తామంటున్నారు. ప్రాణాలు అవసరం లేదు. కొద్దిగా కూలీ పెంచండి. జీతభత్యాలు పెంచండి. రూ. 900 మినిమమ్ వేజ్‌గా యివ్వండి. ఇప్పుడు మనలోటు సుమారుగా వెయ్యి కోట్లు వుంది. అది పరిష్కారం కావడంలేదు. వనరుల సమీకరణకు ఆలోచన చేస్తున్నారు. మంచో చెడ్డో తర్వాత చూద్దాం. అదనపు వనరులు సమీకరణ చేసి అయినా ఈ గ్రామ సేవకులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు రూ. 3,500 కోట్లకు ప్రణాళికా బడ్జెటు పెంచామని చెబుతున్నారు. అదనపు వనరులకు ప్రయత్నం చేస్తున్నారు. రూ. 10-12 కోట్లు ఖర్చు చేస్తే వీరికి అత్యంత న్యాయం చేసినట్లవుతుందని మా పార్టీ వారేకాదు, మీ పార్టీవారు కూడా భావించి సంతోషిస్తారు, including your own party. Wherever you go, whether at MRO's Office or Collector's Office... ఆందోళన చేస్తూ కలెక్టరు ఆఫీసుల వద్ద అడ్డు పడుతున్నారు. మాకూ మీకూ కూడా అనుభవాలు వచ్చాయి. కాంట్రాక్టు లేబరనో, డెయిలీ వేజ్ అనో, అన్‌స్కిల్డు అనో ఏదైనా అనండి. మన ప్రక్కనున్న తమిళనాడులో రూ. 1,040 యిస్తున్నారు. బీహారు మనకంటే బాగా వెనుకబడిన రాష్ట్రం. అక్కడ రూ. 1,150 జీతం యిస్తున్నారు. మహారాష్ట్రలో కూడా యిస్తున్నారు. కాబట్టి ఆంధ్రప్రదేశంలో పేదవాళ్ళకు, అట్టడుగు వర్గాలకు అనుకూలంగా స్పందించి యివ్వాలి. ఈ స్పందన లేదని చెప్పడానికి బాధపడుతున్నాను. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రూపాయి విలువ పడిపోతోంది. రోజుకు ఒక టీ తాగినా నెలకి రూ. 90 ఖర్చు అవుతోంది. కాబట్టి వారికి నెలకు రూ. 900 చొప్పున యివ్వాలని మంత్రిగారిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ కోరుతున్నాను. మళ్ళీ ఒకసారి పరిశీలన చేయండి. చాలా భారాలు మోస్తున్నాం. పేదవాళ్ళకోసం యిదొక భారం అనుకోండి. వీరిని నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించడానికి పరిశీలన చేయాలని, రిటైర్ అయినాక పెన్షనుకొరకు ఆలోచన చేయమని అడుగుతున్నాం. పని గంటలు కొన్ని పెట్టండి. 24 గంటలూ పని చేసేలా కాకుండా చూడండి. ఈ సమస్య పరిష్కారానికి హౌసుద్వారా ప్రభుత్వం వారికి మనవి చేస్తూ మా పార్టీ తరపున మరీ మరీ ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. మంత్రిగారు బాగా స్పందించాలి. 50 వేల మంది సమ్మెను ఉపసంహరించుకునేలా చేసి వారిని ఆనందింపచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. వరదరాజులు రెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గ్రామ సేవకులు సుమారు 60 వేల మంది రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. గ్రామ సేవకులలో చాలామంది పేదవర్గాలకు ముఖ్యంగా దళితులు, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వారు. ఎప్పుడో బ్రిటిష్‌కాలంనాటి గ్రామ వ్యవస్థనుంచి వుంటూ వస్తున్నది ఈ

మధ్యరాష్ట్రంలో గ్రామ పరిపాలన అధికారుల రద్దు వలన వి.ఎ.వో.లు కొత్తగా రావడం వారికి రూ. 1,200 జీతాలు చెల్లించడం జరుగుతోంది. కాని వీళ్ళను మాత్రం రూ. 500 యిచ్చి పని చేయమని చెబుతున్నారు. ప్రభుత్వంలో ముఖ్యమంత్రినుండి క్రింది స్థాయి ఉద్యోగులవరకూ గ్రామానికి వస్తే ఈ గ్రామ నౌకరు లేకుండా పిన జరగదు. గ్రామంలో చౌకధరల దుకాణాల కార్డులు పంచడం, ఎవరైనా చనిపోతే కాల్చడం లాంటి అన్ని పనులూ వీరు చేయవలసి వస్తున్నందున వీరిని గ్రామ పోలీసులని పిలుస్తున్నారు. గ్రామాలలో వీరి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంటోంది. వీరు శిస్తు వసూలుచేసి, వీళ్ళే ట్రెజరీకి పోయి చెల్లించాల్సి వస్తోంది. గ్రామంనుంచి బస్సులో పోయి బస్సు ఛార్జీలు కూడా వీళ్ళే భరించుకోవాల్సివస్తోంది. ఇదిగాక టౌనులో 10 గంటలనుంచి 2 గంటల లోపు బ్యాంకులో డబ్బు కట్టడానికి వెళ్ళి, బస్సు ఛార్జీలతోబాటు హోటళ్ళలో భోజనం ఖర్చు పెట్టుకుని గ్రామ సేవకులు యిబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులలో కేవలం రూ. 550 కి వీరిని పని చేయమని చెప్పడం దారుణమైన విషయం. ఇంత తక్కువ జీతానికి పనిచేసే వారు రాష్ట్రంలో మరెవ్వరూ లేరు. ఈ గ్రామసేవకులు గ్రామాలలో ఈ పనిని వదులుకోలేక, అటు వేరే కూలిప నికి పోలేక రెవెన్యూ అధికారులుగాని, పోలీసులుగాని ఎప్పుడు పిలుస్తారో, ఎప్పుడు వస్తారోనని వేచివుంటూ, చాలీచాలని జీతాలతో బ్రతుకుతున్నారు. గతంలో వీరు హైదరాబాదు వచ్చి రెవెన్యూ మినిస్టరుగారిని కలిస్తే వారు కొన్ని హామీలివ్వడం జరిగింది. కేవలం వారున్నప్పుడు ఏవో హామీలు యివ్వడం, వారు వెళ్ళిపోయేక వాటిని అమలు చేయకపోవడం జరుగుతోంది. వారు చాలా చాలా యిబ్బందులలో ఉన్నారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. సుమారు 5 వారాల సమ్మెకాలంలో పూటగడవని పరిస్థితులలో సమ్మె చేస్తున్నారు. వీరి జీతాలు పెంచినందువల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందన్న విషయం సమర్థనీయమైనదికాదు. కోటానుకోట్ల రూపాయలు ప్రభుత్వం ఎన్నో విధాల ఖర్చు చేస్తున్నది. కేవలం గ్రామసేవకుల జీవనభృతికి, వారు బ్రతకడానికి జీతాలివ్వడానికి ఆర్థిక యిబ్బందులున్నాయని చెప్పడం చాలా సిగ్గుచేటైన విషయం. రాఘవరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు చెప్పినట్లు గ్రామంలో ప్రతి చిన్నపనికీ వీరిని ఉపయోగించుకుంటున్నారు. వీరికి కనీసం రూ. 30 యివ్వాలి. కనీసం రూ. 30 కంటే తక్కువ కూలీ యివ్వకూడదని కూడా వుంది. కాబట్టి వెంటనే వీరి జీతాలను పెంచాలని మా పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గ్రాసేవకులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తున్నారు. మీరు కూడా మీ నియోజకవర్గంలో చూసే వుంటారు, వారు టెంట్సులో కూర్చుని, నిరాహారదీక్షలు, ఊరేగింపులు చేయడం వంటివి. రాష్ట్రవ్యాప్తంగా క్రమశిక్షణతో, శాంతియుతంగా 58 వేలమందికి పైగా ఉద్యమం

చేస్తున్నారు. రాష్ట్రంలో వున్న 1103 మండలాలలో పని చేస్తున్నా వీరి విషయంలో రెవెన్యూ మినిస్టరు గారు రెండు సందర్భాలలో సమావేశాలు పెట్టారు. ఈ సమావేశాలలో ఈ 58 వేల గ్రామసేవకుల పోరాటాన్ని, వాళ్ళు అనుభవిస్తున్న కష్టనష్టాలను దృష్టిలో వుంచుకోకుండా ఏదో సామాన్య జనానికి సంబంధించిన అవకాశాలనే వీరికి కూడా ఎక్స్‌టెండ్ చేయాలనే తప్ప, వారికి ఉద్యోగులుగా పెన్షను, పెర్మనెంటు ఉద్యోగ సదుపాయం వంటివి యివ్వడానికి మంత్రిగారు ఎగ్రిమంటుకు రాలేదు. ఎందుకంటే సంవత్సరానికి కనీసం రెండు
1.20 మ. జతల కట్టెలు, చెప్పులు ఇచ్చేవిషయం కూడా చెప్పకుంటూ, ఈ రిప్లయిలోని చివరి పేరా చూడండి. "With regard to other demands of the Village Servants like enhancement of Honororium from Rs. 500/- to Rs 1250/- and to provide festival advance of Rs. 1000/- to all the Village Servants once a year, the representatives of the Village Servants are requested to defer these demands for the time being considering the financial position of the State." వారు డిఫర్ చేయాలని అనడం ఎంతవరకు సమంజసం? ప్రభుత్వ ఉద్యోగులుగా, రాష్ట్ర శాసనసభలో ఈ సమస్య వచ్చినప్పుడు కూడా 58 వేల మంది గ్రామసేవకులను మోసం చేయడానికి శాసనసభ ముందు ఇది వుంచారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని మీరు డిఫర్ చేయాలి అని చెబితే ఒక సంవత్సరం తరువాత గాని రెండు సంవత్సరాల తరువాత గాని వారి ఎగ్రిమెంట్‌కు ఒప్పుకొంటున్నారా? డిఫర్ చేయండి మా పర్స్ బాగాలేదు, మీరు శ్రమదానం చేస్తూ వుండండని మంత్రిగారు బాధ్యతారహితంగా సమాధానం ఇచ్చారు. ఇంతకు ముందు రాఘవరెడ్డిగారు మిగతా సభ్యులు చెప్పారు. మన రాష్ట్రంలో శాంతిభద్రతలు వయలెంట్ సంఘటనలు, హత్యలు మనం చూస్తున్నాము. ఎక్కడ హత్య జరిగినా, పోలీసువారికంటే ముందుగాని, తరువాతగాని, ఆ స్థలంవద్ద గ్రామసేవకులు ఒక బరిశె పట్టుకొని శవంవద్ద ఉంటారు. పోలీసులు చనిపోయినా, నక్సలైట్లు చనిపోయినా, రాజకీయ నాయకులు, ఎం.ఎల్.ఏ.లు, మంత్రులు చనిపోయినా ఏ పార్టీవారు చంపినా......

(అంతరాయం)

బి.జె.పి. వారే కాదు, అందరూ చనిపోతారు. గ్రామసేవకులు ఇప్పుడు ఒక్కటే ప్రశ్న అడుగుతున్నారు. మీరు చనిపోతే పెన్షన్ వుంటుంది, మీ కుటుంబ సభ్యులకు అది ఇచ్చిపోతారు, మాకు ఏముందని అడుగుతున్నారు. మా మండలంలో ఒక శిబిరానికి పోతే అడుగుతున్నారు. ఇందులో 99 శాతం దళితులం ఉన్నాము కాబట్టి ప్రభుత్వం గుర్తించడంలేదు, మేము చాలా శాంతియుతంగా ఉన్నాము కాబట్టి స్పందించడంలేదు, వెట్టిచాకిరి చేసినందుకు మేము చనిపోయినా కూడా మా పిల్లలు మేము ప్రభుత్వ ఉద్యోగం చేశామని చెప్పకోవడానికి లేదు అని ఒక విషయం చెప్పడం జరిగింది. వారు ఆ విధంగా వెట్టిచాకిరిలో

ఉండడానికి వీలులేదు. 58 వేల మంది వెట్టిచాకిరి చేసి చనిపోయారనే అవమానకరమయిన పరిస్థితి ఉండవద్దు అనే ఆత్మగౌరవంకొరకు వారు ఆందోళన, పోరాటం చేస్తున్నారు. దీనికి స్పదించరా? వారు 24 గంటలు సేవ చేస్తున్నారు. 1945లో వారి జీతం నెలకు రూ. 3 ఉంటే, 1980లో రూ. 80 చేశారు. 1991లో రూ. 328, 1993లో రూ. 405, 1994లో రూ. 500 చేశారు. ఎంత కక్కుర్తి పడుతూ వారి జీతభత్యాలు పెంచుతున్నారో స్పష్టంగా వుంది.

పార్ట్‌టైం వర్కర్స్ అనే ఆలోచన ఉంది కాబట్టి ఆంధ్ర సర్వీస్ రూల్స్ 80 ఆఫ్ 1969 ప్రకారం, తెలంగాణా సర్వీస్ రూల్స్ 24, 25 ఆఫ్ 1979 ప్రకారంగా వారు ఇతర ఉద్యోగాలు చేయడానికి వీలులేదు. నిషేధం ఉంది. పార్ట్‌టైం వర్కర్లుగా వున్నారు కాబట్టి ఇతర ఉద్యోగాలు చేసే అవకాశంలేదు. కేవలం దీనిమీద ఆధారపడాలి. వీరు క్లాస్‌ఫోర్ వారు చేసే వృత్తిలోనే వున్నారు కాబట్టి సమానంగా చేసేపనికి సమానమయిన భృతి వుండాలని సుప్రీంకోర్టు నిర్ణయం చేసింది. దానిని తీసుకోలేదు. రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 39-1 (డి) లో చాలా స్పష్టంగా పనికి సరిపోయే వేతనం ఉండాలని చెబుతోంది. రాజ్యాంగపరమయిన హక్కులు, ప్రభుత్వంవద్ద రూల్స్ ఉన్నా శాంతియుతంగా చేస్తున్నప్పటికీ చాలా అట్టడుగు సమాజానికి చెందిన వారనే నిర్లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకొని వారికి పెన్షన్‌గానీ, శాలరీ రూ. 1250/- చెల్లించాలని చెబుతున్నాను. ఇది ఒక ప్రభుత్వంలో జరిగే స్కామ్ కాదు కదా ఒక మిస్-అప్రొప్రియేషన్ అంతకన్నాకాదు. ఈ 58 వేల మందిని తృప్తిపరచాలంటే రాష్ట్రప్రభుత్వం బాసటగా నిలబడిందనే నమ్మకం వారికి కలగాలి. తరతరాలుగా ఈ చాకిరి చేస్తున్న వీరికి ఆ నమ్మకం, గౌరవం కలిగించాలంటే ఖచ్చితంగా దీనిపై వెంటనే ఒక నిర్ణయం తీసుకోవాలి. మీరు ఇచ్చిన జవాబును ఉపసంహరించుకొని ఈ డిఫర్ చేయడం అనే పదం ఉపయోగించితే అది వారిని మోసం చేసినట్లే అవుతుంది. మేము ఇవ్వడంలేదు అంటే అది వేరే విషయం. డిఫర్ చేసుకొండి అని చెప్పి రేపటి నుండి పొరపాటు చేస్తామనే పదం మంత్రిగారికి గౌరవప్రదంగాలేదు. కాబట్టి సమస్యను అంగీకరించి వారు చెప్పిన డిమాండ్లు అంగీకరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఈ గ్రామసేవకులు తరతరాలనుండి అట్టడుగున నికృష్టమయిన జీవితం అనుభవిస్తున్నవాళ్ళు. వారంతా ఎక్కువ దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు ఈ పని తప్ప వేరే పని చేసుకోకుండా దీనిమీద ఆధారపడి రోజుకు 18 గంటలు వెట్టిచాకిరి చేస్తున్నవాళ్ళు కోరిక కోరితే ప్రభుత్వం ఎంతో మానవతా దృక్పధంతో సహకరించాల్సిన విషయం. అటువంటి విషయం ఆ పద్ధతిలోకాకుండా ఇంకొక పద్ధతిలో ఆలోచిస్తున్నారు. ప్రభుత్వం దృష్టిలో మరి సమ్మెకు వెళ్ళడం వారికి కోపం కలిగిందో, ఏమి కలిగిందో, వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే

ఇది కక్షరూపంగా కనిపిస్తున్నది. దీనిని పునరాలోచన చేయాలి. పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించే వైఖరి ప్రభుత్వం తీసుకోరాదు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వెంటనే వారి జీతం పెంచే విషయం ఆలోచించాలని కోరుతున్నాను. రాష్ట్రం ఆర్థికంగా ఎంతో ఇబ్బందిలో వుందని చెబుతున్నారు. ఈ గ్రామసేవకుల విషయం వస్తేనే ఇబ్బంది వచ్చిందా? అనేక విషయాలు చేస్తూనే వున్నారు. ఇస్తూనే వున్నారు. కాబట్టి ప్రభుత్వం వీరి కష్టాలు, బాధలు, ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంటనే జీతం పెంచడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్నికోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, గ్రామసేవకులకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా పెద్దెత్తున ఆందోళన జరుగుతున్న విషయం తెలుసు. గ్రామసేవకులు ఎంతో క్రమశిక్షనాయుతమయిన రీతిలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు కాబట్టి తేలికగా, ఉదాసీనంగా చూడడం సరైనదికాదు. ఖచ్చితంగా వారి న్యాయమయిన కొర్కెలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఈ రోజు వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో కానీ, పట్టణాలలో కానీ కంటింజెన్సీ వర్కర్లు పార్ట్ టైంగా రోజుకు రెండుగంటలు పనిచేసేవారికి రూ. 650 నుండి రూ. 750 ఇవ్వాలని జి.వో. ఉంది. గంటల తరబడి, రోజుల తరబడి పనిచేసేవారికి, పార్ట్ టైం వర్కర్ల పేరుతో వెట్టిచాకిరి చేయించడం చాలా అమానుషమయిన విషయం. ఇప్పటిక యినా వారి న్యాయమయిన కోర్కెలు పరిష్కరించి వారికి జీతం నెలకు రూ 1250/-లు గా పెంచడానికి చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

1.30 మ. శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, గ్రామసేవకులు సమ్మెలో వెళ్ళక ముందు రాష్ట్రం మొత్తం మీద ఒక పెద్ద ఊరేగింపుగా హైదరాబాదుకు వచ్చారు. ఇందిరాపార్కు ప్రక్కన వేలమంది అక్కడ సమావేశమైనారు. ఆనాడు వారి డిమాండ్లను ప్రభుత్వానికి చెప్పడానికి, ముఖ్యమంత్రిగారికి విన్నవించమని చెప్పి అన్ని రాజకీయపార్టీల వారిని సమావేశానికి పిలిచారు. కాంగ్రెసు పార్టీ పక్షాన ఆ సమావేశంలో పాల్గొనే అవకాశం నాకు కూడా కలిగింది. అధికార పక్షమైన తెలుగుదేశం పార్టీవారు తప్పితే మిగిలిన అన్ని రాజకీయపార్టీల వారూ నా కంటె ముందు మాట్లాడుతూ వారి వారి అభిప్రాయాలను చెప్పడం జరిగింది. ఆనాటి సమావేశంలో వారు పెట్టిన డిమాండ్లను నాకంటె ముందు మాట్లాడిన పెద్దలు చెప్పారు.

మా పార్టీ పక్షాన మేము ఆనాడే చెప్పాం. ముఖ్యమంత్రిగారు వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయడానికి పూనుకోవాలి, ఈ డిమాండ్లు అన్నీ న్యాయబద్ధమైనవి; ధరలు విపరీతంగా పెరిగి ఎన్నో ఇబ్బందులు ఎదురు అనుభవిస

ధర చూసినా విపరీతంగా పెరిగిపోయాయి, చివరకు బస్సులో పోవాలన్నా ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయిన సందర్భంలో వీరి వేతనాలు పెంచమని అడగడం న్యాయ బద్ధమని స్పష్టంగా చెప్పాము. రెవిన్యూ మంత్రిగారు రాష్ట్రంలో పర్యటన చేసినపుడు వారి దగ్గరకు వెళ్ళారు. మంత్రులను కలిసారు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను కలిసారు. ఏ సందర్భంలో ఏ గ్రామానికి వెళ్ళినా వారు శాంతియుత పద్ధతులలో బ్యానర్లు పట్టుకుని మా కోర్కెలను నెరవేర్చమని ప్రాధేయపడ్డారు. కాని, 2 మాసాలు అయినప్పటికీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి పూనుకోలేదు. ఇది చాలా బాధకరమైన, విచారకరమైన విషయం.

చట్టపరంగా చూస్తే, ఇందిరా గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఈ దేశంలో వెట్టిచాకిరీని రూపుమాపాలనే ఉద్దేశ్యంతో ఒక చట్టాన్ని తీసుకు వచ్చారు. మీరు వీరిచేత కేవలం రూ. 500/-లకే 24 గంటలూ పనిచేయించు కుంటున్నారు. వారికి విరామంలేదు, సెలవు లేదు, మరొకటిలేదు. ఈ రకంగా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. వెట్టిచాకిరీ యాక్ట్ ప్రకారం దేవేంద్రగౌడ్ గారిపైన చర్య తీసుకోవాలా లేక ముఖ్యమంత్రిగారిపై చర్య తీసుకోవాలా అనేది నాకు అర్థం కావడంలేదు కాని, దీనిని ఆలోచన చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తున్నదని చెప్పక తప్పదు. వారిది చాలా న్యాయమైన కోర్కె.

మీరు ప్రజలవద్దకు పాలన సందర్భంగా గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రజలవద్దకు పాలన పెట్టామని మీరే అన్నారు. మరి మీకు వారి సమస్యలు తెలియలేదా? వారు 58,000 మంది కూడగట్టుకుని గ్రామ గ్రామంనుంచి రాజధాని నగరానికి వచ్చి ముఖ్యమంత్రిగారికి విన్నవించు కున్న తరువాత కూడా మీ ప్రభుత్వానికి తెలియలేదా లేక వారి సమస్య మీకు అర్థంకాలేదా? కళ్ళుఉండీ చూడడంలేదా లేక చెవులు వుండి వినడంలేదా అనేది ఆలోచించాలి. నేను మనవి చేస్తున్నాను, ఇందులో ఏమాత్రం జాప్యం చేయవలసిన అవసరంలేదు. ప్రభుత్వం ఏమాత్రం జాప్యం చేయకుండా వారి న్యాయమైన కోర్కెల గురించి ఒక్కసారి ఆలోచించమని రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. 20వ తేదీన, 29వ తేదీన 2 సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వారు లిఖితపూర్వకంగా ఇచ్చిన ప్రకటనలో తెలియజేశారు. శాసనసభలో అన్ని ప్రతిపక్ష పార్టీలూ కలిసి ఒక నోటీసు ఇచ్చికూడా ఈ సమస్య పరిష్కారం చేయ కపోవడం చాలా విచారకరం. దీనిని ఏరకంగా అయినా పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

ఎప్పుడైనా 304వ నిబంధన క్రింద నోటీసు ఇచ్చేటప్పుడు పోటీలుపడి మరీ పేర్లు ఇస్తారు. గ్రామసేవలకుల గోడు చెప్పడానికి తెలుగుదేశం పార్టీ తరపున ఒక్క శాసనసభ్యుడి పేరూ పెట్టకపోవడం చాలా విచారకరం. వారికి గ్రామసేవకులపై

ప్రేమ, అభిమానం ఏమీ లేవనే మాట స్పష్టం చేస్తూ, చివరగా జాప్యం చెయకుండా వారు కోరిన విధంగా రూ. 1250/-లకు జీతాన్ని పెంచండి, మిగతా డిమాండ్లను కూడా పరిశీలించండి.

ప్రతిదానికి ఈ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో ఉందని చెబుతున్నారు. మీరు ఏమైనా తక్కువ చేసుకున్నారా? మీరు ఖర్చులు తగ్గించుకుని పేదవారిని ఆదుకోండి. ప్రభుత్వందిగి వచ్చి ఈ శాసనసభలోనే ఈ సమస్య పరిష్కరిస్తారనే నమ్మకం మాకు అందరకీ ఉందని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, గ్రామ సేవకుల వేతనాల గురించి అనేకమంది సభ్యుల అభిప్రాయాలు మీరు విన్నారు. అధికార వికేంద్రీకరణ జరిగి, మండలాలు ఏర్పాటు చేసిన తరువాత గ్రామ సేవకులపై అనేకరకాలుగా ఒత్తిళ్ళు వస్తున్నాయి. మండల ఆఫీసులలో రాత్రిపూట కాపలా పని దగ్గరనుంచి ఎన్నో డిపార్ట్‌మెంట్ల వారికి ఎన్నో పనులు చేస్తూ, తమకు వచ్చే కేవలం రూ. 500/-లతో పొట్టగడవని పరిస్థితులలో వారు గ్రామాలలో జీవనం గడుపుతు న్నారు. రైతులు తమకు పంట పండినప్పుడు, వీరు కళ్ళం దగ్గరకు వెళ్ళినప్పుడు ఎంతోకొంత పెట్టే పరిస్థితి ఇంతకు ముందు ఉండేది. కాని ఈరోజు వారు ఆ ఆచారాన్ని మానుకున్నారు.

ఇప్పుడు మనం వారిని పార్ట్ టైమ్ అంటున్నాం. ఒక స్కూలులో ఒకపార్ట్ టైమ్ వర్కర్‌ను పెడితే, అతను 2, 3 గంటలు పనిచేసి వెళ్ళిపోయే పరిస్థితి ఉంది. కాని వీరు అలా కాదు. రాత్రనక, పగలనక ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్నారు. మనం ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నో వాగ్దానాలు చేస్తాం. ఆనాడు ఆర్థిక పరిస్థితులు కనపడవు. ఈనాడు ఏ పార్టీ అయినప్పటికీ, తెలుగుదేశం పార్టీ కాని, కాంగ్రెసు పార్టీకాని మానవతా హృదయంతో, పార్టీలకు అతీతంగా, ఎవరో అడిగారనో లేక డిమాండ్ చేశారనో కాకుండా వారి డిమాండ్లను ఒప్పుకోవలసిన అవసరం వుంది. నిన్న కూడా రెవిన్యూ మంత్రిగారిని కలిసినపుడు చెప్పాము. గ్రామ సేవకులు కన్నీళ్ళు పెట్టుకుని, శాంతియుతంగా, ఎవరినీ ఒక్కమాట అన కుండా సమ్మె చేస్తున్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని రూ. 1100, 1200 కాకపోయినా, రాఘవరెడ్డిగారు చెప్పినట్లు రోజుకు రూ. 30/- చొప్పున కనీసం రూ. 900/- అయినా నెలకు ఇప్పించండి. ఈ సమావేశాలలో ఈ సమస్యను పరిష్కరిద్దాం. శాసనసభ్యులందరమూ కూర్చొని చర్చిద్దాము, వారికి కనీసం నెలకు రూ. 900/- అయినా ఇవ్వాలని మనవిచేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రామచంద్రరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో 58,000 మంది గ్రామ సేవకులు సమ్మె చేస్తున్నారు. పాత ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా తమ సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ గ్రామ సేవకులు పేద,

దళిత, వెనుకబడిన వర్గాలకు చెందినవారు. జీతాలు పెంచడం కాని, పెన్షన్ ఇవ్వడంకాని, ఇతర అర్థికమైన కోర్కెలు అన్నీ కూడా ప్రభుత్వం సానుభూతితో పరిశీలించవలసిన అవసరం వుంది.

1.40 మ. | గ్రామీణ ప్రాంతాల్లో వీరి పాత్ర ఎంతో ఉంది. ప్రభుత్వానికి ఎంతో తోడ్పడుతున్న వీరికి చాలా తక్కువ జీతం లభిస్తోంది. వీరికిచ్చే రూ. 500/- సరిపోదు. ధరలు పెరుగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించాలి. వారిని చర్చలకు పిలవాలి. ఈ విషయాన్ని పరిష్కరించవలసిన అవసరం ఎంతయినా ఉందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ముక్కు కాశిరెడ్డి (కనిగిరి)*:- ఈ గ్రామ సేవకులు చేస్తున్న ఆందోళనకు ప్రభుత్వం సానుకూలతతో స్పందించాలి. వారిని చర్చలకు పిలిచి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిన అవశ్యకత ఎంతయినా ఉంది. ముఖ్యంగా వెనుక బడిన వర్గాలు, దళితులు గ్రామ సేవకులుగా ఉన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం బలహీనవర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందని ప్రకటించింది. ఎన్నో విధానాలు వారి కోసం రూపొందిస్తున్న విషయం అందరికి విదితమే, ముఖ్యమంత్రిగారు వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని వారి కోర్కెలను మన్నించి వారికి జీతాలు పెంచడానికి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. వీరి పాత్ర ఎంతో కీలకమయినది. వీరి సంఓఏమంకోసం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. వీరిలో మహిళలు ఉన్నారన్న సంగతి గుర్తుంచుకోవాలి. వారికి నామమాత్రము యిన జీతాలు ఇస్తున్నారు. వారితో వెట్టిచాకిరీ చేయిస్తోంది ప్రభుత్వం అని కోదండరెడ్డిగారు అన్నారు. 40 సంవత్సరాల నుండి వెట్టిచాకిరీ వారితో ఎవరు చేయించుకున్నారు? వారు ఇప్పుడే ప్రతిపక్షంలో ఉన్నారు. ఇక్కడ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీ అని అనకుండా ముఖ్యమంత్రిగారు వెంటనే వారిని చర్చలకు పిలిపించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

*శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి*:- ఇంకా చర్చలు ఏమిటి, వారంతా బజారున పడ్డారు. గ్రామీణ వ్యవస్థకు పునాదిరాళ్ళుగా నిలబడి గత కొన్ని దశాబ్దాలుగా వెట్టిచాకిరి పరంపరలో ఈ గ్రామసేవకులు జీవితం తెల్లారిపోతోంది. మొదట్లో గ్రామస్థులే వీరిని చూసుకునేటప్పుడు ఒక బస్తానో, అర బస్తానో ధాన్యం ఇచ్చే టప్పుడు వారికి అది సంవత్సరం అంతా గ్రాసం దొరికేది. వారి కుటుంబాలన్నీ బాగా ఉండేవి. నిజాం పరిపాలన వచ్చేసరికి వారికి స్కేల్స్ నిర్ణయించారు. ఇనాంలు ఇవ్వడం జరిగింది. తరువాత వాటిని రద్దు చేశారు. రూ. 3 నుండి రూ. 500/-ల వరకూ గ్రామసేవకుల జీతం పెరిగింది. ముఖ్యంగా 1984లో గ్రామ వ్యవస్థ రద్దు అయినప్పుడు వీరు నిర్వహించిన పాత్ర గొప్పది. శవ పంచనామా దగ్గర నుండి పూర్తిగా అధికారుల ఫైల్స్ మోసేవరకూ వీరి

పాత్ర ఉంది. వీరు లేనిది గ్రామ జీవితం స్తంభించిపోయే పరిస్థితి ఉంది. ఈ గ్రామ సేవకులు తమ కోర్కెలు నెరవేర్చమని ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకున్నారు. కనిపించిన నాయకులందరినీ అడిగారు. రెండు నెలలుగా వారు చేస్తున్న ఈ ఉద్యమం పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం ఉంది. ఈ ప్రభుత్వం కొద్దిగా కూడా స్పందించలేదు. తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్ళు ఎత్తిన కూలీలు ఎవరు అన్నట్లుగా పునాదిరాళ్ళయిన వీరినే మరచిపోతే ఈ వ్యవస్థని ఎలా పటిష్టం చేస్తారు? బలహీన వర్గాల శ్రేయస్సు మాధ్యేయం, మా లక్ష్యం అని పబ్లిసిటీకి కోట్లాది రూపాయలు ఈ ప్రభుత్వం వెచ్చిస్తోంది. కాని ప్రాక్టికల్‌గా వారికి ఈ ప్రభుత్వం ఏ విధంగా సహాయపడుతోంది? దళితులు, బలహీనవర్గాలకు చెందినవారు ఈ గ్రామ సేవకుల్లో ఉన్నారు. అది గమనించవలసిన అవసరం ఉంది. ఈనాడు వారికి ఇచ్చే రూ. 500/-లు సరిపోదు. వారంతా బజారున పడ్డారు. వారడిగినట్లు రూ. 1250/- లేక రూ. 1100/- ప్రభుత్వం నిర్ణయిస్తే బాగుంటుంది. తాత్సారం చేస్తే లాభంలేదు. మళ్ళీ చర్చలకు పిలవడం, కమిటీలు ఏర్పాటు చేయడం, మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించడం అని అంటూ దీనిని డైవర్ట్ చేయడంకోసం ప్రయత్నం జరుగుతోంది. ప్రధానమయిన వారి ఆకలి సమస్యను అర్థం చేసుకోవడం లేదు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇన్ని రోజులలో పరిష్కరిస్తామని స్పష్టమయిన హామీని ఇస్తారని మా పార్టీ తరపున నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, సుమారు 55,000 ల మంది నెల రోజుల నుండి సమ్మె చేయడం జరుగుతోంది. వారి డిమాండ్ న్యాయ సమ్మతమయిన విషయమని ఇప్పటికీ ప్రభుత్వం గుర్తించకపోవడం దురదృష్టం. మనం ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డాము. వారు గ్రామ సేవకులు అయితే మనం ప్రజా సేవకులం. ప్రజా సేవకులుగా వారి నుంచి చెడ్డలను ఆలోచించకపోవడం శోచనీయం. ఈనాడు మిత్రపక్షాలు, ప్రతిపక్షాలు అందరూ కూడా గ్రామ సేవకుల సేవలు కొనియాడుతూ వారికిచ్చే జీతాలు తక్కువని అన్నారు. ఈ వెట్టి చాకిరీని ఇంకా రూపుమాపలేదు. 50 సంవత్సరాలయినా రూపు మాపలేదు. ఆనాడు జాతిపిత మహాత్మాగాంధి స్వాతంత్ర్యం వస్తే రామరాజ్యం రావాలని కలలు కన్నారు. రామరాజ్యంలో గ్రామ సేవకునికి ఈనాడు ఇచ్చే జీతభత్యాలు చాలీచాలనివి. పెరిగే ధరలతో ఈనాడు గ్రామ సేవకులు ఎంతో దిగజారిపోతున్నారు. వానకు తడవడం, ఎండకు ఎండడం జరుగుతోంది. ఉండడానికి నీడలేని పరిస్థితి వారిది. ఎవరు వచ్చినా పలకరించే పరిస్థితి వారి డ్యూటి అయ్యింది. మన ముఖ్యమంత్రిగారు నేను రోజుకు 20 గంటలు పని చేస్తున్నానని అంటారు. ఈనాడు గ్రామ సేవకుడు 20 గంటలు పని చేస్తున్నాడు. అతనుకూడా ముఖ్యమంత్రి మాదిరిగా పని చేస్తున్నాడు. ముఖ్యమంత్రికి సౌకర్యాలు ఉన్నాయి. గ్రామ

సేవకునికి గ్రామంలో ఉండే సౌకర్యాలు కల్పించాలని అంటున్నాము. అరచేతుల్లో వైకుంఠం చూపమని అనడంలేదు. అతనికి కుటుంబాన్ని పోషించే పరిస్థితిలేదు. వారికి మినిమం వేజెస్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. వారేమీ ఎక్కువ అడగడం లేదు రోజుకు రూ.40/- మాత్రమే అడుగుతున్నారు. రేపు బడ్జెట్ సమర్పిస్తున్నారు. రూ. 3,500 కోట్లలో వారికోసం దాదాపు రూ. 10 కోట్లయినా ఖర్చు పెట్టడంలో తప్పలేదు. మనం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నాము. ఈ రోజు ప్రభుత్వంలో అవినీతి పెరుగుతోంది. ఈనాడు అట్టడుగువర్గాలవారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఈ గ్రామ సేవకులని పిలిపించి మాట్లాడడం కాదు. వారు సంవత్సరం క్రితమే డిమాండ్స్ ఇచ్చారు ఆ విషయంలో రెవెన్యూ మినిస్టర్ రెండుసార్లు మాట్లాడారు. వివిధ సంఘాలతో మాట్లాడారు. ఈనాడు ప్రతిపక్షపార్టీలు, స్వపక్ష పార్టీలు అందరూ వీరికి జీతాలు పెంచాలని మాట్లాడారు. వారి డిమాండ్లను ఒప్పుకోవాలని కోరుతున్నాను. జీతం రూ. 1250/-కి పెంచమని వారు కోరుతున్నారు. అడ్వాన్స్ రూ. 1400/- అడుగుతున్నారు. వాటన్నింటిని తూ.చ. తప్పక ఒప్పుకుంటారని ఆశిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, నేను వివరాల్లోకి పోను. మా నాయకులు మాట్లాడారు, సవివరంగా చెప్పారు. ఒక్క విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ప్రజలకు అనుకూలమయిన ప్రభుత్వం దాని మనుగడ దాని నిదర్శనం ఏమిటంటే పేద ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడమే. ప్రజ లేదు, స్వామ్యంలేదు అనే పద్ధతిలో వీరి జీవితాలు ఎలా ఉన్నాయనేది మన నాయకులు చెప్పారు. ఈ పరిస్థితి గమనిస్తే, ఎవరికయినా ఒక డిపార్ట్‌మెంట్‌లో ఒక టైమ్ అనేది ఉంటుంది. వీరికి అలా టైమ్ అనేది లేదు, అన్ని డిపార్ట్‌మెంట్స్ వీరివే. వీరికి ఒక డిపార్ట్‌మెంట్ అనేది లేదు. ఈ విధంగా రేయింబవళ్ళు పని చేసేవారు ఏ డిపార్ట్‌మెంట్‌లోను లేరు. అన్ని ఉద్యోగాలకన్నా హీనమయిన చూపు వీరి మీద చూపడం ప్రభుత్వ ధర్మంకాదు. రెండు మాసాలనుండి వారు పోరాడుతున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం నాంది పలకాలి. కాని వారిని బాండెడ్ లేబర్‌గా చూస్తున్నామనేది స్పష్టం అవుతోంది. ఈనాటి ఈ చర్చను పురస్కరించుకుని వారి సమస్యలను పరిష్కరించాలి. సంధి, మీమాంస, చర్చ అవసరంలేకుండా దీనిని పరిష్కరించండి. డబ్బు లేదనే మాట చెప్పవద్దు. సాహసం చేయాలి. ఎంతోమంది ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. కార్పొరేషన్ యం.డి.లు మొదలగు వారివల్ల దుబారా జరుగుతోంది. అటువంటి వారిని పట్టించి ఇటువంటి వారికి పంచే ఏర్పాట్లు చేయమనండి. సాహసం చేసే ఆలోచన ఉండాలి కాని

డబ్బులేదని చెప్పే సాకు అడ్డురాకూడదు. కాబట్టి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

1.50 శ్రీ జి.యం.యన్.వి. ప్రసాద్ (తాడికొండ):- అధ్యక్షా, ఈనాడు మ. గ్రామ సేవకుల సమస్య ఒక సామాజిక, ఆర్థిక సమస్యగా వుంది. ఆ దృక్పథంతో ప్రభుత్వం దాన్ని చూస్తే ప్రభుత్వానికి వేరే ఆలోచన చేయవలసిన అవసరం లేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఈ దేశాన్ని పరిపాలించేటప్పుడు తెలివిగల వారిని కరణాలుగా చేశారు. భూస్వాములను, పెత్తందార్లను మునసబు లుగా చేశారు. అట్టడుగువారిని వెట్టివాళ్ళను చేశారు. వీళ్ళు సమాజ అవసరాలను తీర్చడంకోసం చనిపోయిన వారిని కాల్చడం, చనిపోయిన పశువులను తీసుకువెళ్ళడం మొదలగు పనులు చేసేవారు. ఇప్పటికైనా ఈ సమస్యను సామాజిక, ఆర్థిక సమస్యగా చూడకపోతే, సమాజంలో వీరికి న్యాయం జరగకుండా చేసే పరిస్థితులు ఏర్పడతాయని మనవి చేస్తున్నాను. ఈనాటికీ వారిని నౌకర్లు అని పిలుస్తున్నారు. వారి వెట్టి చాకిరీకి మినహాయింపు యిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అది సామాజికంగా ఆలోచించవలసిన పరిస్థితివుంది. నిజాం ప్రభుత్వంలోని పటేల్, పట్వారీ వ్యవస్థలో కూడా వీరు అట్టడుగు వర్గాలుగానే వున్నారు. ఇప్పటికీ బలహీనవర్గాలలోని వారిలో మూడింట రెండు వంతులమంది యస్.సి. యస్.టి.లు హీనంగా వెట్టిచాకిరీ చేస్తూ వుంటే, పరిష్కారం చూడకుండా వారిని యిబ్బం దులపాలు చేయడం ప్రభుత్వానికి మంచిది కాదు. పెద్ద మనసుతో ఆలోచించి వారి సమస్యలకు పరిష్కారం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, చాలామంది సభ్యులు విలేజ్ సర్వేంట్స్ గురించి చాలా సానుభూతితో చాలా సవివరంగా చెప్పడం జరిగింది. అందువల్ల ఎక్కువగా రిపీట్ చేయకుండా ఒకటి, రెండు సూచనలు తమద్వారా చేస్తాను. మన శాసనసభ్యులందరి కంకటే, రెవిన్యూ మంత్రిగారికి గ్రామ సేవకులపైన ఎక్కువ సానుభూతి వుంటుందనడంలో సందేహంలేదు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా వారికి కలిగిన కష్టానికి, నష్టానికి స్పందించి వారిని ఆదుకోవాలనే మనసు మంత్రిగారికి తప్పకుండా వుంటుంది. ఆర్థికంగా తగు వనరులు లేవు కాబట్టి తగు సమయం వచ్చేదాకా వేచి వుండాలని వారు చెప్పబోతారనేది గత అనుభవంతో ఊహించగలను. తమ ద్వారా ఒక విషయం మనవి చేస్తాను. వైట్ కార్డ్ వుంటే రూ. 6,000 ఆదాయపరిమితి అనేదాన్ని రూ. 12,000 మనం చేసుకోగలిగాము. ఆర్థిక పరిమితికంటే తక్కువ, అంటే బిలో పావర్టీ లైన్‌లో వున్నారనేది దృష్టిలో వుంచుకోకుండా వారితో పని చేయించుకుంటే ఎట్లా? శాసనసభలో చట్టాలు చేసే మనం పెద్ద తప్పు చేస్తున్నాము. చట్టాలు చేస్తూ, చట్టాలను అమలుచేస్తూ వున్నవారు ఆ చట్టాలను ఉల్లంఘిస్తే ఏమి చేయాలనేది తెలుసుకోవాలి. అలా కాకుండా చట్టాన్ని అమలు చేసే మనమే యిన్నిన్ని

గంటలు, మినిమం వేజెస్ కూడా లేకుండా పని చేయించుకుంటే ఎట్లా? మినిమం వేజెస్ యాక్టు వుంది. ఎన్ని గంటలు పని చేయాలనేది కూడా యాక్టు వుంది. మనం యివన్నీ వర్తిస్తాయా, లేదా అనేది కూడా చూడకుండా నిర్లక్ష్యంగా వున్నాము. యాక్టుమీద అవగాహన వుందా, లేదా? లేక పట్టించుకోవడం లేదా అనే విషయంలో బాధపడుతున్నాను. మన పరిపాలనా వ్యవస్థలో రాజుగారికి, మంత్రిగారికి కొన్ని సూచనలు యిస్తాను. రాజుగారంటే బాపిరాజు కాదు, అశోక్ గజపతిరాజు కాదు. మంత్రిగా వున్న అశోక్ గజపతిరాజుగారు అన్నమాట. రాజకీయ నాయకుడి మాట కఠినంగా వుంటుంది. అధికారాలు వున్న రూలర్స్ హృదయం మాత్రం మెత్తగా వుండాలి. అధికారులు ఎట్లా వుండాలంటే మృదువుగా మాట్లాడాలి, కానీ కఠినంగావుండాలి. అధికారులు ఎప్పుడైనా సరే జాగ్రత్తగా అన్నీ ఆలోచించి కఠినంగా వుంటారు. చాలా మర్యాదగా మాట్లాడి, చేతల్లో లేదంటారు. కానీ యిక్కడ కావలసింది ఏమంటే రూలర్స్, అంటే ఛీఫ్ మినిస్టర్ కానివ్వండి, రెవెన్యూ మినిస్టర్ కానివ్వండి దీన్ని సహృదయంతో తీసుకోవాలి. వుయ్ ఆర్ రూలర్స్. మనం సెక్రటరీలు కాదు, ఐఎఎస్ వారం కాదు. రాజులు పోయారు, రాజ్యాలు పోయాయి. ముఖ్యమంత్రులు, మంత్రులు దిగబడ్డారు. వీరంతా రాజుల్లా వ్యవరిస్తున్నారు. నేను అశోక్ గజపతిరాజు గురించి అనడంలేదు. ఇన్ని వేలమంది వున్నారు. వారి సమస్యలు కళ్ళబడే వుంటాయి, చెవులు వినబడే వుంటాయి. అయితే హృదయ స్పందన అనేది కావాలి. దయచేసి పెద్ద మనస్సుతోస్పందించవలసిందిగా కోరుతున్నాను. అశోక్ గజపతిరాజుగారు స్పందించి సహాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. లేనట్లయితే అసెంబ్లీకే అవమానం అని బాధపడుతూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:-** అధ్యక్షా, సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. వెట్టి చాకిరీ విధానాన్ని రూపుమాపాలనే వుద్దేశంతో ప్రభుత్వం వుంది. గ్రామ సేవకుల విషయంలో అప్పటి ముఖ్యమంత్రిగారు వారితో మాట్లాడడం, ఒక నిర్ణయానికి రావడం జరిగింది. కొందరు గౌరవసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం వారు పట్టించుకోవడం లేదని చెప్పిన మాటలు వాస్తవంకాదు. నేను, రెవిన్యూ మంత్రిగారు అక్కడికి వెళ్ళాము.

**శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):-** సమస్యలు పరిష్కారం కాకపోతే పట్టించులోలేదు అనకుండా మరి ఏమని అనమంటారు?

(ఇంటరప్షన్స్)

**శ్రీ ఎ.జె.వి. బుచ్చిమహేశ్వరరావు:-** ప్రభుత్వం సరియగు నిర్ణయం తీసుకోవలసి వుంటుంది. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు మా జిల్లాకు వచ్చినప్పుడు వాగ్దానం చేశారు. గ్రామ సేవకులలో దళితులు 80 శాతం వున్నారు. వారు

బయటకు వెళ్ళి పనిచేస్తే రోజుకు రూ. 60 నుండి రూ. 70 దాకా వస్తాయని వివరించడం జరిగింది. ప్రభుత్వం తప్పకుండా నిర్ణయం తీసుకుంటుంది. వారితో మాట్లాడుతుంది. ఆర్థిక సమస్యల మూలంగా జాప్యం జరిగింది. వారికి న్యాయం చేయాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

2.00 మ. | శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో 52 వేల 89 మంది గ్రామ సేవకులు వున్నారు. వారు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. నేను ఒక రోజు వాళ్ళ వద్దరకు వెళ్లడంకూడా జరిగింది. సమాజంలోని అట్టడుగు వర్గాల పేద ప్రజలు వారు. వాళ్ళకు సమస్యలు వున్నాయి. అయితే వారిని పిలిపించి మేము మాట్లాడటం జరిగింది. ఈ విషయం రాఘవరెడ్డిగారు గమనించాలి. వారిని పిలిపించి మాట్లాడినప్పుడు, వారు 10, 12 డిమాండ్స్ పెట్టారు. అయితే అందులో మేము ప్రరుధానమైన డిమాండ్సను అంగీకరించాము. సాలరీవద్ద మాత్రం.....

శ్రీ పి. రామస్వామి:- మంత్రిగారు జీతాల సంగతి చెప్పడం లేదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వారు 11 మంది మాట్లాడారు. మేము ఎంతో ఓపికతో విన్నాము. నన్ను మాట్లాడనివ్వండి. మేము ఏమీ చేయలేదు, వాళ్ళు స్ట్రైకు చేస్తున్నా మాకు పట్టడంలేదు, వినడంలేదు, కనిపించడం లేదు అంటారు. వాళ్ళ సమస్యలను మేము సానుభూతితో పరిష్కరించాలనే ప్రయత్నంచేస్తున్నాము. ఆ సమస్యలను ఏవిధంగా పరిష్కరించాలనే ఆలోచన చేస్తున్నాము. వారిని మేము అడిగినప్పుడు వారికి యివ్వబడే 500 రూపాయల జీతాలు వి.ఏ.ఓ.ల నుండీ స్వీకరించవలసి వస్తున్నదనీ, వారు సర్విసై చేయాల్సి వుందనీ, అందువల్ల వి.ఏ.ఓ.లు తమను యిబ్బందులకు గురి చేస్తున్నారనీ, సక్రమంగా జీతాలు యివ్వడంలేదనీ, వారి వారి ఇండ్లవద్ద చాకిరీలు చేయించుకుంటున్నారనీ తెలిపారు. ఆవిధమైన ఇబ్బందుల నుండి వారికి విముక్తి కలిగించాలన్న ఉద్దేశ్యంతో మేము ప్రభుత్వపరంగా కొన్ని గైడ్‌లైన్స్ యివ్వడం జరిగింది. అందులో భాగంగానే గ్రామసేవకుల జీతాలను వి.ఏ.ఓ.లనుండి కాకుండా ఎం.ఆర్.ఓలనుండి సాలరీలను తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆ విషయం ఆర్డరు కూడా యివ్వడం జరిగింది.

పోతే హౌస్ సైట్స్ విషయంలో వారు మేమూ, పేదవారం మాకు ఇండ్ల స్థలాలు కావాలన్నారు. దానికి మేము ఒప్పుకున్నాము. ఎలిజిబిలిటీనిబట్టి పూర్తిగా సాలరీలమీద ఆధారపడి జీవిస్తున్నవారికి, ఎస్.సి., బి.సి.ల వారికి యిచ్చినట్లుగానే అసైన్డ్ ల్యాండ్స్ వున్నట్లయితే ల్యాండ్స్ యిస్తామని చెప్పాము.

అలాగే నైట్ డ్యూటీ విషయంలోనూ, వాళ్ళను ఎం.ఆర్.ఓ.ల, వి.ఏ.ఓ.ల ఇళ్ళవద్ద పనిచేసే పద్ధతి విషయంలోనూ కూడా మేము ఒక అవగాహనకు రావడం జరిగింది. ఇండ్లవద్ద పనిచేసే విధానాన్ని తీసివేస్తామని మేము అంగీకరించాము.

అలాగే డ్యూటీకి రావడానికి సైకిల్ అవసరం అని దానిని యిప్పించమని వారడిగారు. అందుకు మేము అంగీకరించి డి.ఆర్.డి.ఏ. సబ్సిడీ యిచ్చి 50 వేలమందికి సైకిళ్ళు యివ్వవలసిందిగా కలెక్టర్స్‌కు ఆదేశాలు యిచ్చాము. గ్రామ సేవకులుగా చేస్తున్నవారిలో చదువుకున్నవారు కొందరు వున్నారనీ వి.ఏ.ఓ.లుగా వారికి 20 శాతం పోస్టులను యివ్వవలసిందిగా కూడా వారు అడిగారు. వాళ్ళ బాధలు మాకు తెలుసు. వి.ఏ.ఓ. పోస్టులు వచ్చినట్లయితే తప్పకుండా వారికి 20 శాతం రిజర్వేషను యిస్తామని కూడా మేము అంగీకరించాము. తప్పకుండా క్వాలిఫైడ్‌వారికి అవకాశం కల్పిస్తాము. ప్రిఫరెన్స్ యిస్తాము. కలెక్టర్స్‌కు ఆల్‌రెడీ ఈ విషయం చెప్పడం జరిగింది. ఇక ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ విషయంలో వారు ప్రధానంగా 1250 రూపాయలను డిమాండు చేస్తున్నారు. అయితే ఇక్కడే కొంతవరకు మాకు యిబ్బందులు వున్నాయి. ఆర్థికపరమైన యిబ్బందులు వున్నాయని చెప్పినా వారు స్ట్రైక్‌కు చేస్తున్నారు. ఈ రోజు మీద్వారా చెప్పేదేమంటే గవర్నమెంటు వారి సమస్యలను పరిష్కరిస్తుందని, అలాగే గౌరవ పెద్దలు చెప్పినట్లుగా రాఘవరెడ్డిగారు, మిగతా పెద్దలను ఛాంబర్‌లోకి పిలిపించి మాట్లాడి తప్పనిసరిగా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తమద్వారా మరోసారి తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి:- అలా అయితే న్యాయం జరగదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు ఆదేశాలు యిచ్చారు. సంతోషం. ఒకటి మీరు గుర్తించాలి. మీరు యిచ్చిన ఈ ఆదేశాలవల్ల వారికి తక్షణం వచ్చేదేమీ లేదు. వాడు ఇల్లు పొందేందుకు అర్హుడా కాదా? అక్కడ భూమి వుందా, లేదా? చూసి అర్హత వుంటే, భూమి వుంటే అది గవర్నమెంటు ల్యాండు వుంటే యిస్తాం అంటున్నారు. సరే ఇండ్లవద్ద కాకుండా అంటే వి.ఏ.ఓ.లు, ఆర్.డి.ఓ.ల యిళ్ళవద్దే కాకుండా డ్యూటీలు రాత్రి పూట వారు పోలీసు స్టేషన్లలోనూ ఎం.ఆర్.ఓల వద్ద చేస్తున్నారు. అయితే రోజు కూలీ 30 రూపాయలు వచ్చేట్లయినా మీరు చూస్తే బాగుంటుంది. 1250 రూపాయలు వారు అడుగుతున్నారు. ప్రభుత్వంవద్ద డబ్బులేదు అంటున్నారు. కనీసం 30 రూపాయలు రోజు వేతనం యిస్తే బాగుంటుంది. * లేదా పార్ట్‌టైమ్‌గా ఏదో రెండో, మూడో గంటలు వారిచేత పనిచేయించుకోండి, మిగిలిన టైములో వారు ఎక్కడైనా పనిచేసుకునే అవకాశం వుంటుంది. మీరు మొత్తం జిల్లాల అధ్యక్షులను పిలిపించి చర్చించండి.మీరు నిర్ణయం తీసుకోండి. సమస్యల పరిష్కారం కాకపోతే మళ్ళీ మేము అడిగే అధికారం కలిగి వున్నాము.

శ్రీ కె. బాపిరాజు:- అందరు ఫ్లోర్ లీడర్స్‌ను ఇన్వాల్వ్ చేసి సుదీర్ఘ చర్చ చేస్తే సరిపోతుంది. ఆల్‌పార్టీ లీడర్స్‌ను యిన్వాల్వ్ చేయాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను ఈ సమస్యపై శాసనసభలో అన్నిపార్టీలవారు చర్చించినప్పటికీ మంత్రిగారు యిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు.

2.10 మ. రాఘవరెడ్డిగారు మంత్రిగారిని అన్ని పార్టీల వారిని పిలచి చర్చించవలసిందిగా కోరారు. దానికి మంత్రిగారు సరే అన్నారు. దీనిని నేను అంగీకరించడంలేదు. ఇది సరైన పద్ధతికాదు. వాళ్ళకు ఇస్తామని అంటే ఇస్తామని చెప్పండి, లేదా లేదని చెప్పండి. 58 వేల మంది గ్రామ సేవకులను మోసం చేస్తున్నారు. నాయకుడు ఎవరైనా కాని అభ్యంతరంలేదు. గ్రామసేవకుల ప్రెసిడెంటు శ్రీ రాఘవరెడ్డిగారు శాసనసభలో కూర్చొన్నారు. కార్యదర్శి శ్రీ ఎర్రం నాయుడు పార్లమెంటులో కూర్చొన్నారు. 58 వేల మందేమో రోడ్లమీద కూర్చొన్నారు. అందరం కలసి చేద్దామని చెప్పి కాల్ ఆఫ్ చేయండి 15 రోజుల తరువాత స్ట్రయిక్ చేయాలని చెబితే అసలు వాళ్ళు జీతభత్యాలు లేక చస్తున్నారు. రాత్రిపూట ఎక్కడ పడుకొంటున్నారు. ఇది సరైనటువంటి పద్ధతికాదు. స్టేజీ మ్యానేజ్డ్ డ్రామా మాదిరి ఉన్నది. ఈ అట్టడుగునున్న ప్రజలను మీరు పదేపదే ఉద్యమించమనడం, పరిష్కారంలేకుండా ఉపసంహరింప చేయడం మంచి పద్ధతికాదు. వారిని సైట్ అవుట్ చేయమంటున్నారు. గ్రామ సర్పంచ్ కాని, అధికారులు కాని వారిచేత అడ్డమైన చాకిరి చేయిస్తున్నారు. ఎందుకంటే చట్టబద్ధత మీరు వారికి ఇవ్వలేదు. వారి యొక్క పొజిషన్ ఏమిటి? క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్‌గా ట్రీట్ చేస్తున్నారా? లేదు. పెన్షన్ ఇస్తున్నారా? లేదు. మీరు గుర్తిస్తున్నారా? లేదు. ఇప్పుడున్నటువంటి సాలరీ ఇస్తున్నారా అనేదే సందేహంగా ఉన్నది. చట్టబద్ధత చేయకుండా మంత్రిగారేమో రెండుసార్లు మీటింగ్ పెట్టాము, 10 సార్లు మీటింగ్ పెట్టాము, చెప్పులు ఇస్తామని, సైకిల్ ఇస్తామని అంటున్నారు. సైకిల్ ఇస్తారా? సైకిల్ గుర్తు ఇస్తారా? నాకు అర్థంకాలేదు. మంత్రిగారు సమావేశాలు సందర్భంగా చెప్పినటువంటి విషయాలు సర్వసాధారణంగా వారికి వస్తాయి. మీరు ఖచ్చితగా అన్ని పార్టీలవారితో మాట్లాడతామని కాకుండా క్లాస్‌ఫోర్ ఎంప్లాయిస్‌గా వాళ్ళని ట్రీట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారా? ఆర్థిక పరిస్థితి బాగాలేదన్నారు. బడ్జెటు తరువాత అయినా ఆర్థిక పరిస్థితి బాగుపడుతుందని చెప్పి ఒక నెలరోజుల తరువాత వారికి క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్‌గా ట్రీట్ చేస్తామని చెప్పగల్గుతారా? వారి పిల్లలు గౌరవప్రదంగా ఉండే విధంగా ఒక ఎస్యూరెన్సు ఇస్తామని చెప్పగల్గుతారా? ఇవి అన్నీ చెప్పలేకపోతే దళితులను ముఖ్యంగా అట్టడగున ఉన్నటువంటి ప్రజలను అవమానపరస్తున్నట్లుగా అవుతుందని మీద్వారా వారికి మనవిచేస్తున్నాను. హాస్యస్పదంగా చేరుకొంటుందని ఒక స్పష్టమైనటువంటి ప్రకటన చేయండని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, ఈ సమస్యను చర్చిస్తామని ప్రస్తుతం

చెప్పడం జరిగింది. ఈ చర్చలతో సంవత్సరాల తరబడి కాలయాపన అవుతుందని మేము మొదలే చెప్పాము. సరైన, న్యాయమైన డిమాండు దీంట్లో ఉన్నాయి. ఇంకా మనం ఆలోచనచేసే అవసరమే లేదు. ఏ పరిస్థితిలోను ఇచ్చి తీరవలసిందే. శాసనసభలో చర్చించిన తరువాత కూడా దాటవేసే ప్రయత్నం చేయకుండా అన్ని విధాల మానవత్వంతో ఆలోచనచేసి ఎప్పటినుంచి ఏమిచేయ గల్గుతాము, ఏమి ఇవ్వగల్గుతాము అనేది మంత్రిగారు ఇప్పుడు ప్రకటన చేయాలి. లేకపోతే ఈ సమస్యకు పరిష్కారం దొరకదని అనుకొంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, శాసనసభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పక్షాలు బిజెపి, సిపిఐ, సిపిఎం., కాంగ్రెస్ కానీయండి రాష్ట్రంలో ఉన్న 58 వేల మంది గ్రామసేవకులపట్ల సానుభూతి ఉన్నదని చెప్పడం జరిగింది. మంత్రిగారు ఎంతసేపు చెప్పినా రెండుసార్లు మీటింగ్‌కు పిలిచామని మాకు సానుభూతి ఉందని చెప్పడం తప్ప after all it is a matter of four to five crores. They are asking only minimum wages. When the Government is not in a position to consider their demand, how can you expect them to survive in these costly days? Hence, the Governemnt should take a bold step. గ్రామ సేవకులకు సంబంధించి మరల ఏదో మీటింగుకు పిలిపిస్తామని, ప్రాబ్లమ్ సాల్వు చేస్తామని సిపిఐ, సిపిఎం. మిత్రపక్షాలను పిలిపిస్తామని, రాఘవరెడ్డిగారిని పిలిపిస్తామని, పిలిపిస్తే మాకు అభ్యంతరం లేదు. హౌస్‌లో రెవెన్యూ మంత్రిగారు వాళ్ళ డిమాండును అంగీకరిస్తామరని ఆశించాము. కాంగ్రెస్ పక్షం మేము అందరం కూడా ప్రభుత్వ విధానానికి నిరసనగా వారి సమస్యలు పరిష్కారం చేయనందున మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ శాసనసభ్యులు అందరూ సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, వారితో సమావేశము జరిపి మాట్లాడి పరిష్కారం చేస్తామని చెప్పారు. 15వ తేదీన మాట్లాడిన తరువాత దాని ఫలితం ఏమిటో సోమవారం నాడు శాసనసభలోనే ప్రకటించండి అందరికి తెలుస్తుంది. అప్పటిదాకా ఈ విధంగానే కొనసాగుతూ ఉంటుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా మంత్రిగారు చాలా చాకచక్యంగా ఇదివరకే రెండు డ్రామాలు అయిపోయాయి. He is going to another drama. ఇది సమంజసమైనటువంటి పద్ధతికాదు. వాళ్ళు అందరు కూడా రాష్ట్రవ్యాప్తంగా మండలవారీగా, గ్రామాల వారీగా ఉద్యమిస్తున్నారు. మీరు ఇచ్చేటటువంటి చాలీచాలనీ జీతాలే కాదు వాళ్ళు సొంతంగా ఉన్నటువంటి ఉపాధి కోల్పోయి కూడా రోడ్లమీద పడ్డారు వారు. ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి మళ్ళీ ఎదో రిలీఫ్ ఇస్తామంటే ఇటి సమంజసమైనటువంటి ఆలోచనకాదు. వాళ్ళకి ఇప్పటికైనా గుర్తింపు ఇవ్వడానికి, సగర్వంగా గ్రామ సేవకులమని చెప్పకొనే గుర్తింపు కల్గించడానికి పెన్షన్‌కాని,- ఇతర సదుపాయాలు కాని ఇవ్వడానికి మీరు నిరాకరిస్తున్నారు.

కాబట్టి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మా పార్టీ వాకౌట్ చేస్తుంది.
(బి.జె.పి. శాసనసభ సభ్యులు అందరూ వాకౌట్ చేశారు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ రోజు గ్రామసేవకుల సమస్యలు ఇంతకుముందే చెప్పినట్లు ఆర్థికపరమైనటువంటి సంబంధంలేనటువంటి సమస్యలను పరిష్కరించామని చెప్పాను. వారికి జీతభత్యాలు పెంచాలని అడుగుతున్నారు. వాళ్ళను రేపే చర్చలకు పిలచే వాడేని వాళ్ళయొక్క సంఘ సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. అందుచేతనే ఎల్లుండి మీటింగు ఏర్పాటు చేస్తున్నాను. గతంలో రెండుసార్లు గౌరవంగా నా దగ్గరకు వచ్చినారు. ఫైనాన్షియల్‌గా మనం డెసిషన్ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎల్లుండి మీటింగుకు పిలిపిస్తున్నాము. కాంగ్రెసు వారు ఎన్నో సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించారు. వాళ్ళగురించి ఎప్పుడు పట్టించుకొన్న పాపాన పోలేదు. వారు, వాళ్ళ గురించి ఒక్క విషయాన్ని కూడా నా దృష్టికి తీసుకురాలేదు. బిజెపి కాని, కాంగ్రెస్ కాని ఒక్కనాడు కూడా మాకు ఉత్తరం వ్రాసిన పాపాన పోలేదు. ఈవేళ వాళ్ళ గురించి మాట్లాడారు. అది ఎంతవరకు సమంజసంగా ఉంటుందో మీరు ఆలోచన చేయాలని చెప్పి తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

వాళ్ళు అడగలేదని చెప్పి నేను నిరాకరించడంలేదు. వాళ్ళను పిలుస్తామని, మాట్లాడతామని చెబుతూ ఉంటే కూడా కాంగ్రెస్, బిజెపి వాళ్ళు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పి ఇవాళ వెళ్ళిపోతున్నారు. వాళ్ళ చిత్తశుద్ధి గురించి నేను మాట్లాడడం తప్ప ఇంకొకటి కాదు. ఉభయ కమ్యూనిస్టుపార్టీ వాళ్ళు మొదటి నుంచి చెబుతున్నారు, అడుగుతున్నారు. ఖచ్చితంగా అందరి అసోషియేషన్ వాళ్ళను ఎల్లుండి పిలుస్తాను తప్పనిసరిగా ఏదో ఒక పరిష్కార మార్గం కనుగొంటామని చెప్పి మీద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా ప్రభుత్వం ఈ సమస్యను ఈ దశకు తీసుకురావడం అన్యాయం. ఎందుకంటే అసెంబ్లీ సమావేశమైనప్పుడు సమ్మె చేయడంకాదు. వాళ్ళు చాలా రోజులనుంచి సమ్మెలో ఉన్నారు. రెవెన్యూ మంత్రిగారు ఇప్పుడు పిలిపిస్తామని అంటున్నారు, మాకు అభ్యంతరంలేదు. పరిష్కారం ఎప్పుడైనా కావలసిందే, ఇదివరకేచేసి ఉండవలసింది. ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఈ హౌస్ చర్చించిన తరువాత వాళ్ళను పిలిపిస్తామంటే మేము కూర్చొండి ఏమి ఉపయోగం, బయట మమ్ములను అడుగుతారు. కాబట్టి, సోమవారం రోజున ప్రకటన ఇవ్వమనండి. అప్పుడు దీనిమీద మేము రియాక్టు అవుతాము. రాజకీయం చేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో అయితే మేము కూడా చేసే వాళ్ళము. ప్రభుత్వం

చిత్తశుద్ధితో పరిష్కారం చేస్తామని అంటున్నారు. సోమవారం రోజున ప్రకటన ఇవ్వమనండి.

## సభా సమక్షములో ఉంచిన పత్రాలు

**Mr. Deputy Sepaker:-** All the papers are deemed to have been laid on the Table of the House.

Re- Copies of annual reports—

i. 18th Annual report of the A.P. Industrial Infrastructure Corporation Limited for the year 1990-91 together with the audit report.

ii. 25th Annual Report of A.P. State Trading Corporation Limited for the year 1994-95.

iii. 14th Annual Report of A.P. State Non-Resident Indian Investment Corporation Limited for the year 1994-95.

iv. 34th Annual Report of A.P. Industrial development Corporation Limited for the year 1994-95.

The House is adjourned to meet again at 9.00 a.m., on Friday the 14th February 1997.

(The House then adjourned at 2-19 p.m. to meet again at 9-00 a.m., the next day, i.e. on Friday the 14th February, 1997.)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."